# ఆంధ్ర రైతు ఆవేదన



## వి. శోభనాద్రీశ్వరరావు

## శాసనసభా ప్రసంగాలు

# ఆంధ్ర రైతు ఆవేదన



వి.శోభనాద్రీశ్వరరావు

శాసనసభా ప్రసంగాలు

ANDHRA RYTU AVEDANA

Speeches of
Mr. V. SOBHANADRESWARA RAO
At the Legislative Assembly

First Published on August '79

Cover Designed by : Kandamuri

Printed at :
Sree Lakshmi Art Printers,
Vijayawada-1

Published by :
RYTU MITRA PRACHURANALU,
ELURU (W. G. Dt.)

# విషయ సూచిక


| | |
|---|---|
| బీదరికపు స్థాయిలో 40 శాతం మంది | |
| బడ్జెట్‌పై చర్చ | 2 |
| పరిస్థితి అధ్వాన్నమయింది | 47 |
| పంచాయతీ బిల్లుపై చర్చ | 58 |
| గవర్నరు ప్రసంగంపై చర్చ | 67 |
| పారిశ్రామిక విధానం | 77 |
| ఎమర్జన్సీ అత్యాచారాలపై చర్చ | 88 |
| శాంతిభద్రతలు | 98 |
| 1979 మే తుఫానుమీద చర్చ | 107 |
| హరిజన విద్యార్థి వసతిగృహాలు | 115 |
| సీతానగరం చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వం నడిపించాలి | 117 |
| 50 శాతం మందికి వ్యవసాయమే ఆధారం | 119 |

# బీదరికపు స్థాయితో 40 శాతం మంది

మన రాష్ట్రం ప్రధానంగా ఈరోజుకు కూడా వ్యవసాయిక రాష్ట్రమే. ఈరోజుకు కూడా నూటికి 70 మంది వ్యవసాయం మీద ఆధారపడి వారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో దాదాపుగా నూటికి 40 మంది బీదరికపు స్థాయికి క్రిందన ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితులు అధ్వాన్నంగా వున్నాయన్నది ప్రభుత్వమే ఒప్పుకొన్నటువంటి సత్యం. అయితే దురదృష్టవశాత్తు ఇప్పటికి కూడా ఈ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి ఈ వ్యవసాయం మీది తన మనుగడ కొనసాగిస్తున్న రైతులను, అందులో ముఖ్యంగా చిన్నరైతులను, మధ్యతరగతి రైతాంగాన్ని కానీ, ఆ రైతులను మరియు ఆ భూమిని నమ్ముకొని పనిచేస్తున్న వ్యవసాయ కార్మికుల పరిస్థితులు మెరుగుపరచడానికి

గాని మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం లోగడ నుంచికూడా తగిన చర్యలు తీసుకోలేదు. దురదృష్టం ఏమంటే ఈరోజుకు కూడా ఎటు వంటి కార్యక్రమం తీసుకోలేదు.

## అతి తక్కువ పెట్టుబడి

ప్రణాళిక పెట్టుబడిలో వ్యవసాయం మీద ఎంతెంత పెట్టుబడి పెడుతున్నారు అని చూస్తే హిమాచల్ ప్రదేశ్‌లో 23 శాతం, మధ్యప్రదేశ్‌లో 18.6 శాతం మహారాష్ట్రలో 16 శాతం, పశ్చిమ బెంగాల్‌లో 15 9 శాతం, తమిళనాడులో 14.5 శాతం, బీహారులో 13.2 శాతం వ్యవసాయం మీద ఖర్చుపెడుతున్నారు. కాని మన రాష్ట్రంలో మాత్రం కేవలం 10.7 శాతం వ్యవసాయం మీద ఖర్చు పెడుతున్నారు. మన రాష్ట్రంలో కాని, దేశంలో గానీ ఈ వ్యవసాయ రంగాన్ని ఈ గ్రామీణ ప్రాంతాల యొక్క అభివృద్ధిని, నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రభుత్వం పెట్టుబడులు, ప్రభుత్వం పెట్టిన ఖర్చు అత్యధిక జనాభాగా ఉన్న ఈ రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు ఈ గ్రామాలలో ఉన్న ప్రజానీకానికి అందకుండా అదంతా కొద్ది మందిగా ఉన్న కంట్రాక్టర్లకు, వ్యాపారస్తులకు, కోటీశ్వరులకు, మధ్యన ఉన్న దళారీలకు పోయిందని గతంలో చూశాము. కాబట్టే కేంద్రంలో ప్రభుత్వం మారిన తరువాత స్పష్టంగా ఈరోజున ప్రభుత్వం పెట్టే ప్రణాళిక ఖర్చులో 43 శాతం వ్యవసాయం మీద, గ్రామీణ అభివృద్ధి మీద ఖర్చుపెట్టడం జరుగుతున్నది. కాని మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం లోగడచేసిన పొరపాటును సరిదిద్దుకొని, కనీసం ఇతర రాష్ట్రాలు ఎలా చేస్తున్నాయి



అనే విషయంకూడా గమనించకుండా 10.7 శాతం మాత్రం కేటాయించడం చాలా దురదృష్టం. దాని మూలంగా మన రాష్ట్రంలో ఇరిగేషన్ వనరులు బాగా ఉన్నప్పటికీ కూడా దేశం మొత్తంమీద ఇరిగేషన్ వనరులు వున్నటువంటి రాష్ట్రాలలో మనది మూడవ స్థానంలోకి వస్తుంది. మన రైతాంగం కష్టపడి పనిచేసే రైతాంగం. ఖర్చుపెట్టడానికి వెనకాడేవారు కాదు. శాస్త్రీయంగా కొత్తగా వచ్చిన విషయాలను, మార్పులను, పరిశోధనలను తమ చేలల్లో పెట్టడానికి వెనకాడేవారు కాదు. కాని, ఈ ప్రభుత్వ పరంగా తగినటువంటి ప్రోత్సాహము లేక మనకు ప్రధానమైనటువంటి వరి ధాన్యం ఉత్పత్తిలో మనము తగినంత అభివృద్ధిని సాధించలేక పోతున్నాము.

## ప్రభుత్వ ప్రోత్సాహంలేదు

1975-76 కన్నా 1977-78 వచ్చేటప్పటికి ఎకరానికి బియ్యము 1657 కిలోల నుండి 1565 కిలోలకు తగ్గిపోయింది. హర్యానా, పంజాబు, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఎకరానికి 2,000 కిలోలకు పైన పండిస్తున్నారు. మన రాష్ట్రము వాటికన్నా తక్కువ స్థాయిలో ఉన్నదని తెలియచేస్తున్నాను. మెట్ట ప్రాంతాలలో పండేజొన్న 1977-78 లో సగటున 620 కిలోలు పండేటప్పుడు అదే మనకు రికార్డు అయింది. కాని కర్ణాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో హెక్టారుకు 800 కిలోలు వారు ఇదివరకే సాధించారు. వారు ముందుకు వెడుతున్నారు. ఈ విధంగా ప్రభుత్వం యొక్క ప్రోత్సాహము లేకపోవడం మూలాన ఎక్కువ దిగుబడులు తగ్గి రైతాంగము దగ్గర ధాన్యం పండించే భూమి మీద అదనముగా ఫలసాయాన్ని తీసి దానిలో

మార్కెటబుల్ సర్‌ప్లస్ ఎక్కువ అందుబాటులో ఉంటే తద్వారా, అతను ఇతర వినియోగ వస్తువులను కొనుక్కునే దానికి పర్చేజింగు కెపాసిటీ పెంచడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతమాత్రం దోహదం చేయడం లేదని మనవి చేస్తున్నాను. దీని మూలాన రైతాంగములో, నిరాశ, నిస్పృహ కలుగుతోంది. దాని మూలాన మన రాష్ట్రములో ఎరువుల వినియోగము చూసుకుంటే చాలా తగ్గిపోయింది. 1976-77 లో 81.2 వేల టన్నుల వినియోగము జరిగితే 1977-78 లో 72.5 వేల టన్నులు మాత్రమే వినియోగించారు. అట్లాగే యూరియా 1976-77లో :88 వేల టన్నులు వాడితే 1977-78 లో 230 వేల టన్నులు మాత్రమే వినియోగించారు. మొత్తము లక్ష్యము 1978-7 లో 6.75 లక్షల టన్నులు పెట్టుకుంటే 5.8 లక్షల టన్నులు మాత్రమే వినియోగించడం జరిగింది. ఈ విధంగా మన ప్రభుత్వం నుండి మన రైతాంగానికి సరయినటువంటి ప్రోత్సాహము లేకపోవడం వలన ఇటువంటి పరిస్థితి ఏర్పడింది. అంతే కాకుండా, ప్రధానముగా రైతుకు ప్రోత్సాహకరమైన చర్య అతను పండించిన పంటకు గిట్టుబాటు రేటు ఇవ్వడం, అట్లాగే అతను పండించిన ధాన్యాన్ని కాని ఇతర ఆహారపదార్థాలు, తైలపదార్థాలు వేటిని ప్రభుత్వం కొనుగోలు చేయక పోవడం తమకు తెలిసే ఉంటుంది. నాకు ప్రత్యేకంగా వ్యవసాయశాఖామాత్యులు ఎడ్లపాటి వెంకట్రావు గారితో గత 12 సంవత్సరాలుగా చాలా సన్నిహిత సంబంధము ఉండేది. మేము కాలేజీనుండి వచ్చిన తరువాత వారితో సన్నిహితముగా ఉండి రైతు ఉద్యమాలలో వారి క్రింద పనిచేయడం జరిగింది. కాని మరి దురదృష్టం. ఈరోజున ఆయన వ్యవసాయశాఖామాత్యులుగా ఉండి చెన్నారెడ్డిగారి ప్రభుత్వం రైతాంగం భక్షకులుగా తయారవుతూ ఉంటే వారు కేవలం ప్రేక్షకునిగా



ఊరుకోవడం చాలా దురదృష్టకరమైన విషయం. వారిమీద నాకు వ్యక్తిగతంగా అభిమానము, ప్రేమ ఉన్నప్పటికీ ఈ విషయములో చాలా బాధపడుతున్నాను.

---

## నీటి మూటలు

---

ఇదివరకు బడ్జెట్ సెషన్ జరిగినప్పుడు ఈ శాసన సభలో ఈ మంత్రివర్గానికి సంబంధించిన మంత్రులే ఆ రోజున కేంద్ర ప్రభుత్వపు కనీస ధర మీద ఒక ఐదు, పది రూపాయలు పెచ్చు ఇవ్వడానికి నిర్ణయించుకున్నామని స్పష్టముగా చెప్పారు. కాని ఏమైంది. ఆ మాటలు ఏమయ్యాయి? అవన్నీ నీటి మూటలైపోయాయా అని నేను ప్రశ్నిస్తున్నాను. నిరుడు రూ. 77. ఈ సంవత్సరం రూ. 88/ అక్కళ్ళకు చేశారు. ముతక ధాన్యానికి రు. 85 చేశారు. రైతాంగము ఇంకా ఎక్కువ ఇవ్వమని చెప్పారు. కాని ఇంతవరకే పెంచారు. కాని ఆ రోజున స్పష్టముగా—కర్నాటకలో ఇంత పెచ్చు ఇవ్వడానికి ఆ ప్రభుత్వము అంగీకరించింది. కేరళలో ఆ ప్రభుత్వము ఇంత రేటు ఇవ్వడానికి నిర్ణయించుకుంది. మన ప్రభుత్వము కూడా కొంత ఎక్కువ ఇస్తుందని స్పష్టముగా ఈ శాసనసభలోనే చెప్పారు. కాని, ఎక్కువ ఇవ్వకపోగా జరిగింది ఏమిటి? కనీసం, ప్రభుత్వం నిర్ణయించిన ధర కూడా రైతాంగానికి వచ్చే పరిస్థితి లేకుండా ఈ ప్రభుత్వం చేసింది. ఎందుకంటే ఈ విషయములో యఫ్‌సిఐ వారు కొనుగోలు కేంద్రాలు తెరిచారు. వారు కొనలేదు కాబట్టి మేము ఏమి చేయమనే వాదన చాలా తప్పు, ప్రక్కదారి పట్టించే విషయము అవుతుంది. రైతు పండించిన

పంటకు-ధాన్యానికి నిర్ణయించిన కనీస ధరను ఇవ్వమనండి. సర్వ సాధారణముగా కుప్ప నూర్పిళ్ళు 15, 20 రోజులలో జరిగిపోతాయి. కళ్ళములో పంట నూర్చుకొని ఈ ప్రభుత్వమో, యఫ్‌సిఐ, లేక ఇంకొకటో కొనేవరకు నెల రోజులు రైతు చేలో పెట్టుకొని కాపలా కాసుకుంటూ కూర్చోలేడు. ఈ 15, 20 రోజులు లేక మేగ్జిమమ్ ఒక నెల రోజుల వ్యవధిలో రైతు అమ్మజూపే ధాన్యాన్ని కొనమని, అందుకు కావలసిన (యంత్రాంగాన్ని) ప్రభుత్వమే రంగములో ప్రవేశపెట్టాలి. మనము పంజాబు రాష్ట్రం విషయము చూస్తే, ఆ రాష్ట్రములో రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం (1978-79) 10.7 లక్షలటన్నులగోధుమలు కొని, యఫ్‌సిఐ 7.4 లక్షల టన్నులు గోధుమలు కొనుగోలు చేసింది. అట్లాగే మార్కెటింగు ఫెడరేషన్ ద్వారా 7.6 లక్షల టన్నులు గోధుమలు కొనడం జరిగింది. ఇదిగాక పంజాబు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా 6.36 లక్షల టన్నుల గోధుమలు కొనుగోలు చేయడం జరిగింది. అంటే మొత్తము 23, 24 లక్షల టన్నుల గోధుమలుఅక్కడి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ ఏజన్సీలు అక్కడి రైతాంగము నుంచి కొంటే యఫ్‌సిఐ వారు కేవలం 7.00 లక్షల టన్నుల గోధుమలు కొన్నారు. పంజాబు రాష్ట్రములో రైస్ చూసుకుంటే 14 లక్షల టన్నుల బియ్యం అక్కడి మిల్లర్స్ దగ్గర నుంచి ఆ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. బియ్యము యఫ్‌సిఐ ఒక్కగింజకూడా కొనలేదు. పంజాబు ప్రభుత్వం 7 లక్షల టన్నుల ధాన్యము రైతుల దగ్గర నుంచి కొంది. పోతే యఫ్‌సిఐ పంజాబులో ధాన్యాన్ని రైతుల దగ్గరనుంచి 15.5 లక్షల టన్నులు కొనుగోలు చేసింది. ఇతరత్రా సంస్థలు లేవు. అట్లాగే హర్యానాలో ఆ రాష్ట్ర ప్రభుత్వము 5.56 లక్షల



టన్నుల రైస్ కొనుగోలు చేసింది. యఫ్‌సిఐ ఏమీ కొనలేదు. అక్కడ ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనలేదు. యఫ్‌సిఐ 2.69 లక్షల టన్నులు కొన్నది. అక్కడ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తమ మీద పెట్టుకొని తమ యంత్రాంగాన్ని, వివిధ మార్కెటింగు ఫెడరేషన్సు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌లను కూడా రంగములోకి దింపి కొనుగోలు చేయించడం జరిగింది. ఆ తరువాత యఫ్‌సిఐ వారు ఆ సరుకును తాము తీసుకొని రెండు మూడు నెలలో డబ్బు ఇస్తారు అనుకోండి. అంటే తాత్కాలికంగా రెండు, మూడు నెలలకు కావలసిన డబ్బు, బాధ్యత మాత్రమే ఆయా రాష్ట్ర ప్రభుత్వములు చేయవలసినది. ఆఖరున వీరు కొనడానికి అయిన ఖర్చు, స్టాఫ్ జీతభత్యాలు అన్నీకూడా యఫ్‌సిఐ వారే భరిస్తారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉదాశీనత

అట్లాగే ప్రక్కన ఉన్న కర్నాటక రాష్ట్రములో ఈ ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వము వారే 1.39 లక్షల టన్నులు కొనుగోలు చేశారు. కర్నాటకలో యఫ్‌సిఐ వారు ఒక్క గింజకూడా కొనలేదని మనవి చేస్తున్నాను. ఈ రకమైన పరిస్థితులు ఉంటే, ఈ రాష్ట్రములో మొట్టమొదట యఫ్‌సిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పరచినపుడే ఇవి మనకు ఉపయోగ పడవని మాకు అప్పుడే అర్థమయింది. ఎందుకంటే, ఉదాహరణకు మా కృష్ణాజిల్లాలో 9 లక్షల ఎకరాలు విస్తీర్ణము ఉంది. అయితే వీరు మొట్టమొదట తెరిచిన మూడు రోజులకే మందులు లేవని చెప్పారు. నెల రోజులు అయిన తరువాత కాదు. మూడవ రోజునే

మందులు లేవన్నారు. మొట్టమొదట యఫ్‌సిఐ వారు కొనుగోలు చేద్దాము అనుకున్నప్పుడు - కృష్ణా జిల్లాలో ఇంత కొనుగోలు చేద్దాము. గుంటూరు జిల్లాలో ఇంత కొనుగోలు చేద్దాము. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఇంత కొనుగోలు చేద్దాము అన్న ఒక కనీస అవగాహన లేకుండా, ఆలోచన లేకుండా ఊరికే కొనుగోలు కేంద్రాలు మాత్రము తెరిచారు. తెరిచిన రోజు నుంచే రైతులు పడిన ఇబ్బందులు ఇన్నీ అన్నీకావు. ఇక్కడ ఒక గుమాస్తా ఉంటాడు. ఆయన రోజుకు 10 సాంపుల్స్ చూస్తాడు. వాటిని అన్నిటినీ ఈకకు ఈక, తోకకు తోక లాగి స్టాంపింగ్ వేసేటప్పటికి తాడు తెగిపోతుంది. ఒకొక్క ఊరిలోనే కొన్ని వందలమంద ఉంటే, రోజుకు 10 మంది కన్నా ఇవ్వరు. గన్నవరం తాలూకాలో 4 కేంద్రాలు తెరిచారు. గ్రామాలేమో 120 దాకా ఉన్నాయి. నాలుగు కేంద్రాలలో రోజుకు 10 సాంపిల్స్ వీరు పరీక్ష చేస్తే అసలు మేము ఎప్పటికి సప్లయి చేయగలుగుతాము? అక్కడ ఉన్న పొలాల్లో బ్లాక్ కాటన్ సాయిల్ అవడంవల్ల సర్వసాధారణముగా ఎడ్లతోటి, ట్రాక్టర్లతోటి నూర్పిళ్ళవల్ల కొంతవరకు గెడ్డ అందులోకి వచ్చినమాట వాస్తవము. దీనిని పనికిరాదు పొమ్మంటున్నారు. అక్కడ ఉన్న వారికి వ్యవసాయం గురించి తూ అంటే తా తెలియదు. ఏవి అక్కుళ్ళో తెలియదు. కాని యల్‌టుది రేడియో (పొడవు, వెడల్పు నిష్పత్తి) ఇంత ఉండాలి. ఇవి అక్కుళ్ళు కాదంటారు. మేము తీసుకు వెళ్ళినవి అక్కుళ్ళే. వ్యవసాయశాఖ నుంచి అక్కుళ్ళు విత్తనాలు తెచ్చి రైతులనుంచి మంచి విత్తనాలు తెచ్చి చేలల్లో ఊడ్పులు చేసుకుంటే ఈ వేళ్టికి మా దురదృష్టం-కృష్ణాజిల్లాలో, ఇవి అక్కుళ్ళే కాదంటున్నారు. అసలు మాకు ఏడవాలో, నవ్వాలో అర్థం కావడంలేదు. ఈ



పరిస్థితి ఉంటే ఇక సంచుల కోసం 15 రోజులు తిప్పి ఆ సంచులు యివ్వడానికి డబ్బుకూడా రైతుల దగ్గరనుంచి కాజేస్తున్నారు. ముందు సంచులు ఇస్తామని చెప్పి రు. 100, రు. 200 ఇవ్వమంటున్నారు. తీరా సంచుల కోసం 15 రోజులు తిరిగి, సంచులు తీసుకు వెళ్ళి ధాన్యం తీసుకు వస్తే కాటా వేయడానికి మూడు నాలుగు రోజులు పడిగాపులు పడవలసిన పరిస్థితి వస్తోంది.

## ప్రభుత్వ బాధ్యతారహిత ధోరణి

ఇంతా చేసి యివ్వాల్టికి దాదాపు నెల 15 రోజుల నుండి నాకు తెలిసినంతవరకు మా కృష్ణా జిల్లాలో ఒక బస్తా కూడ కొనుగోలు చేయడం లేదు. అక్కడక్కడ కొన్ని సెంటర్స్ పెట్టారు. ఆస్పేస్ (ఆవరణ) అంతా నిండిపోయింది. ఆ నిండిపోయిన కేంద్రములో సరుకును ఎక్కడికి అయినా తరలించడంగానీ లేకపోతే ఆ సెంటర్ అట్లాగే ఉంచి అక్కడ ఒక కాపలావానిని పెట్టి ప్రక్క ఊళ్ళో లేక ప్రదేశములో విశాలంగా ఖాళీగా ఉండే ప్రదేశం చూసి అక్కడ సెంటర్ ఓపెన్ చేద్దామనే జ్ఞానం వారికి లేదు. ఫలితంగా ఆంధ్ర దేశంలో రైతాంగం స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎప్పుడూ ఎరగనటువంటి నికృష్టమైన పరిస్థితిని ఈ సంవత్సరం ఎదుర్కోవలసి వస్తే నిమ్మకు నీరు ఎత్తినట్లుగా షష్టిపూర్తి సన్మానాలు అని, తులాభారాలు అనీ వాటిలో తిరుగుతూ, వాటికి చందాలు వసూలు చేస్తూ వాటిలో మునిగి, మునగానాం, తేలానాం అని వ్యవహరించినటువంటి, బాధ్యత లేనటువంటి

ఈ రాష్ట్ర ప్రభుత్వం చాల కుచ్చితంగా కావాలని దుర్బుద్ధితో ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగాన్ని అగచాట్లకు గురిచేసినదని మనవి చేస్తున్నాను. పార్లమెంట్ ఎలక్షన్‌లో, అసెంబ్లీ ఎలక్షన్‌లో ఎక్కువ మంది రైతులు జనతా పార్టీకి ఓటు వేశారు. ఇందిరా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. కాబట్టి వీరికి గుణపాఠం నేర్పాలి అని - ఎఫ్. సి. ఐ. కొనకుండా పోయినది. ఎఫ్. సి. ఐ. మీద రైతులలో తీవ్రమైన అసంతృప్తి వస్తున్నది. తద్వారా కేంద్రప్రభుత్వం మీద, వీరు బుడ బుడ మని జనతాకు ఓటు వేశారు కాబట్టి వీరికి తెలిసి వస్తుందని చెప్పి కక్ష సాధింపుతో వ్యవహరించారు తప్పితే యింకో రకమైన మంచి పరిస్థితితో ఆలోచించలేము. ఆలోచించి ఉంటే ప్రక్క రాష్ట్రాలలో ఏమి జరుగుతున్నది. అక్కడ రైతుకు ఎందుకుయిబ్బంది జరగడంలేదు. ఈ రాష్ట్రంలోనే ఎందుకు యిబ్బంది పడుతున్నారు. మన బాధ్యత మనం నిర్వర్తించాలా లేదా అని ఆలోచించేవారు. కాని అలా ఆలోచించ లేదు. డిశంబరు 23న ఢిల్లీలో బ్రహ్మాండంగా జరిగిన కిసాన్ ర్యాలీకి మేము వెళ్ళాము. ఆ సందర్భంగా 24వ తారీఖున ఈ రాష్ట్రం నుండి 2 వేలమంది రైతాంగం వెళ్ళి శ్రీ భానుప్రతాప్‌సింగ్‌ను నిగ్గదీసి అడిగాము. అసలు మీరు కావాలని అనుకుంటున్నారా లేదా - ఊరికే మా కళ్ళనీళ్ళు తుడుపుకోసం కొనుగోలు కేంద్రాలు పెడుతున్నట్లు వున్నది. మీరు నేరుగా యిన్‌స్ట్రక్షన్స్ ఎక్కువ కొనుగోలు చేయవద్దు అని చెపుతున్నారనే మాట మా జిల్లాలలో అనుకుంటున్నారు. యిది వాస్తవమా అని రెండు వేలమంది జనం వారిని నిగ్గదీసి అడగడం జరిగింది. ఆయన ఆ సందర్భంలో చెప్పింది. మేము కొనవద్దని ఉత్తరువులు యివ్వలేదు. ఎంత అయినా సరే స్పెసిఫికేషన్స్ ప్రకారం వస్తే కొనడానికి సిద్ధంగా ఉన్నాము అని చెప్పారు ఎడ్‌మెక్స్‌నర్ 15 పర్సంట్ నుండి 18 పర్సంట్ వరకు పెంచాలని రూల్స్ ప్రకారం రిలాక్స్‌చేయమని అడిగాము. అది వెంటనే చేశారు. ఆ రోజునే ఆయన చెప్పారు. ఫల్గుణా ధాన్యం గురించి అనేకమంది బాధపడుతున్నారు. ముఖ్యంగా గోదావరి జిల్లాలో ఫల్గుణా వెరైటీ (ధాన్యం) బాగా న్యూస్ అయింది. మంచి ఫలితాలు వస్తున్నాయి. దిగుబడులు వస్తున్నాయి. అనేక లక్షల టన్నుల ధాన్యం అక్కడ వున్నది. దానికి నల్లమొన వున్నదని. కొనడం లేదని చెప్పడం జరిగింది. ఆరోజున డిశంబరు 24వ తారీఖున ఆయన స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌ద్వారా ఫల్గుణ ధాన్యాన్ని కొనుగోలు చేయమని చెప్పాము. దానిని ఫుడ్ ఫం వర్క్ ప్రోగ్రామ్‌లో పెట్టుకోమని రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పాము దానికి క్వింటాల్ 160 రూపాయలు రేట్ చొప్పున ఎంత అయితే అంత యిస్తామని చెప్పామని వారు చెపితే, నిన్నగాక మొన్న రాష్ట్రప్రభుత్వం ఫల్గుణ ధాన్యం కొనడానికి నిర్ణయం చేసుకొన్నట్లు పేపరులో చూస్తుంటే మాకు ఏడవాలో, నవ్వాలో అర్థంకావడం లేదు. ఇంత బాధ్యతా రహితంగా - డిశంబరు 24 ఎక్కడ, మార్చి 16వ తారీఖు ఎక్కడ?



## రైతాంగపు ఇబ్బందులు

ఇంతవరకు ఎన్ని వేల టన్నులు కొన్నారో మంత్రిగారి సమాధానంలో చెప్పమనండి. బాధ్యత లేకుండా వ్యవహరించారు. దాని మూలాన ఈ రాష్ట్రంలో రైతాంగం చెప్పనలవి కాని యిబ్బందులు పడ్డారని మీ దృష్టికి తీసుకువస్తున్నాము. ఏ నాడో రైతు సంఘాలు చెప్పుకొన్నాయి. అఖిలపక్ష కమిటీలు చెప్పుకొన్నాయి. రాజకీయపార్టీలు

చెప్పుకొన్నాయి. ప్రజాప్రతినిధులు చెప్పారు. ఎఫ్. సి. ఐ. మాకు బువ్వపెట్టేదికాదు. ఇది మాకు ఉపయోగపడదు. రాష్ట్ర ప్రభుత్వం కూడ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు ప్రారంభం చేయండి. అని ఏనాడో చెప్పితే వీరికి పట్టలేదు. దానిమూలంగా చాల నష్టపోయాము. మొత్తం అంతా కలిపి ఎఫ్. సి. ఐ. వారు కొన్నది రెండున్నర లక్షల టన్నులకు మించలేదు. రెండు లక్షల టన్నుల బియ్యం కొన్నారు. బియ్యం కొనడం వల్ల ఒక రకంగా నష్టం వచ్చింది. 60 రూపాయలకు కొన్నారు. ఇవ్వాళ్ళ 66, 67 రూపాయలకు ఎఫ్. సి. ఐ.కి అమ్ముకుంటున్నారు. చాల లాభాలు సంపాదిస్తున్నారు.

## చెరకు ధర

ఈ రాష్ట్రంలో రెండవ ప్రధానమైన పంట చెరుకు. ఈ చెరుకుకు 8.5 రికవరి దగ్గర లోగడ 85 రూపాయలు రేటు ఉండేది. 1974లో 50 రూపాయలు ఉన్నటువంటి యూరియా 100 రూపాయలు చేశారు. 100 రూపాయలకు దొరకలేదు. 150 రూపాయలు పెట్టి బ్లాక్‌లో కొనుకున్నాము. కరెంట్ రేట్ 12 నుంచి 16 పైసలకు పెంచారు. ఇంతకుముందు చెరుకువేస్తే అదనపు నీటి తీరువ 16 రూపాయలు ఉండేది. దానిని 64 రూపాయలు చేశారు. ఈ విధంగా ఉత్పత్తి ఖర్చులను ప్రభుత్వమే చెరుకు కనీస ధర పెంచమని, ఆనాడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం అనండి, ఇందిరాగాంధి ప్రభుత్వం అనండి అనేక దఫాలు ఆంధ్రప్రదేశ్ చెరుకు ఉత్పత్తిదారులు సంఘం కలుసుకొని విజ్ఞప్తి చేసినా ఒక్క రూపాయి పెంచలేదు. ఈ సంవత్సరం 8.5 రికవరీకి 85



రూపాయల రేటు నుంచి 100 రూపాయలకు కేంద్రప్రభుత్వం చెరుకు కనీస ధరను పెంచినది. అదీగాక రికవరి వచ్చేదానికి ఒక్కొక్క పాయింట్‌కు ఒక్కొక్క రూపాయి యిచ్చే పరిస్థితి వున్నది. నవంబరులో చెరుకు సీజను మొదలు అయింది. అక్కడ పంజాబ్‌లో, బీహార్‌లో, హరియానాలో ఉన్న రాష్ట్రప్రభుత్వాలు చెరుకు కనీసధర 125 రూపాయిలు యివ్వాలని మద్దతు ధరగా నిర్ణయించి కనీస ధర రికవరి కలిపి ఆ 125 రూపాయలలో నుంచి తీసివేస్తే ఎంత అవుతుందో అంతా ఆ రాష్ట్ర ప్రభుత్వాలు తాము భరించి సబ్సిడైజ్ చేసి చెరుకు రైతులకు అక్కడ యిస్తున్నది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వెస్టరస్ యు. పి.లో 125 రూపాయలు యిస్తున్నది. ఈస్టరన్ యు. పి. లో 135 రూపాయలు మద్దతు ధర యిస్తున్నది. మేము ఢిల్లీలో ఉండగా ఈ న్యూస్ ఐటమ్ చూశాము. జనవరి ఫస్ట్ వీక్‌లో కె. బి. నరసప్పగారిని కలిసి ఆ రాష్ట్ర ప్రభుత్వాలు యిస్తున్నాయి. దీనిని గురించి ఆలోచించి నిర్ణయం తీసుకోండి, నవంబరు 15 కు చెరుకు సీజన్ మొదలు అయింది. మీరుకూడ 125 రూపాయలు ధర నిర్ణయించి, గవర్నమెంట్ చెరుకు రైతులను ఆదుకోవాలని వారికి విజ్ఞప్తి చేశాము. మొన్ననీమధ్య అసెంబ్లీలో దానిని గురించి ఏమి చేశారని కాల్ అటెన్షన్ నోటీసు పెడితే ఆయన పరిశీలిస్తున్నాము, యింకా యిన్‌ఫర్మేషన్ తెప్పిస్తున్నాము అంటున్నారు. ఇంక 15 రోజులలో చెరుకు ఫ్యాక్టరీ కట్టేస్తున్నారు. ఆంధ్రదేశంలో ఉన్న చెరుకు రైతులు 125 రూపాయలు రేట్ వస్తుందా రాదా అనే అయోమయంలో ఉన్నారు. కే. బి. నరసప్పగారు జూలై 1977లో ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ యింజనీర్స్ బిల్డింగులో సుగర్ టెక్నాలజిస్టను ఎడ్రెస్ చేస్తూ చక్కెర పరిశ్రమ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయా

లను అరికట్టేందుకు ముఖ్యమంత్రి, తాము ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని బ్రహ్మాండంగా చెప్పారు. అక్టోబరు 16న సెక్రటేరియట్‌లో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం వచ్చే నెలలో ప్రారంభం అయ్యే సీజన్‌లో చెరుకు ధర టన్ను 1కి 125 నుంచి 130 రూపాయల మధ్య చెల్లించాలని నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అది అక్టోబరు 16వ తారీఖున. ఇవ్వాళ అడుగుతున్నాను. షుగర్ మినిస్టర్‌గారిని చెప్పమనండి. What is your Policy ? గవర్నమెంట్ ఏమి నిర్ణయం తీసుకొన్నది? లోగడ చెప్పినట్లు 125 రూపాయలు ఈ రాష్ట్రంలో చెరుకు రైతులకు మద్దతు ధర ఉంటుందో లేదో స్పష్టంగా సమాధానంలో చెపితే మేము చాలా ఆనందిస్తాము. చెరుకు రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పుకుంటారు. We will be very happy. The Ryots will be very thankful to you.

## విద్యుచ్ఛక్తి వినియోగం

ఇతర పంటలు ఆయిల్‌సీడ్స్ గాని మెస్టగాని వీటన్నిటిలో సాధించిన లక్ష్యాలు ఫలితాలు చూసుకుంటే చాల తక్కువ ఉన్నాయి. వీటి అభివృద్ధికి మనం తీసుకొనవలసిన చర్యలు సరిగా చేసుకోలేదు అని పేర్కొంటున్నాను. ఈ రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి అయినదా లేదా. రైతుల యొక్క ఆర్థికస్తోమత బాగా ఉన్నదా లేదా అనే దానికి కాలమానం ఆ రాష్ట్రంలో వ్యవసాయానికి విద్యుచ్ఛక్తిని ఎంత ఉపయోగిస్తున్నారనేది కొలబద్దగా తీసుకోవచ్చు. అట్లా చూసుకుంటే యు. పి. లో తలసరి వ్యవసాయానికి 1702 మిలియన్ కిలోవాట్



అవర్స్ ఉపయోగించుకుంటున్నారు. తమిళనాడులో 1694. పంజాబ్‌లో 897, గుజరాత్‌లో 868, ఆంధ్రప్రదేశ్ 616 మిలియన్ కిలోవాట్ అవర్స్ మాత్రమే వ్యవసాయానికి ఉపయోగించుకుంటున్నారు. మనకి వ్యవసాయం మీద వచ్చే ఆదాయం పర్ ఏకర్ చాల తక్కువ వున్నది.

రైతువద్ద వుండే పశువులనుకూడా కలుపుకుని ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం మీద సగటున 325 రు. లు వస్తున్నది. మహారాష్ట్రలో రు. 447 వస్తున్నది. హరియానాలో రు. 437 వస్తున్నది. బీహార్‌లో రు. 421 వస్తున్నది. గుజరాత్‌లో రు. 391 లు వస్తున్నది. తమిళనాడులో రు. 378 వస్తున్నది. మన రాష్ట్రంలో మాత్రం రు. 325 లు వస్తున్నది. మన ప్రభుత్వం సరియైన విధంగా వ్యవహారం చెయ్యకపోవడంవలన ఈ విధంగా జరుగుతున్నది.

## పొగాకు కొనుగోలు

అట్లాగే, టుబాకో విషయంవుంది. ఈ మధ్య కోపరేషన్ మినిష్టర్‌గారు ఒక సమావేశం ఏర్పాటు చేశారు. 15 మిలియన్ కిలోలు స్టాక్ చేయడం గురించి నిర్ణయం తీసుకున్నారు. చాలా సంతోషించాము. ఈ టొబాకో గ్రోయర్స్‌ను ఎక్సయిజ్ అధికారుల జులుం నుండి రక్షించాలి. వారిపై జులుంచేసి అదనంగా వసూలు చేసే పరిస్థితినుంచి హెరాస్‌మెంటు నుంచి తప్పించాలి. కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చరణ్‌సింగ్ గారు మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మొత్తం ఎక్సయిజ్ డ్యూటీ అనేది తీసివేసి 235 కోట్లకు రాయితీలు కల్పించారు. అంతేగాక, ఈ 15 మిలియన్ కె. జిస్ టొబాకో కొనడంతో ఈ సమస్య పరిష్కా

రమైపోలేదు. మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో ప్రయత్నించి కనీసం ఇందొక పది మిలియన్ కిలోలు కొనాలి. ఒకవేళ వారు గనుక ముందుకు రాకపోయినట్లయితే, మన రాష్ట్రం తరపున, మనం క్రిందటిసారి, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ద్వారా, మార్కెటింగ్ ఫెడరేషన్ ద్వారా కొనడం జరిగింది. అటువంటి ఏర్పాటయినా చేయాలని నేను కోరుతున్నాను.

## మార్కెటింగ్ యార్డులు

ఇంక, మన రాష్ట్రంలో, కొనుగోలు విషయంలో యీ విధంగా జరగటానికి, రైతు ఎంతో నష్టపడడానికి కారణం మన రాష్ట్రంలో మార్కెటింగ్ యార్డ్సు తగినంతగా అభివృద్ధి చెందకపోవడమే. పంజాబ్, హరియానా రాష్ట్రాలలో యివి ఎంతో అభివృద్ధి చెందాయి. ఈ సంవత్సరం యీ మార్కెటింగ్ యార్డ్సు అభివృద్ధి కొరకు వారక్కడ 22 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇక మన దగ్గర, తెలంగాణాలో ఏమైనా కొంతవరకు పరిస్థితి మెరుగేమో గాని మా కోస్తా జిల్లాలలో చాలచోట్ల మార్కెటింగ్ యార్డ్సు లేవు. ఇంకా చాలాచోట్ల స్థలసేకరణ కూడా జరగలేదు. కొన్నిచోట్ల పల్లంలో (మాగాణి) సేకరించడం జరిగింది. అక్కడ రయితు తొలగి, అక్కడ బిల్డింగు కడితే, రైతులు తాము పండించిన ధాన్యాలను తీసుకొచ్చి అమ్ముకునే పరిస్థితి వస్తుంది. అందువలన, రెగ్యులర్ మార్కెటింగ్ యార్డ్సు మన రైతులకు ఎంతో అవసరమని మనవి చేస్తున్నాను. ఇంక, ఎఫ్. సి. ఐ వారిని క్లీనింగ్ గుట్టచేయు యంత్రాలను సమకూర్చమని అడగడం జరిగింది. గద్ద



వుంటుంది. క్లీనింగ్ మెషిన్స్ గనుక వున్నట్లయితే రైతులు శుభ్రం చేసుకుని సప్లయ్ చేయవచ్చును. ఉత్తరాది రాష్ట్రాలలో క్లీనింగ్ మెషిన్స్ ఉంటాయి. ఇప్పుడు 200 సెంటర్సు ఓపెన్ చేశారు. అక్కడ పెద్ద ఖరీదు కాదు. యీ క్లీనింగ్ మెషిన్స్గనుక ఏర్పాటు చేసినట్లయితే, రైతులకు వుపయోగకరంగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున వాటిని తెప్పించి, అవసరమైనప్పుడు ప్రతి జిల్లాలోను, తాలూకాలోను ఇప్పుడు మార్కెటింగ్ కమిటీస్ ఏర్పడి వున్నాయి కాబట్టి వారి పర్యవేక్షణలో వీటని పెట్టి యిటువంటి కొనుగోలు సెంటర్సులో ఏర్పాటు చేసినట్లయితే రైతులకు కొంత రిలీఫ్ వస్తుంది.

## ఆపరేషన్ ఫ్లడ్ - 2

అట్లాగే డెయిరీ డెవలప్మెంట్ విషయం వుంది. ఇప్పుడు ఆపరేషన్ ఫ్లడ్-2 కార్యక్రమం 480 కోట్లతో కేంద్రప్రభుత్వం తీసుకుంటున్నది. దానిక్రింద మన రాష్ట్రానికి 48 కోట్ల రు.లు ఇస్తామని అన్నారు. చాలా సంతోషం. మామూలుగా రెండెకరాలు, మూడెకరాలు, అయిదెకరాలుగల సన్నకారు రైతులు భూమిపై వచ్చే ఆదాయంలో కుటుంబాలను వెళ్ళమార్చుకోలేక, అప్పులపాలై, భూములు అమ్ముకుని భూమిలేని నిరుపేదలయ్యారనే విషయం మీకు తెలుసు. ప్రభుత్వంవద్ద లెక్కలుకూడా ఉన్నాయి. వీరి పరిస్థితి మెరుగుపరచడానికి మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలు, యానిమల్ హజ్బెండ్రి కార్యక్రమాలు కొంత సబ్సిడి యిచ్చి చేపడతామన్నారు. మంచిదే. కాని, దీనిలో ప్రధానంగా పాలు ఉత్పత్తిచేసే వారికి కొంత ఇన్సెంటివ్

యివ్వాలి. ఎందుకంటే - ఇప్పుడు డెల్టా జిల్లాలలో పశువులు మేయడానికి, తిరిగి రావడానికి కూడా స్థలంలేదు. కాల్వగట్ల వెంట ఉదయంపూట రెండు గంటలసేపు తోలుకు వస్తున్నారు. ఇవాళ వీటి ఫుల్ కాస్ట్ పెరిగింది. మిల్క్ ప్రొడక్షన్ కాస్ట్ పెరిగింది అదనంగా ధర ఇస్తేతప్ప పాల కేంద్రాలకు రైతు సరఫరాచేసే అవకాశంలేదు. అలాగే, పాల నిలయమ్ అని హైదరాబాద్‌లో పెడదామని ఒక అపీలుకూడా పంపించారు. అది మీకుకూడా వచ్చిఉంటుంది. అందరికీ పంపించారు. ఇందులో ఖచ్చితంగా పాల సరఫరా సంఘాల వారు యిచ్చే డబ్బును 4-2-79 వ తేదీన ప్రతి పాల కేంద్రంలోను, ఆ పాల కేంద్రాలకు వచ్చి ఎవరెవ రైతే పాలు పోస్తున్నారో వారు ఒకరోజు పాలవిలువ మాకు పంపించాలి అన్నారు. ఆచరణలో ఏమి జరుగుచున్నదంటే బలవంతంగా, నిర్బంధంగా అక్కడి మిల్క్ చిల్లింగ్‌సెంటర్సు మెనేజర్సు పాల ఉత్పత్తి దార్లనుంచి వసూలు చేస్తున్నారు. 27 వ తేదీ వరకు బిల్సు యివ్వకుండా ఆపి, యీవిధంగా వసూలు చేశారు. కొన్నిచోట్ల యీ సంఘాల వారు సమావేశమై - మేము యివ్వము, ఆ పాల నిలయం మాకు ఉపయోగపడుతుందనే నమ్మకం లేదు. అది డెయిరీ డెవలప్‌మెంటులో వుండే ఉద్యోగులకు గెస్టుహౌస్‌గా ఉపయోగపడుతుందితప్ప, మా రైతులకు ఒక రూం యిస్తారనేనమ్మకం లేదు అని స్పష్టంగా తీర్మానం చేశారు. కాని, యీ విధమైన టాక్‌టెక్స్ వుపయోగించి జనవరి 27వ తేదీ వరకు బిల్సు యివ్వకుండా, వారివద్ద నుంచి బ్లాంక్ చెక్కుపై సంతకాలు పెట్టించే పరిస్థితి ఏర్పడింది. దీనివలన, యిటువంటి పద్ధతులవలన, యీ డెయిరీ కార్పొరేషన్‌పై ప్రజలకు విశ్వాసం సడలే పరిస్థితి వున్నది. చల్లపల్లి ఏరియాలో 1971 లో డెయిరీ డెవలప్‌



మెంట్ అధికారులు అక్కడొక మిల్క్ చిల్లింగ్ సెంటర్ పెడదామని 31 వేలరూపాయలు వసూలు చేశారు. ఆ 31 వేలరూపాయలు ఇప్పుడు ఎక్కడ వున్నాయో తెలియదు. మూడు రూపాయలుకూడా కనబడటం లేదు. అక్కడ మిల్క్ చిల్లింగ్‌సెంటర్ పెట్టే విషయం ఏమైనది ? ఆ 31 వేల రు. లు ఏమైనవి ? వాటిని ఏమి చేశారు ? ఇవాళ వాటి లెక్కలు చూపకపోతే, లేక ఎవరివద్దనుండి ఆ మొత్తం వసూలు చేశారో వానిని వారికి తిరిగి ఇవ్వకపోతే పూరుకునేది లేదు. దానిపై తగిన చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. రామదేవ్ — ఎవరు వసూలు చేశారో వారి పేర్లుచెప్పండి.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు నేను పేర్లు చెప్పను, మీరు ఎంక్వైరీ చేయించండి.

---

## మత్స్య శాఖ

---

ఇంక, ఫిషరిస్ విషయం చూస్తే, అందులో డెవలప్ చేయడానికి ఎంతో స్కోప్ కనబడుతున్నది. ఇవాళ గ్రామాలలో పనికి ఆహారం అనే కార్యక్రమం క్రింద బరంతు పొయ్యడంగాని, రోడ్లు వెయ్యడం, టాంకుస్, మైనర్ ఇరిగేషన్ మొదలయిన కార్యక్రమాలు చేస్తున్నారు. ఇట్లా చేసేటప్పుడు, గ్రామాలలోని చెరువులు లోకట్టుచేసి, ఆ వచ్చిన మట్టిని గ్రామాలలో బలహీనవర్గాలకు, హరిజనులకు, గిరిజనులకు ఇచ్చిన ఇళ్ళస్థలాలలో అక్కడ బరంతుకు వుపయోగించవచ్చు. చెరువు లోతుఅయినప్పుడు ఆ పంచాయితీకి తద్వారా ఆదాయం పెరిగే అవకాశం వుంది. ఇవాళ ఫిషరీస్ - టాంకుస్‌పై ఆరేడు వేలు ఆదాయం వస్తుంది. దీనివలన రాబోయే కాలములో పంచాయతీలకు మెయిన్‌సోర్స్

అఫ్ ఇన్‌కం ఫిషింగ్ టాంక్సు లవుతాయి. అది లేకపోతే, ఆ ఊళ్ళో సినిమాహాలు వుంటేనో యిటువంటివాటివల్ల తప్ప వేరేఆదాయం వచ్చే మార్గంలేదు. అందువలన, అభివృద్ధి కార్యక్రమాలేవీ అక్కడ జరిగే వీలులేదు. కాబట్టి, ఫిషరీస్ డిపార్టుమెంటు గ్రామాలలో చెరువులు అభివృద్ధిచేస్తే ఆదాయం బాగా వస్తుంది. తద్వారా అక్కడ అనేక కార్యక్రమాలు చేపట్టడానికి వీలవుతుంది.

## సహకార సంస్థల ఎన్నికలు

ఇంక, కోఆపరేషన్‌కు సంబంధించి. లోగడ మంత్రిగారు ఎన్నికలు జరుపుతామని చెప్పారు. చట్టాన్ని సవరించారు. మేము సహకరించాము, ఆమోదించాము. అయిన, ఎందుకు ఎన్నికలు లేటు చేస్తున్నారో అర్థంకావడం లేదు. ఇప్పటికి చాలా కాలాతీతం అయిపోయింది. ఇంకా కొన్నిచోట్ల పర్సన్-ఇన్‌చార్జ్ నిర్వహిస్తున్నారు. లేక లోగడ పాలక వర్గాలే నడిపిస్తున్నవి. ఇవి సమర్థవంతంగా పనిచేయడానికిగాను, వీటికి ఎన్నికలు వెంటనే జరిపించాలి.

రెండవది - కోఆపరేటివ్ అధికారులు కూడా కొన్నిసందర్భాలలో మెలకువగా ఉండడంలేదు. ఉదాహరణకు- క్రిందటిదఫా మంత్రిగారు హైదరాబాద్‌లో సూపర్ బజార్ మూసివేయడం గురించి చెప్పారు. చాలా నష్టాలు వచ్చాయి అని. ఉయ్యూరులో విజయసత్య కోఆపరేటీవ్ సూపరుబజారు పెడితే మూడేండ్లుగా అక్కడ ఆడిట్ జరగలేదు. మొదటిబాడీకి ఆర్. డి. ఓ. టి. చైర్మన్‌గా ఉన్నారు. తరువాత డిప్యూటీ రిజిస్ట్రార్. మూడేండ్లబట్టి ఆడిట్ జరగకుండావుంటే గవర్నమెంటు ఉద్యోగులు ఎల్లా వూరుకున్నారు? దీనిలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. ఇప్పుడు బాడీ తిరిగి మారింది. వెంటనే అక్కట ఆడిట్ జరిపించండి. ఉయ్యూరులోనే కాదు, ఎక్కడయినాసరే, యిటువంటి సంఘాలు వున్నప్పుడు, మన డిపార్టుమెంటు మెలకువతో, సకాలములో వ్యవహరిస్తే దానిలోని అవకతవకలు అరికట్టవచ్చు. అప్పుడే ప్రజలకు ఏమి చేయాలని యీ సహకార సంఘాలు స్థాపించడం జరిగిందో ఆ లక్ష్యం నెరవేరే అవకాశ ముంటుంది. కాబట్టి, ఆ విధంగా చేయించాలని నేను మనవిచేస్తున్నాను. అట్లాగే యీ పద్దుపై కేటాయింపు తగ్గడం విచారకరం. మొన్న కూడా చరణసింగ్ గారు మేము అప్పులపై ఒక పర్సెంట్ యింటరెస్టు మినహాయిస్తామని ప్రకటించారు. ఈరోజున లాండ్‌మార్టగేజ్ బ్యాంక్సు, లాండ్ డెవలప్‌మెంట్ బ్యాంక్సు అక్కడ రైతులకు ఇచ్చేటప్పుడు పదకొండున్నర పర్సెంట్ యింటరెస్టు చార్జ్ చేస్తున్నవి. వారు రిజర్వ్‌బ్యాంకు నుండి ఏడున్నర పర్సెంట్‌కు తీసుకుంటున్నారు ఇక్కడ సి.ఎల్.ఎ 2 పర్సెంట్ తీసుకుంటున్నది. ఎందుకని? మెయిన్ వారికి అంతా చేసేది ప్రైమరీ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ బ్యాంక్సువారు. వారు తీసుకునే మార్జిన్ ఒకటిన్నర. వీరు తీసుకునేది రెండున్నర. అధికలాభాలు వస్తున్నవి. టాక్సు కడుతున్నారు. అక్కడ, అటు రైతులపై ఎక్కువ ఇంటరెస్టు పడుతున్నది ఉద్యోగులకు జీతాలు సరిపోవడంలేదనీ బాధవుంది. అందుకని, ఇక్కడ తీసుకునే రెండున్నర పర్సెంట్‌ను ఒక పర్సెంట్‌కు తగ్గించాలని నేను మనవి చేస్తున్నాను.



శ్రీ ఎస్. అమరనాథరెడ్డి :— శోభనాద్రీశ్వరరావుగారు గమనించ లేదు అనుకుంటాను. మొదటిసారిగా ప్రభుత్వం అపరాధపు వడ్డీ తీసివేయడానికి ఒప్పుకున్నది. నోటులో 13వ పేజి చూడాలని కోరుతున్నాను.

Mr. SPEAKER : He is speaking on the term interest of the LMBs.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి :- సింపిల్ ఇంటరెస్టు కాకుండా ఏప్రిలు 31 లోపల చెల్లిస్తే అపరాధపు వడ్డీ తీసివేయడానికి ఒప్పుకున్నాం.

---

## గృహనిర్మాణానికి పరపతి

---

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు ;- పీనల్ ఇంటరెస్టు తీసివేశాం అన్నారు. బాగానే ఉంది. హైద్రాబాదులోనే సెంట్రల్ లాండ్ డెవలప్‌మెంటు బాంకువారు 2 శాతం కలెక్టు చేస్తున్నారు. దానిని ఒకటి శాతం చేయాలి. గ్రామాలలో ప్రతి వ్యక్తికి ఉండడానికి ఇల్లు ఉండాలని అనుకుంటున్నాము. ఇండ్లు కట్టుకోడానికి పరపతి సౌకర్యం ఎక్కడ ఉంది? ఎల్ఐసి నుంచి ఫండ్సు ఇస్తున్నారు. ఇందులో ఎంత అన్యాయం జరిగిందో చెబుతాను. ఇందులో మన రాష్ట్రంలోని కో-ఆపరేటివ్ హౌసింగ్ సంస్థలకు వచ్చినది 17 కోట్లు మాత్రమే. గుజరాతులో ఉన్న వాటికి 101 కోట్లు ఇచ్చారు. మహారాష్ట్రలో 100 కోట్లు ఇచ్చారు. తమిళనాడుకు 32 కోట్లు ఇచ్చారు. మనకు 17 కోట్లే ఇచ్చారు. మన గ్రామాలలోని రైతాంగం, వ్యవసాయ కూలీలు ఇండ్లు కట్టుకునే కార్యక్రమం నత్త నడకగా నడుస్తున్నది. హడ్కో అని పేరే ఉంది. వారికి కూడా మన రాష్ట్రం యెడల చిన్న చూపే. వారి దృష్టి అట్లా ఉందో లేక రాష్ట్ర ప్రభుత్వ లోపమో కాని మనకు 9.9 కోట్లు హడ్కోవారు ఇచ్చారు. గుజరాతుకు 27 కోట్లు కర్నాటకకు 18 కోట్లు మధ్యప్రదేశ్‌కు 18 కోట్లు రాజస్థానుకు 18 కోట్లు తమిళనాడుకు 33 కోట్లు యు. పి. కి 37 కోట్లు ఇచ్చారు. మనం చేసిన పాపం ఏమిటో తెలియదు. ఇటువంటి



విషయాలలో రాష్ట్రప్రభుత్వం, మంత్రులు గట్టిగా పోరాడి మన రాష్ట్రానికి ఎక్కువ కేటాయింపులు తెచ్చి గ్రామాలలోను పట్టణాలలోను మురికి వాడల నిర్మూలన త్వరిత గతిని జరిగేట్లు చూడాలని కోరుతున్నాను. ఎస్ ఎఫ్ డిఏ, డి పి ఏ పి కార్యక్రమాలు క్రింద మైనర్ ఇరిగేషను కార్యక్రమాల క్రింద యానిమల్ హజ్‌బెండ్రి కార్యక్రమాల క్రింద కొన్ని కోట్లు కేంద్రప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నది. డిపిఏపి క్రింద రాష్ట్ర ప్రభుత్వంకూడా కొంత ఖర్చుచేస్తున్నది. ప్రభుత్వ డ్రైవ్ లేక పోతే యంత్రాంగం మీద కంట్రోలు లేకపోతే కేవలం అధికారులతోనే ఈ కార్యక్రమాలు అవుతాయి అనుకుంటే పొరపాటు. 4.3 కోట్లు రూపాయిలు సబ్సిడిగా కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేశారు. అందులో ఇప్పటికి మనం వాడింది 1.27 కోట్లు మాత్రమే. ఎస్ ఎఫ్ డిఏ కార్యక్రమాలకు సంబంధించి కృష్ణాజిల్లాలో జాగ్రత్తగానే చేస్తున్నారు మా కలెక్టరుగారు చొరవ తీసుకుని. కొన్ని జిల్లాలలో చూస్తే 40 లక్షలుంటే మూడు లక్షలుకూడా వాడలేదు. ఫండ్సు లాప్స్ కాకుండా ఉపయోగించుకోడానికి మంత్రిగారు శ్రద్ధతీసుకుని సన్నకారు రైతులకు సహాయం చేయాలని కోరుతున్నాను. ఏ ఏ ప్రాంతాలలో ఇరిగేషన్ సౌకర్యాలు లేవో అటువంటి చోట్ల భూమి నుండి అండర్‌గ్రౌండు వాటర్ పొందటానికి 4 హెక్టార్లనుండి 10 హెక్టార్లకు సౌకర్యం చరన్‌సింగ్‌గారు కేంద్ర బడ్జెట్‌లో పెట్టారు. ప్రభుత్వం డ్రైవ్ ఇచ్చి గ్రామాలలో సక్రమంగా అమలు జరిగేటట్లు తద్వారా రైతులకు సహాయం అందేట్లు చేయాలని కోరుతున్నాను. మోటార్లు పెట్టుకోవాలంటే ఎలక్ట్రిసిటీ బోర్డు వారు కూడా సరైన సహకారం ఇవ్వడంలేదు. రైతును ఒకటికి పదిసారు త్రిప్పించుకుంటున్నారు. చాలామంది రైతులు తిరుగలేక ఆసక్తి కోల్పోతున్నారు. బావులనుండి మోటారు పెట్టుకోడానికి రైతు అడుగ

గానే సహకారం ఇచ్చేట్లు రూల్సు రిలాక్స్ చేయాలని మనవి చేస్తున్నాను.

## పంటల భీమా పథకం

పంటల భీమా పథకం ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. గత రెండు సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాలవల్ల ధాన్యం, పొగాకు, మెట్ట పైరులు అనేకంగా నష్టపోవడం తెలిసినదే. రైతుకు పంట నష్టం కలిగినప్పుడు శాసనసభలో నష్టం జరిగింది అనుకుందాము. క్రియకు వచ్చేసరికి రైతుకు దొరికేది ఏమీ ఉండదు. వరదలు వచ్చినందున కొంత డబ్బు ఇచ్చారు. దానితో రోడ్లు వేసారు. మరొకటి వేసారు కాని వంద, రెండు వందల బస్తాల పంట కొట్టుకుపోయిన రైతుకు వంద రూపాయిలైన ఇచ్చారా అంటే లేదు. డైరెక్టుగా రైతుకు సహాయం అందడం లేదు. అందుకే పంటల భీమా పథకం టేకప్ చేస్తారని ఆశిస్తున్నాను. ఈ విధంగా జరుగుతున్న పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల రైతాంగం నష్టపోయే పరిస్థితి వారిపై కక్ష సాధించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవహరించడం జరుగుతోంది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను సమదృష్టితో చూసి వ్యవహారం చేస్తున్నది. అటువంటప్పుడు రాష్ట్రప్రభుత్వం నాలుగు కోట్ల ప్రజలను మా బిడ్డలు అనుకోవాలి. రైతాంగం పట్ల కక్ష సాధింపు చర్యలు శ్రేయస్కరం కాదని దుష్ఫలితాలు ఇస్తాయని చెబుతున్నాను. ఇటువంటి పరిస్థితులతో షష్ఠి పూర్తి ఉత్సవాలకని, తులాభారాలకని, సన్మానాలకని జనంమీద పడి ప్రోగుచేయడం చాలా సిగ్గు చేటైన వ్యవహారమని ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు ఎక్కువ కాలం సహించరని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

# బడ్జెట్ పై చర్చ

ఈ బడ్జెటు చూసిన తరువాత ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు చెప్పే అనేక మాటలు, వాగ్దానాలు విని ఏదో జరుగుతుందని ఆశించిన మాలాంటివారికి నిరాశ కలిగిందని చెప్పడానికి విచారించవలసి వస్తున్నది.

## పేద ప్రజలకేం చేస్తున్నారు ?

ఆర్. టి. సి. బస్‌లను ప్రతి గ్రామానికి నడుపుతామని అన్నారు. బడ్జెట్‌లో చూస్తే ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్‌కు ఈ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏమీ డబ్బు కేటాయించడం లేదని

ఉంది. కాకపోతే రెవ్యూ ఆఫ్ ఎకనమిక్ ట్రెండ్సులో చూస్తే 50 లక్షల రూపాయలు షేర్ కాపిటల్ పెడుతున్నాము, బ్యాంకులనుండి 150 లక్షల రూపాయలు అప్పు ఇస్తారని అన్నారు. మొత్తం రెండు కోట్లు అయితే ఎన్ని బస్‌లు వస్తాయో మీరు ఆలోచించండి. 200 బస్‌లు వస్తాయి. హైదరాబాద్‌లో మొన్న జరిగిన గలాభా గురించి మాట్లాడుతూ హైదరాబాద్ సిటీకి 100 బస్‌లు ఇవ్వబోతున్నామని మంత్రిగారు చెప్పారు. మిగిలిన 100 బస్‌లు ఏయే జిల్లాలకు పంపిస్తారు? 30 సంవత్సరాలనుండి అనేక గ్రామాలకు బస్‌లను నడపలేదు. ఇప్పుడు మేము బస్‌లను పెడుతున్నామని ప్రకటనలు చేసి ఇప్పుడు ఏవో కొద్ది గ్రామాలకు వేస్తే చాలా ఇబ్బందిగా ఉంటుంది. మా గ్రామాలకు కావాలి అంటే మా గ్రామాలకు కావాలని సభ్యులందరి దగ్గరనుంచి ఒత్తిడి వస్తుంది. కొన్ని ప్రాంతాలకు వచ్చి కొన్ని ప్రాంతాలకు రాకపోతే మీరు చేయడం లేదని ఒక విమర్శ మా పైన వస్తుంది. కల్పించి లేని పోని కొత్త చిక్కులను తీసుకొని రావద్దు. బస్‌లు వెళ్ళాలంటే రోడ్లు కావాలి. రోడ్లకు ఏమి కేటాయించారు అంటే లోగడ సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఏమీ పెంచలేదు. కాకపోతే గ్రామాలకు రోడ్లు వేసే దానికి ఒక కోటి 20 లక్షల రూపాయలు మాత్రం ఇస్తున్నామని అన్నారు. ఒక కోటి 20 లక్షలు అంటే ఎన్ని గ్రామాలకు సరిపోతుంది? ప్రతి గ్రామానికి 6 మాసాలలో బస్‌లు వేస్తామని అన్నారు. మీరు చెప్పే మాటలు పిటి మాటలని ఆరోపిస్తున్నాను. "మేము పేద ప్రజల యొక్క ప్రతినిధులము. వారికోసమే పుట్టాము. వారికోసమే బ్రతుకు తున్నాము" అని చెబుతున్న ఈ ప్రభుత్వం ఒక కోటి రూపాయలు విలువైన సారా మీద 80 కోట్ల రూపాయలు ఎలాగ వసూలు చేస్తున్న



దని అడుగుతున్నాను. రెంటల్సు క్రింద 60 కోట్లు, ఎక్సైజు డ్యూటీ క్రింద 20 కోట్లు - మొత్తం 80 కోట్లు వస్తున్నది. అసలు చిత్రము ఏమిటంటే లోగడ సంవత్సరాలలో ఒక కోటి 29 లక్షలు లీటర్ల సారా మీద ఈ ప్రభుత్వానికి 69 కోట్ల రూపాయల ఆదాయం వస్తే ఇప్పుడు ఒక కోటి లీటర్లసారా మీదే 80 కోట్ల ఆదాయం ఇది గాక దాదాపు 15 కోట్ల రూపాయలు కల్లు పాటలమీద వసూలు అవుతూంది. ఇది ఎవరి దగ్గరనుంచి? ఈ కల్లు త్రాగేవారు, ఈ సారా త్రాగేవారు ఎక్కువ మంది పేద ప్రజలు కారా? మన ప్రక్కన ఉన్నటువంటి తమిళనాడు రాష్ట్రంలో - కరుణానిధిగారి మీద ఎన్నో ఆరోపణలు విన్నాము. కాని అతను ధైర్యంగా మధ్యనిషేధం అమలు చేశాడు. ఈ రోజు అన్నా డి. ఎం. కె. గవర్నమెంటు కూడా మద్యపాన నిషేధాన్ని మేము పూర్తిగా అమలు జరుపుతాము అని చెప్పి పట్టుదలతో వ్యవహారం చేస్తూంద. అట్లాగే మహాత్మాగాంధీ పుట్టిన గుజరాత్ రాష్ట్రంలో అనేక సంవత్సరాలనుండి ఈ రోజుకీ కూడా ప్రొహిబిషన్ ఉంది. మన రాష్ట్రంలో ఎందుకు చేయకూడదు. మనం జీతాలు తీసుకునేది, భత్యాలు తీసుకునేది అంతాకూడా ఈ పేదవాళ్ళ డబ్బులుతోనే అని మనవి చేస్తు న్నాను. మరి మొత్తంమీద వంద కోట్ల రూపాయలు ఎక్సయిజ్ డ్యూటీ.

## ఇళ్ళ స్థలాలకు ఇచ్చింది ఎంత?

పేదవాళ్ళ దగ్గరనుంచి తీసుకుంటూ వాళ్ళకు ఇళ్ళ స్థలాలకోసం కేటాయించింది ఎంత? 2 కోట్ల 2 లక్షల రూపాయలు. లోగడ సంవ త్సరాలలో కూడా అంతే ఉంది. ఈ రోజు అదనంగా కేటాయిం చింది ఎంతఅంటే ఏమీలేదు, ఎక్కడ ఉన్నావే గొంగళి అంటే వేసిన

చోటే అన్నట్లుగా ఉంది. లోగడ ఇల్లు వేసుకోడానికి కొంత ఇన్‌సెంటివ్ ఇచ్చేవారు. ఈ సంవత్సరం అది కాస్తా క్షవరం చేసేశారు. కాకపోతే ఒక కోటి రూపాయలు మాత్రం మట్టి తోలించుకోడానికి ఇస్తామన్నారు. ఇంతకన్నా దీంట్లో ఉన్న సారాంశం ఏమిటి అని చూస్తే ఏమీలేదు. మరి లోగడనుండి ఇళ్ళు కావలసిన పేదవాళ్ళ సంఖ్య చూస్తే హరిజనులకు మాత్రం నూటికి 40 మందికో 50 మందికో యిండ్ల స్థలాలు వచ్చాయి. మిగిలిన వెనుకబడిన కులాలలో గాని ఆర్థికంగా వెనుకబడినటువంటి వారి విషయంలో నూటికి ఇద్దరికికూడా రాలేదు. ఈరోజున ఈ బడ్జెట్టు ద్వారా వాళ్ళయొక్క ఆశలు ఎంతమాత్రం తీర్చడానికి అవకాశం లేదు. పెంచమని చెప్పి నేను కోరుతున్నాను.

---

## ఉద్యోగ అవకాశాలు

---

8 లక్షల 40 వేలమంది ఈ నాడు ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజిలైవ్ రిజిష్టరులో ఉన్నారు. ఏ విధంగా వాళ్ళయొక్క సమస్య పరిష్కారం కావాలి ? ఒక్క మా కృష్ణాజిల్లాలో ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో 4,400 మంది గ్రాడ్యుయేట్స్. బి.ఏ.,బి ఎస్. సి.బి. కాం. పాస్ అయిన వాళ్లు ఉన్నారు. సంవత్సరానికి 30, 40 మందికి మించి ఉద్యోగాలు వారికి రావడం లేదు అని చెప్పారు. ఎంక్వయిరీ చేస్తే ఈ పరిస్థితిలో మరి టీచర్స్ స్టూడెంట్సు యొక్క నిష్పత్తి తగ్గించేట్లయితే తప్పని సరిగా వాళ్ళలో చాలా మందికి అవకాశం కలిగించేందుకు అవకాశం ఉంటుంది. రెండవది విద్యాప్రమాణాలు పెంచడానికి తగిన అవకాశం ఉంటుంది. భావి భారత పౌరులు అయినటువంటి ఆ బాలబాలికలు చిన్న వయస్సులోనే ఎలిమెంటరీ ఎడ్యుకేషను, మీడియమ్ ఎడ్యు



కేషను లెవలులోనే చక్కని క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ కనుక ఇచ్చినట్లయితే దేశానికి అనేక విధాల కూడా వారు ఉపయోగపడే అవకాశాలు ఉంటాయి.

---

## పోలీసుల హీనస్థితి

---

పోలీసు వారిమీద కూడా విమర్శ చేస్తూనే ఉన్నాము. ఈ రోజు ఒక బ్యాంకులో జవాను, ప్యూను కనీసం 450 రూపాయలు 500 రూపాయలు జీతము తీసుకుంటూఉంటే, 8 గంటలు 10 గంటలు పోలీసు స్టేషనులో అతను ఉద్యోగం చేసి ఇంటికి వెళ్ళిన తరువాత కూడా మళ్ళీ అతను ఎక్కడికి వెడుతున్నది స్టేషనుకు తెలియపర్చవలసిన బాధ్యత, అంటే 24 గంటల డ్యూటీలో ఉంటే ఒక పోలీసు కానిస్టేబుల్‌కి ఈ రోజు మనం ఎంత ఇస్తున్నాము. అతని నుంచి మనం ఎంతవరకు పని చేయించగలము అని కనుక ఆలోచించుకుంటే చాల శోచనీయం. కేవలం 250 రూపాయలు ఇస్తూ ఉంటే అతను తన బిడ్డ పాప, తెల్ల బట్టలు వేసుకోవాలని, వారానికి ఒకసారి లేకపోతే కనీసం నెలకు ఒకసారైనా సినిమాకు వెళ్ళాలని కోరుకోవడంలో తప్పు ఏమిటి? ఆ ఆశలు తీరక ఈ రోజున అతను విపరీతంగా లంచగొండి అయి రిక్షా వాళ్ళ దగ్గరనుంచీ, జట్కావాడి దగ్గరనుంచీ, పేదవాడి దగ్గరనుంచీ లంచాలు తీసుకోవడమో, లేకపోతే మర్డరు చేసినవాడి దగ్గర లంచాలు తీసుకోవడమో, లేకపోతే దొంగతనాలు చేసిన వాడి దగ్గర లంచం తీసుకోవడమో చేస్తున్నాడు. సమాజంలో తన అతి హీనమైన స్థానాన్ని అతను దృష్టిలో పెట్టుకొని ఏ విధంగా ప్రజలను ఏదైనా సందర్భం వస్తే నాలుగు వాయిద్దామా అనే మనస్తత్వం అతనిలో డెవలప్ అవుతూ

ఉంది. మనం ప్రాథమికంగా మవులికంగా మార్పు తీసుకురావాలి. అంటే వారి స్థితిగతులు మెరుగు పరచాలి. అంటే వారికి జీతాలు పెంచాలి. దానికి తగినటువంటి కేటాయింపు ఈ బడ్జెట్టులో చేయాలి.

## రైతాంగం

తరువాత ఇందాక గౌరవ సభ్యులు కొంతమంది మాట్లాడుతూ మరి చెరకు విషయంలో కేంద్రప్రభుత్వం వైఖరి చెప్పారు. నేను ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను. ఈ నాడు కేంద్రప్రభుత్వం అతి స్వల్పమైన వ్యవధిలో ధైర్యంతో లోగడ మీ ప్రభుత్వము, మీ నాయకురాలు చేసినటువంటి విచక్షణా పూర్వకమైన చర్యలను రద్దుచేసి దేశం మొత్తానికి ఒకచే డి-కంట్రోలు షుగరుపాలసీ పెట్టారు. మనం ఎన్నికలలో చూశాము. భారతదేశములో ఉన్న రైతాంగం అంతా కన్యాకుమారి నుండి కాశ్మీరు వరకు అంతా జనతాపార్టీ వెనకాల ఉన్నారు.

దానికి కారణం ఏమిటంటే గత 30 ఏళ్ళు మీరు పాలించిన పరిపాలనలో రైతాంగానికి వ్యతిరేకమైన పనులుచేసి రైతాంగంయొక్క ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి, రైతు పల్లెలలో గౌరవంగా బ్రతికే పరిస్థితి లేకుండా చేయడంవల్లనే రైతాంగం మీ అందరికి కూడా వ్యతిరేకం అయ్యారు. ఈనాడు రైతాంగం మా వెనకాల ఉంది అని మీరు చెప్పుకోవడం అంటే మీ వీపు మీరు తట్టుకోవడం తప్పితే దానివల్ల ఏమీ ప్రయోజనంలేదు. లోగడ 40 మంది కాంగ్రెసు పార్లమెంటు మెంబర్లు ఉన్నారు. 6, 7గురు మంత్రులు ఉండేవారు ఈ రాష్ట్రంనుంచి కేంద్ర ప్రభుత్వంలో. అలా ఉండగనే ధాన్యం ధరకన్నా గోధుమ ధర పెరిగిపోయింది విపరీతంగా. ఈ ఫుడ్ ఫర్ వర్కు ప్రోగ్రాములో మొదట్లో



గోధుమలనే ఇవ్వాలని పెట్టారు. లేకపోతే లోగడ కన్న ఇప్పుడు క్వాంటిటీ పెంచి ఏమైనా పనులు చేయించి ఆ పనులు చేసిన వారికి మీరు డబ్బు యివ్వకపోతే గోధుమలు ఇవ్వండి అని చెప్పాము. బియ్యాన్ని ఫుడ్ ఫర్ వర్కు ప్రోగ్రాములో ఇవ్వండి అని మేము అడగబోతున్నాము. కాని నేను మనవి చేస్తున్నాను. మేము అడగ గలుగుతున్నాము. మీరు మీ నాయకురాలు అధికారంలో ఉండగా కనీసం అడగడానికికూడా వీలు ఉండేదికాదు. మరికొన్ని విషయాలు విశదీకరించవలసి వుంది. ఈ బడ్జెట్టు అందరికి ఉపయోగపడుతుంది అని ఆశించాము. కాని దానికి పూర్తిగా భిన్నంగా వుంది. సభ్యులు చెప్పిన అనేక అభిప్రాయాలు దృష్టిలో పెట్టుకొని అవసరమైన మార్పులు చేసి కేటాయింపులను పెంచి మళ్ళీ చక్కని బడ్జెట్టును రూపొందించి రాష్ట్రాభివృద్ధికి దోహదం చేస్తారని ఆశిస్తూ మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

## వరదలపై చర్చ

1500 రూపాయలకు మించి లోన్ ఇచ్చే అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పినందుకు సంతోషం. లోగడ తుఫాను సమయంలో బ్యాంకులు, కె. సి. సి. బ్యాంకులు ఇచ్చిన ఋణాలు కన్వర్షన్ జరుపుతామని చెప్పారు. దురదృష్టవశాత్తు నా నియోజకవర్గం లోపి కపిలేశ్వరపురం, మేడూరు పిర్కాలలో ఆ కన్వర్షన్ జరుగలేదు. ఇది ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. నష్టపోయిన రైతాంగానికి సహాయం చేసే విషయంలో, సభ్యుల అభిప్రాయాలను తెలిపే విషయంలో ముఖ్యమంత్రిగారికోసం సోమవారంనుండి మేము చూస్తు

న్నాము. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు తిరిగి వ్యవసాయకార్యక్రమాలు చేసుకొనటానికి రైతులకు లోన్స్ ఇస్తామని చెప్పారు కాని సబ్సిడి ఇస్తామని చెప్పలేదు. గత మూడు తుఫానులవల్ల ఈ అప్పుల భారం రైతులపై విపరీతంగా పెరిగింది. రైతులపై సానుభూతి చూపటానికి 250 రూపాయలో, 300 రూపాయలో క్యాష్ సబ్సిడిగా ఇవ్వాలని కోరుతున్నాను.

## వ్యక్తుల ప్రాబల్యం

కొద్దిమంది వ్యక్తుల యొక్క రాజకీయ ప్రాబల్యం కొన్ని లక్షల మంది రైతులకు తీరని అపకారం చేస్తుందని యిటీవల ఈ వరదల మూలంగా జరిగిన నష్టం స్పష్టపరుస్తున్నది. లోగడ సుప్రసిద్ధ యింజనీర్ కె. ఎల్. రావుగారు బుడమేరు రిజర్వాయరు కట్టాలని సూచించినా దానివలన ఒక ఆసామికి కొన్ని వందల ఎకరాలు మునిగిపోతాయనే ఉద్దేశంతో దానిని రద్దుచేసి బుడమేరు డైవర్షన్ ఛానెల్ కట్టడం వలన గన్నవరం, కైకలూరు తాలూకాలలో ఈ రోజు యింత విపరీతంగా నష్టం కలగడానికి కారణం అయింది. ఇంతకుముందు టేబిల్‌మీద ఉంచిన పత్రంలో వివిధ జిల్లాలో దాదాపు లక్ష ఎకరాల పైన మళ్ళీ మొత్తంగా నాట్లు వేయాల్సిన అవసరం ఈ నాడు వున్నది. ముఖ్యమంత్రిగారు మా ప్రతిపక్ష నాయకులతో వెళ్ళిరావడం జరిగింది. ఇక్కడ పెట్టినటువంటి ఈ పత్రంలో 13, 14, తారీఖులలో పడిన వర్షం వల్ల కలిగిన నష్టం గురించే వ్రాశారు. వాస్తవంగా క్రిందట నెల 30 వ తారీఖున. యిటీవల కాలంలో ఎప్పుడూ పడనటువంటి భారీవర్షంవల్ల కలిగిన దాదాపు 40, 50 వేల ఎకరాలలో వరి ఆరోజూనే చచ్చిపోయింది. 13 వ



తారీఖున వెళ్ళినప్పుడు చూశాను. గన్నవరం తాలూకాలో బుడమేరు వరదల వల్ల బుడమేరు రెండు కట్టల లోపల దాని ప్రక్కన ఉన్న భూమిలో వరి పూర్తిగా చచ్చిపోయింది.

## సబ్సిడీ ఇవ్వాలి

దాదాపు మరొక లక్ష ఎకరాలలో పైర్లు పాక్షికంగా దెబ్బతిన్నవి. ఆ భూములలో యిప్పుడు అదనంగా ఎరువు వేయవలసిన అవసరం ఉంది. కృష్ణానది లోపల ఉన్న లంకభూముల్లో కాని ఒడ్డున ఉన్న లంక భూముల్లో కాని విజయవాడ, నందిగామ అప్‌లాండ్ ఏరియాలోని పసుపు, కంద, నువ్వు, పెసర, జొన్న వంటి మెట్ట పైరులు దెబ్బ తిన్నాయి. ఇంతకు ముందుకు మాట్లాడిన పెద్దలు చెప్పారు. ఆ వచ్చిన నష్టానికి 55 కోట్లు ఖర్చు చేసినప్పటకి ఎవరికి ఏమేమి ఇచ్చినప్పటకి, పంట పోగొట్టుకున్న రైతుకు పంట నష్టానికి ఎకరానికి ఏగాణీ కూడా ఇవ్వలేదు. రోడ్లు వేసారు. మరేమో చేశారు కానీ రైతుకు పది వేలు పోయినప్పటికి రు. 10 లు ఇవ్వలేదని మనవిచేస్తున్నాను. ఈ విధంగా నాలుగుసార్లు దెబ్బతిన్న రైతు ఏమికావాలి? గాడిదమీద బరువువేస్తుంటే మోస్తుంది, దానికికూడా మితిఉంటుంది కదా. చివరకు నడుమువిరిగే పరిస్థితి వస్తుంది కదా. ఈ రోజు రైతాంగం పరిస్థితి అదే విధంగా ఉందని చెబుతున్నాను. ఈ దెబ్బనుంచి వారు కోలుకోవాలంటే వడ్లు తీసుకువెళ్ళి చేలల్లో చల్లితే వరిపంట పండుతుందనే దృష్టిలో అధికారులున్నట్లున్నారు. మా మాగాణి ప్రాంతానికి ఆ పద్ధతి ఉపయోగపడదు. నారువేసి నాట్లు వేసినప్పుడే ఉపయోగపడుతుంది తప్ప ఎక్కడైనా

మెట్ట ప్రాంతాలలో వర్షాధారం మీద ఉన్న ప్రాంతాలలో దమ్ముచేసివేస్తే సరిపోతుందేమో కాని అది మా ప్రాంతాలలో విజయవంతంకాదు. రైతాంగాన్ని నాశనం చేయవద్దని చెబుతున్నాను. ఎకరానికి రు. 300 లైనా సబ్సిడి ఇస్తే మరల నారువేసుకుని అదనంగా ఎరువు వేసుకుని ఏమైనా చేయగలుగుతారు. నేను ఈ విషయమై కాల్ ఎటెన్షన్ నోటీసు ఇచ్చాను. ముఖ్యమంత్రిగారు రానందువల్ల వాయిదా వేస్తూ వచ్చారు. నేను స్వయంగా తిరిగి చూచివచ్చిన విషయాలును తెలియచేస్తున్నాను. పాక్షికంగా దెబ్బతిన్న వాటికి కనీసం రు. 150-200 లైనా ఎకరానికి సహాయం చేయాలి. మెట్ట పైరులకు రు. 300 చొప్పున ఇవ్వాలని, స్మాల్, మార్జినల్, పార్మర్స్‌కు సబ్సిడి అన్నారు. మొన్న తుఫాన్ సందర్భంలో కూడా స్మాల్ మార్జినల్ పార్మర్సుకు పాడి గేదెలు కొనుక్కోడానికి సహాయం మొదలయినవి చేసారు. ఐదెకరాలున్న రైతుకు ఏ సహాయం జరుగలేదు. ఐదెకరాలలో పంట పోయినప్పటికి అతనికి సహాయం జరుగలేదు. ఈ విపక్షత పంట నష్టపోయినప్పుడు చేసేసహాయ కార్యక్రమాల విషయంలో చూపిస్తే రైతాంగం హర్షించరు, సహించరని చెపుతున్నాను. అదనపు సహాయం స్మాల్, మార్జినల్ ఫార్మర్స్‌కు చేయండి, కాదనడం లేదు. ఈ రోజున అనేక మురుగు కాలువలు, ఇరిగేషన్ చానెల్స్ గండ్లు పడ్డాయి. వాటిని వెంటనే పూడ్చాలి. తప్పని సరిగా రిజర్వాయరు కట్టినప్పుడే బుడమేరు వల్ల కృష్ణా డెల్టాలో నష్టం అరికట్టడానికి వీలుంటుంది. రైతాంగం వద్ద దాదాపు 30 కోట్లు వసూలు చేసారు. లోగడ డ్రైనేజీ స్కీములు పెట్టినప్పుడు రైతులునుండి ఐదు సంవత్సరాలలో దాదాపు 15 కోట్లు తీసుకొని మిగతాది ప్రభుత్వం భరించి డ్రైనేజీ స్కీములు చేస్తామని అన్నారు. దానిని మరల ఐదు



సంవత్సరాలు పొడిగించారు. అందులో మూడు సంవత్సరాలు కట్టించుకున్నారు. ప్రభుత్వం ఐదు కోట్లుకూడా ఖర్చుచేయలేదు. అసలు ఖర్చు చేయలేదని ఒకరు చెప్పారు. కొంత ఖర్చుచేసి ఉండవచ్చును. కృష్ణా జిల్లాలో గుడివాడ, కైకలూరు తాలూకాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. ఈ మురుగు కాలువలు లోతు త్రవ్వి కట్టలుపెంచి బలపరచవలసిన అవసరం ఉంది. కృష్ణా డెల్టా క్రింద పంటకాలువలు అన్నీ ఎప్పుడో కాటన్ మహాశయుడు 120 సంవత్సరాలు క్రితం త్రవ్వించినవి. వాటి నుండి వేరే మట్టి తీసివేయలేదు. అవి కొన్నిచోట్ల నాలుగు అడుగుల వరకు పూడుకొని పోయాయి. దాళవా రెండు సంవత్సరాలు ఆపువేసి అయినా వాటిలో మట్టితీయించి కట్టలు వేయిస్తే తప్ప సహాయం చేసినట్లు కాదు. మా జిల్లా కలెక్టరు తన శాయశక్తులా కృషిచేస్తున్నారు. కాని రైతాంగంనకు సహాయం అందించాలంటే తగిన కేటాయింపు ఉంటే తప్ప రైతాంగానికి మేలు జరుగదు. మామూలుగా శిబిరాలుపెట్టి ఆహారం ఏర్పాట్లు వైద్య సౌకర్యాలు చేస్తున్నారు. సంతోషం రైతాంగానికి తప్పనిసరిగా సహాయం చేయాలని మనవి చేస్తున్నాను.

---

## చెరకు రైతుల దయనీయస్థితి

---

1977 నవంబరులో దాదాపు 7-8 దశాబ్దాలుగా ఎరుగని ఉప్పెన. తుఫాను రావడం, రైతులు అపారంగా నష్టపోవడం జరిగింది. ప్రత్యేకించి చెరకు రైతులు వుయ్యూరు చక్కెర మిల్లు ఏరియాలోను, చల్లపల్లి చక్కెర మిల్లు ఏరియాలోను చాలా నష్టపోయారు. చెరుకు విరిగిపోయింది. ఎకరానికి 15—20 టన్నులు నష్టమైనది. ఫ్యాక్టరీకి సప్లయి కావలసిన చెరుకు విరిగిపోవడం మూలంగా పూర్తిగా ఒక పాయింటు

రికవరి తగ్గిపోయింది. అంటే చెరుకు రైతులకు ఇచ్చేరేటు టన్నుకు రు. 10 లు తగ్గిపోయింది. అంతకు ముందు సంవత్సరాలలో వరుసగా మూడు తుఫానులు వచ్చి అప్పుడుకూడా అమితమైన నష్టానికి గురి ఐనారు. ఈ విషయాలు దృష్టిలో పెట్టుకొని చక్కెర పరిశ్రమ మంత్రి శ్రీ కె. బి. నరసప్ప డిసెంబరు నెలలో చల్లపల్లి ఫ్యాక్టరీ ఏరియా ఆవరణలో జరిగిన సమావేశంలో చెరుకు రైతు ప్రతినిధులు, ఫ్యాక్టరీ యాజమాన్యం అందరూ ఉండగా రైతులనుంచి వసూలు చేసిన పర్చేజ్ టాక్స్ తిరిగి ఇస్తామని చెప్పారు. ఇందువల్ల రైతులకు వచ్చిన నష్టం పూర్తిగా భర్తీ కాకపోయినప్పటికీ, కనీసం ప్రభుత్వానికి చెరుకు రైతుల యెడల సానుభూతి ఉందని, ఇంత నష్టం కలిగినప్పుడు మేము కూడా చేయగలిగింది చేస్తామనే అభిప్రాయం కలిగించడం కోసం చెప్పడం జరిగింది. దురదృష్టవశాత్తు ఈ రోజు వరకు తిరిగి ఇవ్వడం జరుగలేదు, రైతులు రోజు రోజూ ఎదురు చూస్తున్నారు. క్రొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత గౌరవనీయులైన నరసప్ప గారికి, ముఖ్యమంత్రి గారికి, వ్యవసాయశాఖా మంత్రి గారికి మేమూ మరికొందరు శాసన సభ్యులము, రాష్ట్ర చెరుకు రైతు సంఘంవారు, వుయ్యూరు కె. సి. పి. చెరుకు రైతు సంఘంవారు అనేకసార్లు మనవి చేసుకున్నాము. ఎప్పటికప్పుడు సానుభూతితో తప్పకుండా చేస్తామని చెబుతూ రావడం జరిగింది. రెండు నెలల క్రితం వ్యవసాయ మంత్రి ఎడ్లపాటి వెంకట్రావుగారు, ఒక పత్రికా ప్రకటన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వుయ్యూరు చల్లపల్లి చెరుకు ఫ్యాక్టరీ రైతులకు రు. 10 లు పర్చేజ్ టాక్స్ తిరిగి ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నదని ప్రకటించారు. క్రిందటి దఫా పెనుతుఫాను వచ్చి విపరీతంగా నష్టానికి గురి ఐనప్పటికి రైతుకెవ్వరికి ప్రత్యక్షంగా



సహాయం జరిగింది? ఒక్క రూపాయికూడా లేదు. ఇల్లు పోయిన వారికి రు. 150 లు ఇచ్చారు. మరొకరికి మరొక విధంగా ఇచ్చారు. ప్రత్యక్షంగా పంటపోయినందుకు పదివేల రూపాయిల పంట పోయినప్పటికి రు. 10 లు కూడా రైతుకు పరిహారంగా ఇవ్వలేదు. ఒక ఎకరంలో చెరుకు పండించడానికి కనీసం రు. 3,600 లు అవుతుంది. గత ఐదు సంవత్సరాలలో కనీసం ధరలో ఒక రూపాయికూడా పెంచలేదు. భూమిశిస్తు రెట్టింపు ఐనది. చెరుకు వేసినందుకు అదనపు నీటితీరువ నాలుగు రెట్లు పెరిగింది. ఎరువుల ధరలు పెంచారు. కరెంటు రేటు పెరిగింది. నీటి తీరువ పెరిగింది. సెస్సులు పెరిగాయి. ఈవిధంగా ఎకరానికి ఈ రోజున రు. 4000 లు వ్యవసాయ ఖర్చులు అవుతుంటే, కనీసం చెరకు ధర మారలేదు. ఫలితంగా రైతులు చాలామంది అప్పులు తీసుకున్న బ్యాంకులలో బకాయిలు పడడం, వారు వేలాలు వేయడం జరుగుతోంది. చెరుకు మంత్రిగారు ఒక సందర్భంలో దక్షిణాది చెరుకు రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కొవడం కోసం, వివక్షతను తొలగించడానికి అవసరమైతే తాము, ముఖ్యమంత్రిగారు ధర్నా చేస్తామని ప్రకటనలు చేశారు. చాలా సంతోషం. మీ యొక్క ప్రకటనలు మా రిప్రెజెంటేషన్లు వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని డికంట్రోలు చేసింది. కేంద్రప్రభుత్వం. లోగడ కూడా నరసప్పగారే మంత్రిగా ఉన్నారు. ఈరోజున కూడా వారే చక్కెర మంత్రిగాఉన్నారు. నిరుడు నవంబరులో నష్టంజరిగితే ఇప్పుడు ఆగస్టుదాటిందికదా, ఎప్పుడుఇవ్వదలచుకున్నారు? స్పష్టంగా చెప్పండి. ఈ రెండు ఫ్యాక్టరీ ఏరియాలలోని రైతులకు దయచేసి పర్చేజ్ టాక్స్ రిఫండ్ అందజేయాలని కోరుతున్నాను. అట్లా చేయని పక్షంలో రైతులు తీవ్ర అసంతృప్తికి గురి అవుతారు. ఒక

ఆశ కల్పించి మొండి చెయ్యి చూపిస్తే తీవ్రమైన పరిణామాలు రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కోవలసి ఉంటుందని మంత్రిగారి మనస్సులో వుంది. ఒకసారి కలసినపుడు ఫైలు చూపించారు. అది జరిగి నెలా పదిహేను రోజులైనది. త్వరగా వారికి కొనుగోలు పన్ను ముదరా ఇప్పించాలని కోరుతున్నాను.

---

## రోడ్డు రవాణా సంస్థ

---

మన రాష్ట్రములో బస్సులు జాతీయం అయిపోయి 16,17 ఏండ్లు అయిపోయినా నేటికి టైము టేబులు వేసుకోలేని స్థితిలో ఆర్. టి సి. వుందంటే ప్రయాణీకుల సౌకర్యాల గురించి యీ సంస్థ ఎంతవరకు పట్టించుకొంటున్నదన్న ప్రశ్నార్థకం. చిన్నచిన్న ఊర్లలోనే అనికాదు అతి ముఖ్యమైన సెంటర్సులో, రోజుకు దాదాపు 120 బస్సులు టచ్ చేసే సెంటరులో కూడ బస్సు ఏ టైముకు వస్తుందో తెలియదు. చంటి పిల్లలను వేసుకొని ఆడవారు, ముసలివారు ఎండలో ఉండవలసి వస్తున్నది. వర్షంలో తడవవలసి వస్తున్నది. ప్రత్యేకించి మా ఉయ్యూరు, కంకిపాడు, పామర్రులలో ప్రయాణీకుల బాధలు ఇంతా అంతా కాదు. లోగడ ప్రయివేటు బస్‌లను తొలగించి జాతీయం చేసి గవర్నమెంటు బస్‌లను వేసినది ఎందుకు? ప్రయాణీకుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొనడానికే కదా? ఈ విషయాన్ని ప్రభుత్వంవారు గుర్తుంచుకోవాలి; నేను చెప్పిన సెంటర్సులో రోజుకు రెండు, మూడువేలమంది ప్రయాణీకులు ఎక్కుతారు. అచ్చట ఆడవారికి మరుగదొడ్ల సదుపాయం కూడా లేదని చెప్పడానికి నేనెంతో విచారిస్తున్నాను. ఆర్. టి. సి. అధి



కారులు చాలా విచిత్రమైన మనుష్యులు. స్థలములేనిచోట 5 ఎకరాల స్థలం ఇస్తే 25 లక్షల రూపాయలు ఖర్చు పెడతాము అంటారు. స్థలము ఉన్నటువంటి తిరువూరులాంటి ప్రాంతాలలో బస్‌స్టాండు కట్టరు. ఎందుకు కట్టడం లేదంటే అది చాలదు అంటారు. వుయ్యూరులో ఆర్. అండ్ బి. బంగ్లా వుంది. దానిలో పెట్టమంటే అది చాలదు అంటున్నారు. వేరే 5 ఎకరాల స్థలం కావాలని అంటున్నారు. ఈ విధంగా 15 సంవత్సరాలనుంచి ఆలస్యం జరుగుతున్నది. ఈలోగా వారు కోర్టుకు పోవచ్చు. క్రిందటిసారి ఆర్. అండ్ బి. మినిష్టరుగారు శ్రీ సి.హెచ్. వెంకట్రావుగారు ఉండగా అందులో పెడతామని చెప్పారు. కరస్పాన్‌డెన్సు జరిగింది. కాని పని కాలేదు. ప్రయాణీకుల యొక్క సౌకర్యాల ఎడల ఆర్. టి. సి. సంస్థకు ఎంతమాత్రం లక్ష్యం లేదని మనవి చేస్తున్నాను. బస్‌లకు ఈనాడు విపరీతమైన రద్దీ ఉంది. ఇదివరకు దాదాపు 4, 5 మైళ్ళు అనేకమంది నడిచి వెళ్ళేవారు. ఈనాడు నడిచి వెళ్ళేవారు ఎవరూ కనిపించరు.

కంకిపాడు ప్రాంతంనుంచి కోనేరు రంగారావుగారు ఉండటంవల్ల ఆయన రిప్రజెంటేషనుతో కంకిపాడులో ఒక చెరువు పూడ్చి, అందులో షెల్టరు కట్టమని వచ్చింది. మా ఉయ్యూరులో పెట్టమంటే ఆర్. టి. సి. వారు ఏవో కాకమ్మ కబుర్లు చెబుతున్నారు. తొందరలో బస్ టైం టేబుల్సు తప్పని సరిగా ఏర్పాటు చేయాలి. ఏ రూటులోని బస్‌లు ఎప్పుడు వచ్చేది. బయలుదేరి వెళ్ళేది బోర్డుమీద వ్రాయించాలి. అది ప్రతిచోట పెట్టించాలి. లోగడ పెట్టిన బోర్డులు పోయినవి. ఈ రోజున అవి ఎక్కడ కనిపించటంలేదు. వెంటనే ప్రయాణీకులకు సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, ఆ బస్ టైం టేబుల్సును ఏర్పాటు చేయాలని

కోరుతూ, ఈ అనధికార తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

## పట్టించుకునే నాథుడే లేడు

ఈ బడ్జెట్టు డిమాండు ఎంత బాధ్యతా రహితముగా తయారయింది అంటే ఢిల్లీలో అతిథి గృహానికి కోటి 40 లక్షల రూపాయలు ఇస్తారు. కాని వుయ్యూరు నుంచి తేలప్రోలు రోడ్డుమీద పట్టయ్యకోడు అనేటటువంటి ఒక డ్రయినేజి కెనాల్ మీద వంతెన లేకపోవడం వలన సంవత్సరానికి 7 మాసాలు బస్సు ఆగిపోతూ ఉంటే పట్టించుకునే నాథుడు లేడు. అసలు కమ్యూనికేషన్ బ్లాకు అయిపోతున్నది. ఉయ్యూరునుంచి తేలప్రోలు రోడ్డుమీద ఆ బ్రిడ్జి లేకపోడంవల్ల ట్రాఫిక్ బంద్ అవుతున్నది. దానికి మహా అయితే 5 లక్షలు అయ్యేను అంతే. ఇంత వరకు ఎస్టిమేటువేసి దీనిని కట్టాలి అనే కార్యక్రమం జరగలేదు. రోడ్డుమీద కొన్నిచోట్ల వంతెనలకు రిపేర్సు అని పెట్టారు. అవి కాటన్ హైములో కట్టినది. అయినా వాస్తవంగా వాటిని డిస్టర్బు చేయవలసిన అవసరంలేదు. అవి ఈ ప్రభుత్వం నాలుగు ఏళ్ళనాడు కట్టిన బ్రిడ్జిల కన్నా గట్టిగానే వున్నాయి. శుభ్రంగా పనిచేస్తూ వున్నాయి. అందుచేత పట్టయ్యకోడు అనేటటువంటి డ్రైనుమీద అత్యవసరంగా ఒక బ్రిడ్జి నిర్మించకపోతే ఉయ్యూరు తేలప్రోలు మధ్య బస్సు సౌకర్యం అంతా కూడా డిస్టర్బు అయిపోయింది. దయచేసి మీ అధికారులకు ఈ విషయం తెలియపర్చమని కోరుతున్నాను. మేము దాదాపు 70 లక్షలు షుగర్ కేస్ సెస్సు ఇస్తూ అంటే మా లంకపల్లి - మంటాడ రోడ్డు, అట్లాగే ఉయ్యూరు - ఐలూరు వయా పెనమకూరురోడ్డు ప్రతి గజానికి



ఒక్కొక్క గుంట ఉంటే అక్కడ ఆర్.టి.సి బస్సులు ఎప్పటికప్పుడు రోజూ ఒకటి పాడయిపోవడం, ఆగిపోవడం జరుగుతూ ఉంది. ఎవరూ పట్టించుకోవడంలేదు.

## రైతులు భరించలేరు

70 లక్షల రూపాయలు ఇస్తున్నాము ఒక్క మా ఫ్యాక్టరీ జోన్ నుండి. కానీ దురదృష్టం ఏమంటే ఆ డబ్బును ఇతరత్రా ఖర్చుపెట్టడమో లేక ప్రభుత్వ జనరల్ ఫండ్సులో కలపడమో జరుగుతున్నది. ఈ పరిస్థితి ఎల్లకాలం జరిగితే రైతులు భరించలేరని, అనుభవించలేరని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ట్రాన్సుపోర్టు మంత్రిగారు మమ్మల్ని గౌరవంగా బ్రతికే పరిస్థితి లేకుండా చేశారు. ప్రతి ఊరుకు బస్సు వేస్తామన్నారు. అందరు శాసనసభ్యుల్ని బస్సు సౌకర్యాలు ఏ గ్రామానికి విస్తరింపచేయాలి అని అభిప్రాయాలు అడిగారు. సంతోషంతో మా ఏరియాలో ఫలానా ఫలానా గ్రామానికి బస్సు వేయాలని వ్రాసి పంపించాము. కానీ దురదృష్టం ఏమంటే మేము పంపించిన డి. ఒ. లెటర్సు ఎక్కడ ఉన్నాయో ఏ ఆఫీసులో ఉన్నాయో, ఏ చెత్తబుట్టలోకి వెళ్ళిపోయాయో మాకు తెలియదు. అక్టోబరు 2 గాంధీ జయంతి సందర్భంగా ఈ బస్సులు ప్రారంభం చేస్తామంటున్నారు. మేము రిప్రజెంటు చేసిన రూట్ల విషయం ఏమైంది ఇంతవరకు తెలియలేదు. మా ఉయ్యూరులో రోజూ 300 బస్సులు నడుస్తాయి. 3000 మంది ప్యాసింజర్లు వెళతారు. 20 సంవత్సరాల క్రితం, బస్సులు జాతీయం చేసిన కొత్తలో తీసుకున్న

రూట్ మాది. కానీ అక్కడ ఆడవాళ్ళు గానీ మొగవాళ్ళు గానీ నించోడానికి షెల్టర్ లేదు. బస్సు స్టాండుకోసం అడిగితే 5 ఎకరాల స్థలం కావాలంటారు. స్థలం ఉన్నచోట బస్సుస్టాండు కట్టరు. తిరువూరులో నెల రోజులు నిరాహారదీక్ష చేసి గల్లంతు చేస్తేగాని ఒక హామీ ఇవ్వలేదు. చాలా విచిత్రమైన పరిస్థితి ఈ ఆర్. టి. సి. లో ఉంది. లోగడ చనుమోలు వెంకటరావుగారు ఆర్ అండ్ బి మంత్రిగా ఉండగా ఉయ్యూరులో ఉన్న ఆర్ అండ్ బి ఇన్‌స్పెక్షన్ బంగళాను బస్సుడిపోగా కన్వర్టు చేస్తామని చెప్పారు. ప్రజలు అంతా కూడా 20 ఏళ్ళకు అయినా బస్సుస్టాండు ఏర్పడబోతున్నదని సంతోషించారు. అప్పట్లో ఆర్.టి.సి. వారు ఆర్ అండ్ బి వాళ్ళను అడగడం జరిగింది. ఇప్పుడు అడిగితే అది ఎకరం స్థలం, చాలదు అంటున్నారు. వాళ్ళ ఇష్టం వచ్చినట్లుగా నిన్న ఒకటి చెపుతున్నారు, ఇవాళ్ళ ఒకటి చెపుతున్నారు, రేపు ఏమి చెపుతారో తెలియదు. ఈ పరిస్థితి ఈ 20 సంవత్సరాలు సహించినా ఇక ముందు ఎంతమాత్రం ప్రజలు సహించరు. దయచేసి ఆర్ అండ్ బి నుంచి ఆ ఇన్‌స్పెక్షన్ బంగళాను తీసుకొని బస్సుస్టాండు చేయండి. ఎదురుగా ఉన్న జిల్లాపరిషత్తు సైట్‌లో రెండు సూట్సుతో బిల్డింగు కడితే ఉద్యోగస్తులకు సరిపోతుంది.

---

# పరిస్థితి అధ్వాన్నమయ్యింది

ఇంతకు ముందు వరద పరిస్థితుల చర్చ జరిగినప్పుడు బుడమేరు మురుగుని, ముంపుని ఎట్లా అరికట్టాలి అనేటటువంటి విషయంపై చాలా సూచనలు చేయడం జరిగింది. తిరిగి వాటిని ఈనాడు ఏకరువు పెట్టి మన కాలాన్ని వృధా చేసుకునే అభిప్రాయంలేదు. కాని రైతాంగం దగ్గరనుంచి ఈ రోజుకు దాదాపుగా ఎకరానికి 150 రూపాయలు వసూలు చేస్తున్నారు ఒక కుంటభూమి ఉన్నటువంటి రైతు దగ్గరనుంచి కూడా 10 రూపాయల చొప్పున గోళ్ళు ఊడగొట్టి వసూలు చేశారు. కాని రైతుకి మనం ఎంతవరకు న్యాయం చేస్తున్నాము. ఒక గ్రామం

నుంచి ప్రతి సంవత్సరము ఇన్ని వేలు రూపాయలు మనం తిసుకుంటు న్నామే, ఆ గ్రామంలో మురుగుపోయే దానికి మనం చేసిన కృషి ఎంత? ప్రభుత్వం సైడుగా మన తోడ్పాటు ఎంత? మనము చేసేది ఎంత అని చెప్పి ఆలోచించి, దయచేసి ఇప్పటికైనా సరైన చర్యలు తీసుకోవలసిందిగా నేను మనవి చేస్తున్నాను. బాధ్యత ప్రభుత్వం తిసుకోకపోతే, ఈ ప్రభుత్వానికి ఎకరానికి 20 రూపాయలు చొప్పున రైతాంగం డ్రయినేజి సెస్సు కట్టవలసిన బాధ్యత రైతాంగం మీద ఉండబోదు అని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. కొన్ని ప్రదేశాలలో అసలు ఈ డ్రయినేజి స్కీములు మొదలు అవ్వకముందు ఉన్న పరిస్థితులకన్నా ఈ డ్రయినేజి స్కీములు మొదలు అయిన తరువాతనే పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా అయింది. ఇందులో ప్రధా నంగా లోటు ఎక్కడ వస్తోంది అంటే డ్రయినేజి కెనాలు విషయంలో దిగువనుంచి ఎగువకు త్రవ్వకురావాలిగాని దిగువనుంచి సొంతం త్రవ్వకు రాకముందే పైనుంచి కొన్ని చోట్ల మధ్యలో కొన్ని చోట్ల మొదలు పెడుతున్నారు. ఆ దగ్గరలో ఉన్నటువంటి రైతులు సర్వ నాశనం అయిపోతున్నారు.

## త్రవ్వకంలో అవకతవకలు

ఉదాహరణకు బెజవాడ దగ్గర ఏనుగులకోడు అనేటటువంటి డ్రయిను వల్లూరుపాలెం గ్రామం దగ్గరనుంచి వెడుతుంది. రెండు ప్రధాన మైన కాలువలకు మధ్య 15 వేల ఎకరాల విస్తీర్ణంనుంచి ఇది ఒకటే డ్రయినేజి కెనాలు, ఇది వల్లూరుపాలెం దగ్గర బందరుకాలువకు ప్రక్కగా



వెడుతుంది. త్రవ్వవలసిన ప్రమాణంలో త్రవ్వకపోవడం మూలాన జరిగినటువంటి అవకతవకల మూలాన ఒక్క ప్రాంతంలో 2 వేల ఎకరాల పంట సర్వనాశనము అయిపోయింది. మళ్ళీ మొత్తం ఊడ్పు ఊడ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. అట్లాగే కనకవల్లి డ్రయిను అని ఒకటి ఉంది. మా నియోజకవర్గంలో ఇది మొత్తంబారు 14.6 కిలో మీటర్లు. కాని లోగడ గవర్నమెంటు అధికార్లు ఎట్లా లెక్క వేశారో 13.6 కిలోమీటర్లు అని లెక్క వేశారు. అది స్టేటు డ్రయినేజి బోర్డులో 13.6 అని పాస్ అయింది. అంతవరకే త్రవ్వారు. ఆ 13.6 పూ రి చేసి ఇప్పటికి మూడేళ్ళో నాలుగేళ్లో అయింది. కాని వాస్తవంగా అది 14.7 కిలోమీటర్లు ఉంది. ఒక కిలోమీటరు మధ్యలో అసలు వదిలి వేశారు. లోగడ స్టేటు డ్రయినేజి బోర్డులోగాని ఇక్కడ డిస్ట్రిక్టు డ్రయినేజి బోర్డులోగాని, ఈ ఒక్క కిలోమీటరు మనం త్రవ్వక పోవ డం మూలాన ఇక్కడ దిగువన త్రవ్విందిగాని దానికి ఎగువను త్రవ్విందిగాని పనికిరాకుండా పోతుందని, ఈ ఒక్క కిలోమీటరు దూరం మనం తొందరగా త్రవ్వాలి అనే ఆలోచన చేయాలి. అది ఇప్పటికైనా వెంటనే పూర్తిచేయమని ప్రార్థిస్తున్నాను. కొన్నివేలఎకర ములు నాశనము అయింది. లోగడ తుఫాను వచ్చినప్పుడు కొన్ని సందర్భాలలో 5 బస్తాలు తెచ్చుకున్న వాళ్ళము కొన్నిచోట్ల 12 బస్తాలు తెచ్చుకున్నవాళ్ళము ఉన్నాము. మెరక పొలాలలో అయితే 18 బస్తాలు తెచ్చుకున్న సందర్భాలున్నాయి. కాని ఈ రోజున అసలు పైరు చచ్చి పోయింది. మొత్తం సారవా పంట అంతా చచ్చిపోయింది. అక్కడ మొక్కలేదు.

## ప్రభుత్వం ఆలోచించాలి

అంత ప్రమాదకరమైన పరిస్థితి ఉంటే దీనిని రైతులు ఈ రోజున మొత్తంగా నెత్తిమీద తుండువేసుకొని వల వలా ఏడ్చుతూ ఉంటే దానికి బాధ్యత మనది కాదా అని ఈ ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలి. ఆ కనకవల్లి డ్రయినుకి ఎడమ ప్రక్కన గట్టు లేకపోవడం మూలాన మొన్న 15 వందల ఎకరాలు ఒక్క మా నియోజక వర్గంలో నాశనము అయిపోయింది. ఒక రెండు గజాలు, మూడు గజాలు ఎత్తు కాస్త వెడల్పు వేసి బలపరిస్తే ఈ ప్రమాదం జరిగేది కాదు. కాని అది జరగలేదు. రెండవది ఏమిటంటే పంట కాలువల విషయంలో మా బెజవాడ దగ్గర ఉన్నటువంటి హెడ్ స్లూయిస్ మొట్టమొదటలో $4\frac{1}{2}$, 5 లక్షల ఎకరాలకే ఉద్దేశించే ఆ హెడ్ స్లూయిస్ ఏర్పాటు చేయబడింది. కాని ఈ రోజున 9 లక్షల ఎకరాలకు ఆయకట్టు పెరిగిపోయింది. కాని హెడ్‌స్లూయిజ్ మాత్రం మార్చరు. పై పెచ్చు ఆ రోజుకి ఈ వేళకు దాదాపుగా బెజవాడలో హెడ్‌స్లూయిస్‌కి ఒక రెండు మూడు మైళ్ళ దూరము వరకు కూడా 6 అడుగులనుంచి 5 అడుగులు, 4 అడుగులు అట్లా పూడిపోయింది. ఇంతవరకు ఆ పూడిక తీద్దామనే ఆలోచనలేదు. అసలు ప్రభుత్వం వేసవి కాలంలో త్రవ్వి ఒడ్డున పోస్తే వర్షాకాలంలో అది కొనుక్కుపెడతారు. ఈ ప్రభుత్వానికి పెద్ద ఖర్చుకూడా అవ్వదు. రైతాంగం యొక్క సమస్యలపట్ల ఇంత బాధ్యతా రహితంగా, నిర్లిప్తంగా ప్రవర్తించడం బాగా లేదు. లోగడ అట్లా చేశారు. కాని ఇప్పటికైనా మీరైనా పద్ధతి మార్చుకోవాలి.



## తప్పుడు విధానం

మా జిల్లాలో దురదృష్ట కరమైన విషయం ఏమిటంటే దిగువ నుండి సాగు అని చెప్పి ఒక కొత్త సిస్టమ్ 5 ఏండ్లనుంచి పెట్టుకు వచ్చారు. రైతు ప్రతినిధిగా మేము చెప్పాము. అటు ప్రక్కన కూర్చున్న మా జిల్లా పరిషత్తు ఎక్స్-చైర్మన్ కోటేశ్వరరావుగారు చెప్పారు. అందరము చెప్పాము. కాని మరి వారు పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అని తప్పితే మనం ఈ క్రొత్త పద్ధతి ప్రవేశపెట్టాము. దీని వల్ల రైతులకు ఉపయోగపడుతోందా అనేది లేదు. ఒక వైపున ఏమో మనం పొటన్‌షియల్ క్రియేటు చేసుకున్నా దాన్ని ఉపయోగించుకోలేని దౌర్భాగ్యం అయిన స్థితిలో ఉంటే అక్కడ అన్నీ ఉన్నచోట తీసుకు వెళ్ళి సముద్రంలో వదిలిపెడుతున్నారు. ఈ సంవత్సరం ఖరీప్ ప్రోగ్రాములో మా డిస్ట్రిక్టు కలెక్టరు కూడా ఈ స్కీము ఫెయిల్యూర్ అని అన్నారు. దీనివలన ఆశించినటువంటి ఫలితాలు ఎంతమాత్రం సమకూడడం లేదు. దిగువన ఎక్కడ ఊడ్పు ఊడ్వాలని ఉద్దేశంలో ఉన్నారో అక్కడ నారు పోసుకునే వనరులు లేవు. పైన అన్ని వనరులు ఉండి నారుపోసుకొని భూమి దుక్కిదున్నుకొనడానికి ఏమో వీళ్ళు నీళ్ళు ఇవ్వడంలేదు. ఇది ఆయన చెప్పాడు. క్లియర్‌గా ఆయన ఫెక్టు ఎడ్మిట్ చేశారు. దయచేసి వచ్చే ఖరీఫ్ సీజనునుంచి అయినా మీరు ఈ టెయిల్ ఎండునుంచి ఇర్రిగేషన్ అనే పోలసీ మార్పు చేయమని మనవి చేస్తున్నాను. తరువాత, జమీందారీలు పోయాయి. కాని ఈ రోజుకీ కూడా జమీందారీ కాలువ అనే రికార్డులో ఉంది. అది రిపేరు చేయాలి అని

అడిగితే అది జమీందారీ కాలువ, ప్రభుత్వ కాలువ కాదు అంటారు ఇది చాల చిత్రమైన పరిస్థితి. ప్రభుత్వ కాలువగా మార్చాలని చెప్పి సూప రెంటెండింగు ఇంజనీరు ఆఫీసునుంచి ఇప్పుడు చీఫ్ ఇంజనీరు ఆఫీసుకు నాలుగు సంవత్సరాల నాడే వచ్చినా మరి అది ఏమి దురదృష్టమో దాన్నింతవరకు కేటగరైజేషన్ మార్చలేదు. దాని కేటగరైజేషన్ మార్చాలి.

## చెరుకుకు టన్ను 1కి రు. 125/-లు యివ్వాలి.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, మన రాష్ట్రములో చెరుకు రైతుల పరిస్థితి గురించి పట్టించుకునే నాధుడు కాని, బాధ్యత కల్గిన ప్రభుత్వం కాని లేదనే అభిప్రాయం చెరుకు రైతులకు కల్గడం తప్పుకాదని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గత 4,5 సంవత్సరాలుగా భూమి శిస్తును రెట్టింపు చేశారు. చెరకు వేస్తే నీటి తీరువా 4 రెట్లు పెరిగింది. డీజిల్ ఆయిల్ ధర పెరిగింది. దాని మూలంగా రైతు చెరుకు సరఫరా చేసేందుకయ్యే ఖర్చు పెరుగుతుంది. వ్యవసాయ పనులకు ఖర్చు పెరిగింది. కూలీల భత్యాలు పెరిగాయి. 8.5 రికవరీ దగ్గర రు. 85/-ల రేటు వున్నదానిని పెంచాలనే అభ్యర్దన దేశము మొత్తము మీద చెరుకు రైతుల సంఘాల తరపున ఎప్పటినుంచో చేస్తూ రావడం జరిగింది. లోగత అధికారములో వున్న ప్రభుత్వం రైతుల గోడును పెడచెవినపెట్టి ఒక్క రూపాయికూడా పెంచకుండా వున్నది. అప్పటిలో దేశము మొత్తముమీద ద్వంద్వ విధానము పెట్టి ఈ రాష్ట్రములో లెవీ పంచధార ధర రు. 140/-లు యిచ్చి, బీహారు, ఉత్తరప్రదేశ్‌లలో రు. 380/-లు యిచ్చి ఇక్కడున్న చెరుకు రైతుకు చాలా చెరుపు చేసినది. ఇప్పుడున్న కేంద్రప్రభుత్వం దేశములో పంచదార తగినంత వుందని, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కంట్రోల్‌ని ఎత్తి వేశారు. ఉత్తరాది రాష్ట్రాల మధ్యవున్న వివక్షతను తొలగించారు. చెరుకు కనీస ధర 8.5 రికవరీ దగ్గర రు. 85/-ల నుంచి రు. 110/-లకు పెంచారు. అయితే మన రాష్ట్రములో గత సంవత్సరాలలో ప్రకృతి వైపరీత్యాలు రావడము, రికవరి పోర్షన్ బాగాలేక 103, 105, 110 రూపాయలు వస్తున్నాయి. అదే సమయంలో ఉత్తరాద రాష్ట్రాలు పంజాబు, హర్యానా, బీహారు రాష్ట్రాలలో అక్కడున్న రాష్ట్ర ప్రభుత్వాలు చెరుకు రైతుల కోర్కెలను దృష్టిలో పెట్టుకొని రు. 125 లు మద్దతు ధర ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వము నిర్ణయించిన కనీసధర రికవరీగా వచ్చేది ఈ రెండింటిని కలిపి రు. 125 ల నుంచి తీసివేస్తే ఏదైతే యివ్వవలసి వస్తుందో అది ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చెరుకు రైతులకు యిచ్చే బాధ్యతను ఆ ప్రభుత్వాలు తీసుకొన్నాయి. చేస్తున్నాయి. ఉత్తర ప్రదేశ్‌లో పశ్చిమ భాగములో రు. 125 లు. ఈస్టరన్ భాగములో రు. 135 లు. నిర్ణయించారు. 8 కోట్లు ఖర్చు పెట్టబోతున్నారు. మన రాష్ట్రములో చెరుకు సీజన్ నవంబరు 15న ప్రారంభమై రెండు నెలలైనది. సీజను మధ్యలో వున్నాము. చెరుకు రైతులు ఎంతో శ్రమకు, ఖర్చుకు లోనయి పండించిన పంటకు ఎంత మద్దతు ధర వస్తుంది.? కనీస రేటు మాత్రమే ప్రాప్తా? లేక ఇతర రాష్ట్రాలలో వున్న రు. 125 లు వచ్చే పరిస్థితి వుందా లేదా అనేది ఇవాల్టికి తేలని పరిస్థితి వుంది. మా వుయ్యూరు ఫ్యాక్టరీలో రు. 103 లు యిస్తున్నారు. కొన్ని ఫ్యాక్టరీలలో రు. 100 లు కూడా

యివ్వడంలేదు. దీన్ని గురించి మన రాష్ట్రప్రభుత్వం ఇంతవరకు ఆలోచించినదా లేదా తెలియదు. మద్దతు ధర నిర్ణయించారో లేదో తెలియదు. కనుక వెంటనే మన రాష్ట్రములో కూడ పంజాబు, హర్యానా, బీహారు రాష్ట్రాలతో మాదిరి రు. 125 లు. నిర్ణయించి. చెల్లిస్తామని చెప్పి రైతులను ఆదుకోవాలసి మనవిచేస్తున్నాను.

కేంద్రప్రభుత్వం వంద రూపాయలు నిర్ణయించింది. అంతకు మించి ఇవ్వకూడదని కేంద్రం ఉత్తర్వు ఇచ్చినట్లుగా మంత్రిగారు తెలిపారు. డిసెంబర్ 20వ తేదీన హరియానా, యు. పి. రాష్ట్రాలు మినిమం సపోర్టింగ్‌ప్రైస్ 125 రూపాయలు ఇస్తామన్నారని ఆ విధంగా ప్రెస్‌లో వార్త వచ్చినది. ఎక్కువ ఇవ్వదలచుకుంటే ఇవ్వవద్దు అని చెప్పే అధికారం కేంద్రానికి లేదు. మంత్రిగారు ఈ విషయం క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. 13 ఫిబ్రవరి, 1979

## ప్రభుత్వం ఎందుకు నడిపించగూడదు?

గవర్నమెంట్ లెక్కలలో 3,500 హెక్టార్స్‌లో షుగర్ కేన్ వున్నది. రెండు లక్షలటన్నుల చెరుకు ఉత్పత్తి అవుతుంది. చెరుకు సంఘం అధ్యక్షుడు, శాసన సభ్యుడు కె. పి. కూర్మినాయుడు ఆమరణ నిరహార దీక్ష చేస్తే అప్పుడున్నటువంటి ప్రభుత్వం రెండూ తీసుకుంటాము అని టెలిగ్రాం పంపించి దీక్ష విరమింపజేశారు. ఇప్పుడు రైతుల దగ్గర రెండు లక్షల టన్నుల చెరుకు ఉన్నది. ఈ సంవత్సరం నవంబరు నెలలో కృషి చేయాలి. సీజన్ మొదలుకావాలి. మంత్రిగారు



చేస్తాము, పరిశీలనలో ఉన్నది అని చాలా తియ్యగా చక్కగా చెప్పుకుంటూ వెడుతున్నారుగాని కాంక్రీట్‌గా 18 ఎఫ్. బి., ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ క్రింద మీరు దానిని తీసుకొని ఎందుకు ఆపరేట్ చేయకూడదు? బ్యాంక్‌వారు కూడ గవర్నమెంట్ రిసీవర్ ముందుకువచ్చి నడుపుతాము అనేటట్లయితే మా అప్పు తరువాత తీసుకుంటాము అని అంటున్నారు. ఆళ్వార్‌దాస్‌గారు చెప్పారు. కార్మికులు ముందుకు వస్తున్నారు. రైతులు ముందుకు వస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో కమిట్ అయిన దానిని చేయకపోతే తతిమా ఫ్యాక్టరీలన్నీ తీసుకుంటాము అంటే చాల అన్యాయం.

## జరిగిందేమీ లేదు

మా మూడు జిల్లాల్లో 2 లక్షల ఎకరాలు టు బీ డీ-ట్రాన్స్‌ప్లాంటెడ్ కండిషనులో ఉన్నాయని మంత్రిగారే ఒప్పుకున్నారు. మరి ఒక్కొక్కరు 350, 400 రూపాయలు ఖర్చు పెట్టుకొని తరువాత అవి పూర్తిగా తప్పిపోయి డీ-ట్రాన్స్‌ప్లాంటేషన్ స్థితిలో ఉంటే మేము కేవలము నామమాత్రంగా 250 రూపాయలు ఆర్థిక సహాయం వారికి సబ్సిడిగా, గ్రాంటుగా ఇవ్వమనిచెప్పి మేము అడిగితే దానిమీద మంత్రిగారు ఏమీ చెప్పలేదు. చెప్పమని కోరుతున్నాను. తరువాత, నేను లోగడ మనవి చేశాను. మూడునెలల నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉయ్యూరు, చల్లపల్లి రెండు షుగర్ ఫ్యాక్టరీలలో ఉండే చెరుకు రైతులకు 10 రూపాయలు పంఫిణీ టాక్సు తిరిగి ఇస్తామని చెప్పి, ఇవ్వబోతున్నామని కూడా

వారు చెప్పారు. మరి దీని విషయం గురించి లోగడ మనవిచేశాను. మంత్రివర్గం నిర్ణయం జరిగింది ఇవ్వబోతున్నాము అని వారు చెప్పారు. నిన్నకూడా షుగర్ మంత్రిగారికి చెప్పాము. అగ్రికల్చర్ మినిష్టరు గారికి చెప్పాము. ముఖ్య మంత్రిగారికి కూడా మనవి చేసుకున్నాము. Nothihg happened so far.

## హామీ ఇవ్వండి

తరువాత నాటు పొగాకు విషయంలో ఎక్కడో కర్నూలులో ఓపెన్ చేశాము అన్నారు. వారి దృష్టిలో కూడా ఉంది. చింతలపూడి తాలూకాలో నాటుపొగాకు ఉంది. మా నందిగామ తాలూకాలో ఉంది. నూజివీడు తాలూకాలో ఉంది. కాని ఇక్కడ పంపిణీ సెంటర్స్ పెట్ట లేదు. అది పనికిరాకుండా పోయే పరిస్థితి ఉంది. కాబట్టి మీకు అన్న ట్టుగా ఒక వారము రోజుల్లో ఈ మూడు సెంటర్స్‌లో కూడా పంపిణీ సెంటర్స్ ఓపెన్‌చేసి వెంటనే కొనే విధంగా మీకు హామీ ఇవ్వండి. మేము పైన అడిగిన వాటికి కూడా సమాధానం ఇవ్వండి.

## నిధులు మురిగిపోతున్నాయి

మొన్న సైక్లోన్ తరువాత 2 కోట్లు గ్రాంటు వచ్చింది కేంద్ర ప్రభుత్వం నుంచి స్మాల్ ఫార్మర్సుకు పాడిగేదెలు కొనుక్కోడానికి సహాయం చేయమని. ఆ ఫండ్సు లాప్సు అయిపోతున్నాయి. మా



ఉయ్యూరు పంచాయితీసమితి, కంకిపాడు పంచాయితీ సమితిని కూడా దానిలో చేర్చమని కోరతాము. దానిగురించి మంత్రిగారిని సమాధానం చెప్పమని కోరుతున్నాను. The whole service and future expansion of the Dairy Development Corpn., and its activities depend upon the quantum of milk you procure from the producers.

కాబట్టి, భవిష్యత్తులో – సెంట్రల్ గవర్నమెంటు 480 కోట్లు ప్రోగ్రాం అంటున్నారు. మన రాష్ట్రానికి ఎక్కువ తెచ్చుకోవాలి అంటున్నారు. తెచ్చుకున్నప్పటికి, యిప్పుడువున్న ప్లాంట్స్ ఫుల్లెస్ట్ కెపాసిటికి వినియోగించాలంటే రైతులనుంచి ఎక్కువగా పాలు ఆకర్షిం చేట్లుగా వుండాలి. ఇప్పుడు వున్న ప్రైస్‌రెమ్యూనరేషన్ కాదని స్పష్టంగా తెలిసినప్పుడు మీరు సబ్సిడి యిచ్చిగాని, యింకొక పద్ధతిగా గాని, కనీసం 25 పైసలైనా పెంచకపోతే పాలు ఎల్లా వస్తాయి ? మీరు పరిస్థితి అర్థం చేసుకోవాలి.

— 14, సెప్టెంబరు, 1979

............

# పంచాయితీ బిల్లుపై చర్చ

ఎన్నో రోజులనుంచి ఎదురు చూసిన ఈ పంచాయితీ బిల్లు ఈ రోజు మన ముందుకు తెచ్చారు. మొదట్లో మంత్రిగారు వివరిస్తూ ఇది చాలా విప్లవాత్మకమైన బిల్లు అని చెప్పారు. కానీ ఈ బిల్లులో విప్లవాత్మకమైన మార్పులు ఏమీ లేవని చెప్పడానికి విచారిస్తున్నాను. ఒక వైపున పంచాయితీ ఎన్నికల సందర్భంలో కొంతమంది పెద్ద పెద్ద లక్షాధికారులు ఈ రాజకీయ ఎన్నికలలో లక్షలు ఖర్చుపెట్టి, తిరిగి లక్షలు సంపాదించుకోగలిగారు. ఈ మహానుభావులు లోగడ ఎట్లా చేశారో, దానిని అరికట్టడంకోసం ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికలు పెట్ట



మన్నారు. కాని ఈ రోజున మీరు తెచ్చిన ఈ జిల్లాపరిషత్తు చట్టంలో కొందరు లక్షలు ఖర్చుపెట్టి జిల్లాపరిషత్తు చైర్మన్ అయి తిరిగి లక్షలు సంపాదించడానికి అవకాశం ఉంచారా? తీసివేశారా ? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

## అధికార దుర్వినియోగం కాదా?

ఒక వైపు ప్రత్యక్ష ఎన్నికలు కావాలి అనుకొని సమితి అధ్యక్షుడికి ప్రత్యక్ష ఎన్నికలు పెట్టుకొని, జిల్లాపరిషత్తు అధ్యక్షుడికి మాత్రం పరోక్ష ఎన్నిక పెట్టటం అంటే ఈ రోజున మీరు 200 మంది శాసన సభ్యులు లేక 15,20 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నారని చెప్పి జిల్లాపరిషత్తులు హస్తగతం చేయడంకోసం అధికారం దుర్వినియోగం చేయడంకాదా? అని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. జిల్లా పరిషత్తు అధ్యక్షునికి కూడ అదేరోజున ప్రత్యక్ష ఎన్నికలు పెట్టేటట్లుగా ఈ చట్టంలో మార్పు తీసుకువచ్చి అప్పుడు శాసనసభ ఆమోదం పొంద వలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు మేము ప్రజాప్రతినిధులుగా, శాసనసభ్యులుగా ఈ సభలో ఉంటూ మన ప్రభుత్వంయొక్క కార్య కలాపాలు, ప్రభుత్వ విధానాలపై ఇక్కడ జరిగే చర్చలలో పాల్గొంటూ మా ప్రాంతాలలోని సమస్యలను ఇక్కడ రాష్ట్ర మంత్రివర్గ దృష్టికి తెచ్చి వీలైనంతవరకు వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించడం కోసం మమ్మల్ని ప్రజలు ఎన్నుకొని ఇక్కడికి పంపించడం జరిగింది. ఈనాడు గ్రామాలలో పంచాయితీ సర్పంచ్‌కి ప్రత్యక్ష ఎన్నికపెట్టి

గ్రామంలో ఉన్నటువంటి యావన్మంది కూడా అతను సమర్థుడని అభిమానించి ఎన్నుకొన్నటువంటి వ్యక్తికి పంచాయితీ సమితిలో అసలే భాగస్వామ్యం లేకుండా, అతనికి అందులో ప్రవేశం లేకుండా ఎందుకు చేస్తున్నారో అర్థం కావడంలేదు. ఆ పంచాయితీ సర్‌పంచ్ పదవిని మీరు అవహేళన చేయడం అవుతున్నది. ఆ ప్రజల విశ్వాసంతో ఎన్నుకున్న వ్యక్తి, ఆ పంచాయితీ సమితిలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామిఅయి, అ పంచాతీయిలో జరిగే విషయాల గురించి సమితిలో చెప్పుకునే అవకాశం ఉండాలి. ఎందుకంటే సమితిలోనే కదా ఎలాట్‌మెంట్స్ జరిగేది. జరిగిన కార్యక్రమాల సమీక్ష ఆ సర్‌పంచ్ చెప్పి, ఇంకా కావలసిన వాటి గురించి అడిగేదానికి అవకాశం లేకుండా చేయడం చాలా దురదృష్టకరం. దీనిని ప్రెస్టేజి అనుకోకుండా పంచాయితీ సర్‌పంచ్ కూడా పంచాయితీ సమితిలో సభ్యుడుగా ఉండే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఈ చట్టంలో పంచాయితీ సమితి ప్రెసిడెంటుకు జరిగే ఎన్నిక వేరుగాను, గ్రామ పంచాయితీకి మెంబర్సుకు జరిగే ఎన్నిక వేరే రోజున జరిగేట్లు పెట్టడం అనేది కేవలం దురుద్దేశ్యంతో చేసిందే అని భావిస్తున్నాను. దానివల్ల ప్రభుత్వానికి ఎంత అధిక వ్యయం అవుతుంది? ఈ ఎన్నికల వ్యయం అంతా కూడా ప్రభుత్వమే భరిస్తుందని వివరణలో చెప్పారు. ఒకే రోజున పంచాయితి మెంబర్సుకు పంచాయితీ సర్‌పంచ్‌కు, సమితి ప్రెసిడెంటుకు, జిల్లాపరిషత్తు చైర్మనుకు కూడా ఎన్నికలు పెడితే చాలా తక్కువ వ్యయంతో ఈ ఎన్నికల కార్యక్రమం పూర్తి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అట్లా కాకుండా డీలింక్ చేసినట్లయితే దీని వెనుక రాజకీయ దురుద్దేశ్యం, కుట్ర ఉందని ప్రతిపక్షాలు గానీ, గ్రామాలలో ఉండే ప్రజానీకంగాని భావించవలసిన అవసరం వుంటుంది.



నది. ఇప్పుడున్న కేంద్రప్రభుత్వం దేశములో పంచదార తగినంత వుందని, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కంట్రోల్‌ని ఎత్తివేశారు. ఉత్తరాది రాష్ట్రాల మధ్యవున్న వివక్షతను తొలగించారు. చెరుకు కనీస ధర 8.5 రికవరీ దగ్గర రు. 85/-ల నుంచి రు. 110/-లకు పెంచారు. అయితే మన రాష్ట్రములో గత సంవత్సరాలలో ప్రకృతి వైపరీత్యాలు రావడము, రికవరి పోర్షన్ బాగాలేక 103, 105, 110 రూపాయలు వస్తున్నాయి. అదే సమయంలో ఉత్తరాద రాష్ట్రాలు పంజాబు, హర్యానా, బీహారు రాష్ట్రాలలో అక్కడున్న రాష్ట్ర ప్రభుత్వాలు చెరుకు రైతుల కోర్కెలను దృష్టిలో పెట్టుకొని రు. 125 లు మద్దతు ధర ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వము నిర్ణయించిన కనీసధర రికవరీగా వచ్చేది ఈ రెండింటిని కలిపి రు. 125 ల నుంచి తీసివేస్తే ఏదైతే యివ్వవలసి వస్తుందో అది ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చెరుకు రైతులకు యిచ్చే బాధ్యతను ఆ ప్రభుత్వాలు తీసుకొన్నాయి. చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో పశ్చిమ భాగములో రు. 125 లు. ఈస్టరన్ భాగములో రు. 135 లు. నిర్ణయించారు. 8 కోట్లు ఖర్చు పెట్టబోతున్నారు. మన రాష్ట్రములో చెరుకు సీజన్ నవంబరు 15న ప్రారంభమై రెండు నెలలైనది. సీజను మధ్యలో వున్నాము. చెరుకు రైతులు ఎంతో శ్రమకు, ఖర్చుకు లోనయి పండించిన పంటకు ఎంత మద్దతు ధర వస్తుంది.? కనీస రేటు మాత్రమే ప్రాప్తా? లేక ఇతర రాష్ట్రాలలో వున్న రు. 125 లు వచ్చే పరిస్థితి వుందా లేదా అనేది ఇవాల్టికి తేలని పరిస్థితి వుంది. మా వుయ్యూరు ఫ్యాక్టరీలో రు. 103 లు యిస్తున్నారు. కొన్ని ఫ్యాక్టరీలలో రు. 100 లు కూడా

యివ్వడంలేదు. దీన్ని గురించి మన రాష్ట్రప్రభుత్వం ఇంతవరకు ఆలోచించినదా లేదా తెలియదు. మద్దతు ధర నిర్ణయించారో లేదో తెలియదు. కనుక వెంటనే మన రాష్ట్రములో కూడ పంజాబు, హర్యానా, బీహారు రాష్ట్రాలతో మాదిరి రు. 125 లు. నిర్ణయించి. చెల్లిస్తామని చెప్పి రైతులను ఆదుకోవాలసి మనవిచేస్తున్నాను.

కేంద్రప్రభుత్వం వంద రూపాయలు నిర్ణయించింది. అంతకు మించి ఇవ్వకూడదని కేంద్రం ఉత్తర్వు ఇచ్చినట్లుగా మంత్రిగారు తెలిపారు. డిసెంబర్ 20వ తేదీన హరియానా, యు. పి. రాష్ట్రాలు మినిమం సపోర్టిగ్‌ప్రైస్ 125 రూపాయలు ఇస్తామన్నారని ఆ విధంగా ప్రెస్‌లో వార్త వచ్చినది. ఎక్కువ ఇవ్వదలచుకుంటే ఇవ్వవద్దు అని చెప్పే అధికారం కేంద్రానికి లేదు. మంత్రిగారు ఈ విషయం క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. 13 ఫిబ్రవరి, 1979

## ప్రభుత్వం ఎందుకు నడిపించగూడదు?

గవర్నమెంట్ లెక్కలలో 3,500 హెక్టార్స్‌లో షుగర్ కేన్ వున్నది. రెండు లక్షలటన్నుల చెరుకు ఉత్పత్తి అవుతుంది. చెరుకు సంఘం అధ్యక్షుడు, శాసన సభ్యుడు కె. పి. కూర్మినాయుడు ఆమరణ నిరహార దీక్ష చేస్తే అప్పుడున్నటువంటి ప్రభుత్వం రెండూ తీసుకుంటాము అని టెలిగ్రాం పంపించి దీక్ష విరమింపజేశారు. ఇప్పుడు రైతుల దగ్గర రెండు లక్షల టన్నుల చెరుకు ఉన్నది. ఈ సంవత్సరం నవంబరు నెలలో కృషి చేయాలి. సీజన్ మొదలుకావాలి. మంత్రిగారు



చేస్తాము, పరిశీలనలో ఉన్నది అని చాలా తియ్యగా చక్కగా చెప్పుకుంటూ వెడుతున్నారుగాని కాంక్రీట్‌గా 18 ఎఫ్. బి., ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ క్రింద మీరు దానిని తీసుకొని ఎందుకు ఆపరేట్ చేయకూడదు? బ్యాంక్‌వారు కూడ గవర్నమెంట్ రిసీవర్ ముందుకువచ్చి నడుపుతాము అనేటట్లయితే మా అప్పు తరువాత తీసుకుంటాము అని అంటున్నారు. ఆళ్వార్‌దాస్‌గారు చెప్పారు. కార్మికులు ముందుకు వస్తున్నారు. రైతులు ముందుకు వస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో కమిట్ అయిన దానిని చేయకపోతే తతిమా ఫ్యాక్టరీలన్నీ తీసుకుంటాము అంటే చాల అన్యాయం.

## జరిగిందేమీ లేదు

మా మూడు జిల్లాల్లో 2 లక్షల ఎకరాలు టు బి డీ-ట్రాన్స్‌ప్లాంటెడ్ కండిషనులో ఉన్నాయని మంత్రిగారే ఒప్పుకున్నారు. మరి ఒక్కొక్కరు 350, 400 రూపాయలు ఖర్చు పెట్టుకొని తరువాత అవి పూర్తిగా తప్పిపోయి డీ-ట్రాన్స్‌ప్లాంటేషన్ స్థితిలో ఉంటే మేము కేవలము నామమాత్రంగా 250 రూపాయలు ఆర్థిక సహాయం వారికి సబ్సిడిగా, గ్రాంటుగా ఇవ్వమనిచెప్పి మేము అడిగితే దానిమీద మంత్రిగారు ఏమీ చెప్పలేదు. చెప్పమని కోరుతున్నాను. తరువాత, నేను లోగడ మనవి చేశాను. మూడునెలల నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉయ్యూరు, చల్లపల్లి రెండు షుగర్ ఫ్యాక్టరీలలో ఉండే చెరుకు రైతులకు 10 రూపాయలు పంఫిణీ టాక్సు తిరిగి ఇస్తామని చెప్పి, ఇవ్వబోతున్నామని కూడా

వారు చెప్పారు. మరి దీని విషయం గురించి లోగడ మనవిచేశాను. మంత్రివర్గం నిర్ణయం జరిగింది ఇవ్వబోతున్నాము అని వారు చెప్పారు. నిన్నకూడా షుగర్ మంత్రిగారికి చెప్పాము. అగ్రికల్చర్ మినిష్టరు గారికి చెప్పాము. ముఖ్య మంత్రిగారికి కూడా మనవి చేసుకున్నాము. Nothihg happened so far.

## హామీ ఇవ్వండి

తరువాత నాటు పొగాకు విషయంలో ఎక్కడో కర్నూలులో ఓపెన్ చేశాము అన్నారు. వారి దృష్టిలో కూడా ఉంది. చింతలపూడి తాలూకాలో నాటుపొగాకు ఉంది. మా నందిగామ తాలూకాలో ఉంది. నూజివీడు తాలూకాలో ఉంది. కాని ఇక్కడ పంపిణీ సెంటర్స్ పెట్టలేదు. ఆది పనికిరాకుండా పోయే పరిస్థితి ఉంది. కాబట్టి మీకు అన్నట్టుగా ఒక వారము రోజుల్లో ఈ మూడు సెంటర్స్‌లో కూడా పంపిణీ సెంటర్స్ ఓపెన్‌చేసి వెంటనే కొనే విధంగా మీకు హామీ ఇవ్వండి. మేము పైన అడిగిన వాటికి కూడా సమాధానం ఇవ్వండి.

## నిధులు మురిగిపోతున్నాయి

మొన్న సైక్లోన్ తరువాత 2 కోట్లు గ్రాంటు వచ్చింది కేంద్ర ప్రభుత్వం నుంచి స్మాల్ ఫార్మర్సుకు పాడిగేదెలు కొనుక్కోడానికి సహాయం చేయమని. ఆ ఫండ్సు లాప్సు అయిపోతున్నాయి. మా



ఉయ్యూరు పంచాయితీసమితి, కంకిపాడు పంచాయితీ సమితిని కూడా దానిలో చేర్చమని కోరతాము. దానిగురించి మంత్రిగారిని సమాధానం చెప్పమని కోరుతున్నాను. The whole service and future expansion of the Dairy Development Corpn., and its activities depend upon the quantum of milk you procure from the producers.

కాబట్టి, భవిష్యత్తులో – సెంట్రల్ గవర్నమెంటు 480 కోట్లు ప్రోగ్రాం అంటున్నారు. మన రాష్ట్రానికి ఎక్కువ తెచ్చుకోవాలి అంటున్నారు. తెచ్చుకున్నప్పటికి, యిప్పుడువున్న ప్లాంట్స్ పుల్లెస్ట్ కెపాసిటికి వినియోగించాలంటే రైతులనుంచి ఎక్కువగా పాలు ఆకర్షించేట్లుగా వుండాలి. ఇప్పుడు వున్న ప్రైస్‌రెమ్యూనరేషన్ కాదని స్పష్టంగా తెలిసినప్పుడు మీరు సబ్సిడి యిచ్చిగాని, యింకొక పద్ధతిగా గాని, కనీసం 25 పైసలైనా పెంచకపోతే పాలు ఎల్లా వస్తాయి? మీరు పరిస్థితి అర్ధం చేసుకోవాలి.

— 14, సెప్టెంబరు, 1979

............

# పంచాయతీ బిల్లుపై చర్చ

ఎన్నో రోజులనుంచి ఎదురు చూసిన ఈ పంచాయితీ బిల్లు ఈ రోజు మన ముందుకు తెచ్చారు. మొదట్లో మంత్రిగారు వివరిస్తూ ఇది చాలా విప్లవాత్మకమైన బిల్లు అని చెప్పారు. కానీ ఈ బిల్లులో విప్లవాత్మకమైన మార్పులు ఏమీ లేవని చెప్పడానికి విచారిస్తున్నాను. ఒక వైపున పంచాయితీ ఎన్నికల సందర్భంలో కొంతమంది పెద్ద పెద్ద లక్షాధికారులు ఈ రాజకీయ ఎన్నికలలో లక్షలు ఖర్చుపెట్టి, తిరిగి లక్షలు సంపాదించుకోగలిగారు. ఈ మహానుభావులు లోగడ ఎట్లా చేశారో, దానిని అరికట్టడంకోసం ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికలు పెట్ట



మన్నారు. కాని ఈ రోజున మీరు తెచ్చిన ఈ జిల్లాపరిషత్తు చట్టంలో కొందరు లక్షలు ఖర్చుపెట్టి జిల్లాపరిషత్తు చైర్మన్ అయి తిరిగి లక్షలు సంపాదించడానికి అవకాశం ఉంచారా? తీసివేశారా ? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

## అధికార దుర్వినియోగం కాదా?

ఒక వైపు ప్రత్యక్ష ఎన్నికలు కావాలి అనుకొని సమితి అధ్యక్షుడికి ప్రత్యక్ష ఎన్నికలు పెట్టుకొని, జిల్లాపరిషత్తు అధ్యక్షుడికి మాత్రం పరోక్ష ఎన్నిక పెట్టటం అంటే ఈ రోజున మీరు 200 మంది శాసన సభ్యులు లేక 15,20 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నారని చెప్పి జిల్లాపరిషత్తులు హస్తగతం చేయడంకోసం అధికారం దుర్వినియోగం చేయడంకాదా ? అని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. జిల్లా పరిషత్తు అధ్యక్షునికి కూడ అదేరోజున ప్రత్యక్ష ఎన్నికలు పెట్టేటట్లుగా ఈ చట్టంలో మార్పు తీసుకువచ్చి అప్పుడు శాసనసభ ఆమోదం పొంద పలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు మేము ప్రజాప్రతినిధులుగా, శాసనసభ్యులుగా ఈ సభలో ఉంటూ మన ప్రభుత్వంయొక్క కార్య కలాపాలు, ప్రభుత్వ విధానాలపై ఇక్కడ జరిగే చర్చలలో పాల్గొంటూ మా ప్రాంతాలలోని సమస్యలను ఇక్కడ రాష్ట్ర మంత్రివర్గ దృష్టికి తెచ్చి వీలైనంతవరకు వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించడం కోసం మమ్మల్ని ప్రజలు ఎన్నుకొని ఇక్కడికి పంపించడం జరిగింది. ఈనాడు గ్రామాలలో పంచాయితీ సర్‌పంచ్‌కి ప్రత్యక్ష ఎన్నికపెట్టి

గ్రామంలో ఉన్నటువంటి యావన్మంది కూడా అతను సమర్థుడని అభిమానించి ఎన్నుకొన్నటువంటి వ్యక్తికి పంచాయితీ సమితిలో అసలే భాగస్వామ్యం లేకుండా, అతనికి అందులో ప్రవేశం లేకుండా ఎందుకు చేస్తున్నారో అర్థం కావడంలేదు. ఆ పంచాయితీ సర్పంచ్ పదవిని మీరు అవహేళన చేయడం అవుతున్నది. ఆ ప్రజల విశ్వాసంతో ఎన్నుకున్న వ్యక్తి, ఆ పంచాయితీ సమితిలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామిఅయి, అ పంచాతీయిలో జరిగే విషయాల గురించి సమితిలో చెప్పుకునే అవకాశం ఉండాలి. ఎందుకంటే సమితిలోనే కదా ఎలాట్‌మెంట్స్ జరిగేది. జరిగిన కార్యక్రమాల సమీక్ష ఆ సర్పంచ్ చెప్పి, ఇంకా కావలసిన వాటి గురించి అడిగేదానికి అవకాశం లేకుండా చేయడం చాలా దురదృష్టకరం. దీనిని ప్రెస్టేజి అనుకోకుండా పంచాయితీ సర్పంచ్ కూడా పంచాయితీ సమితిలో సభ్యుడుగా ఉండే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఈ చట్టంలో పంచాయితీ సమితి ప్రెసిడెంటుకు జరిగే ఎన్నిక వేరుగాను, గ్రామ పంచాయితీకి మెంబర్సుకు జరిగే ఎన్నిక వేరే రోజున జరిగేట్లు పెట్టడం అనేది కేవలం దురుద్దేశ్యంతో చేసిందే అని భావిస్తున్నాను. దానివల్ల ప్రభుత్వానికి ఎంత అధిక వ్యయం అవుతుంది? ఈ ఎన్నికల వ్యయం అంతా కూడా ప్రభుత్వమే భరిస్తుందని వివరణలో చెప్పారు. ఒకే రోజున పంచాయితీ మెంబర్సుకు పంచాయితీ సర్పంచ్‌కు, సమితి ప్రెసిడెంటుకు, జిల్లాపరిషత్తు చైర్మనుకు కూడా ఎన్నికలు పెడితే చాలా తక్కువ వ్యయంతో ఈ ఎన్నికల కార్యక్రమం పూర్తి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అట్లా కాకుండా డీలింక్ చేసినట్లయితే దీని వెనుక రాజకీయ దురుద్దేశ్యం, కుట్ర ఉందని ప్రతిపక్షాలు గానీ, గ్రామాలలో ఉండే ప్రజానీకంగాని భావించవలసిన అవసరం వుంటుంది.



## మిగిలినవారి సంగతేమిటి ?

అట్లాగే మరి ఈరోజున ప్రత్యేకించి హరిజనులకు, గిరిజనులకు పంచాయతీ సమితులలోను, జిల్లా పరిషత్తులలోను ఒక సీటు కేటాయించడం సంతోషకరం. అయితే ఈరోజున ప్రభుత్వం యొక్క ఈవైఖరి వల్ల మిగిలినటువంటి బలహీన వర్గాలవారు పూర్తిగా తమను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తమయొక్క ప్రయోజనాలకు ప్రభుత్వం ఏమీ కృషిచేయడం లేదు అనేటటువంటి భావన, అట్లాగే తమ నుంచి తగిన ప్రాతినిధ్యం కల్పించడం లేదనేటువంటి ద్వేషం కలుగుతూ ఉండడానికి అవకాశం ఏర్పడుతోంది. హరిజనుల కన్నా వెనుకబడిన కులాల వారి సంఖ్య ఎక్కువగా ఉంది. అంతేకాకుండా వెనుకబడిన వర్గాలలో హరిజనులకన్నా కూడా ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు ఎక్కువమంది ఉన్నారు. అందుచేత కనీసం హరిజనులకు జిల్లా పరిషత్తులలో ఏ విధంగా ఒక సీటు రిజర్వు చేశారో అదేవిధంగా వెనుకబడిన జాతుల వారికికూడా ఒక సీటు రిజర్వు చేయాలని నేను మంత్రిగారిని మీ ద్వారా వేడుకుంటున్నాను. అట్లాగే నిన్న పంచాయతీ సర్పంచ్‌ల విషయంలో మనమందరం కూడా మనవి చేసుకున్నాము. అయితే ప్రభుత్వ సభ్యులు కొందరు అంగీకరించినా మంత్రిగారు అంగీకరించలేదు. ఈరోజున సమాజంలో నూటికి 50 మంది మహిళలు ఉన్నారు. ఇన్ని సంవత్సరాల నుంచీకూడా మహిళలు వెనుకబడి ఉండడం జరుగుతోంది. అటువంటి మహిళలను దేశంలో జరిగే అన్ని కార్యక్రమాలలోనూ మగవారితో సమానంగా

ముందడుగువేసే పరిస్థితికి తీసుకురావాలంటే వారికికూడా ఈ పంచాయితీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులలో కొంత రిజర్వేషను కల్పించాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ చట్టాన్ని పరిశీలిస్తే ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని శంకించవలసి వస్తోంది.

## పొడిగింపు ఎందుకు ?

5 సంవత్సరాలకు ఒకసారి ఎలక్షన్సు అనిపెట్టి, అవసరం అయితే 5 సంవత్సరముల తరువాత పొడిగించుకొనే అధికారం మీకు ఎందుకు ఉండాలి అని నేను అడుగుతున్నాను ? లోగడ మన రాష్ట్రములో 1970 లో ఎలక్షన్సు అయితే ఈరోజు వరకు కూడా ఎలక్షన్సు అవలేదు. మరి అదృష్టవశాత్తు కేంద్రములో జనతా ప్రభుత్వం రావడం మూలాన, ఇక్కడ ప్రభుత్వం మారడం జరిగింది. ఇప్పుడు మంత్రిగారు వచ్చే సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలలలో ఎలక్షన్సు పెడతామని చెపుతున్నారు. అంటే దాదాపు 7, 8 సంవత్సరముల తరువాత మీరు ఎలక్షన్సు పెట్టబోతున్నారు. కాంగ్రెసు ఐ ఉన్న ఇతర రాష్ట్రాలలో 10 సంవత్సరాలుగా పంచాయతీ ఎలక్షన్సు పెట్టలేదు. 12, 15 సంవత్సరాలు అయినా ఎలక్షనులు జరగని పరిస్థితులు ఉన్నాయి. మనము ఈరోజున ప్రవేశ పెట్టేటటువంటి ఈ చట్టములో ఎట్టి పరిస్థితులలోను 5 సంవత్సరాలకు మించి ఎలక్షన్సు పెట్టకుండా ఉండడానికి వీలులేదని, తప్పకుండా 5 సంవత్సరములు పూర్తికాగానే ఎన్నికలు జరిగి తీరాలని పెట్టాలి. ఏదైనా భారతదేశానికి ఇతర దేశాలతో యుద్ధం



సంభవిస్తే లేక దేశములో డిస్టర్బెన్సస్ ఏమయినా వచ్చి అక్కడ పార్లమెంటులో ఉన్నటువంటి అందరు సభ్యులు ఒప్పుకొని అత్యవసర పరిస్థితి పెట్టవలసిన నిర్ణయం తీసుకొని ఉంటే తప్ప ఏ పరిస్థితులలోనూ 5 సంవత్సరాలకు మించి ఎలక్షన్సు వాయిదా వేయడానికి వీలులేదు. అట్లాగే సమితి ప్రెసిడెంటు, జిల్లా పరిషత్తు అధ్యక్షుల పదవీ కాలాన్ని ఎట్టి పరిస్థితులలోనూ 5 సంవత్సరాలకు మించి పొడిగించకూడదు. అటువంటి అవకాశాన్ని ఈ చట్టములో కల్గించాలని మనవి చేస్తున్నాను.

## పరస్పర విరుద్ధం

ఇంకొక చిత్రమైన విషయం ఉంది. జిల్లాలో ఉన్నటువంటి మార్కెటింగు ప్రెశిడెంటును, కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ప్రెశిడెంటును. జిల్లా పరిషత్తు కమిటీలు ఎక్స్ అఫీషియో మెంబర్స్‌గా నామినేట్ చేస్తూ ఈ చట్టములో పెట్టారు. మంచిదే. జిల్లా పరిషత్తు కార్యక్రమాలలో పాల్గొనడానికి వారుకూడా అక్కడికి వచ్చి అక్కడ వారికి సంబంధించిన విషయాలను క్లారిఫై చేసి వారి స్టాండు ఏమిటో చెప్పడం మంచిదే. అవసరంకూడా. అయితే ఇందులో ఉన్నటువంటి ప్రావిజన్‌లో వారికి మాట్లాడే హక్కు తీసివేసే విధంగా రైట్ టు స్పీక్ అనే దానిని ఒమిట్ చేస్తూ ఈ చట్టములో పెట్టారు. అయితే ఓటింగ్‌లో పాల్గొనవచ్చని మంత్రిగారు చెప్పారు. అంటే ఇది కాంట్రడిక్టరీగా ఉంది. పైన వారిని ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా వుంచారు. క్రింద ఇంకో ప్రావిజన్‌లో మాట్లాడే హక్కు తీసివేస్తున్నారు. ఈ రెండూకూడా

ఎట్లా పోసుగుతాయో నాకు అర్థం కావడంలేదు. తరువాత దీన్నిగురించి మంత్రిగారు తమ సమాధానంలో చెప్పవచ్చు.

ఇకపోతే సమితి, నియోజకవర్గం, తాలూకా అన్నిటిని కోటెర్మినస్‌గా చేస్తామని దాదాపు రెండు నెలల క్రిందటే చెప్పారు. మీరు చట్టములో ఆ విషయం తీసుకువచ్చి పాస్ చేస్తున్నారు. తప్పని సరిగా కనీస ఒక పంచాయతీ సమితి, ఒక తాలూకా కోటెర్మినస్‌గా చేయవలసిన అవసరం వుంది. నియోజకవర్గం కూడా దానితోపాటు కోటెర్మినస్ అయితే మంచిది. మరి ఈ వేళ డిలిమిటేషన్ చట్టం ప్రకారంగా అప్పుడప్పుడు కొన్ని సంవత్సరాలకు నియోజక వర్గాలను జనాభాను బట్టి డీలిమిట్ చేస్తూ ఉంటారు. కాబట్టి దాని సంగతి ఎట్లా ఉన్నా ఒక పంచాయతీ సమితిని, తాలూకాను కోటెర్మినస్‌గా చేయాలని మనవి చేస్తున్నాను.

మంత్రిగారు వారు పంపించిన అర్డరు ప్రకారంగా తాలూకా తాసిల్దార్‌ను కూడా సమితి మీటింగులకు ఇన్‌వైటు చేయాలన్నారు. మంచిదే. అవసరంకూడా. ఈ రోజున రెవెన్యూ వారికి చాలా అధికారాలు ఇచ్చారు. లోన్సు కలక్టు చేయడం, లాండ్సు ఎక్వైయిర్ చేయడం, ఇంకా అనేకమైన బాధ్యతలు వారికి ఈనాడు ఉన్నాయి. వారు పంచాయతీ సమితి మీటింగులలో పాల్గొంటూ ఉండడం చాలా అవసరం. కాబట్టి మీరు ఈ తాశీల్దార్లనుకూడా ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా నియమించడం అవసరం. వీరిని కూడా ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.



## రాజకీయ చందరంగంలో

పంచాయతీ వ్యవస్థ మన గ్రామాల స్వరూపాన్ని మార్చుతుందని, ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని. గ్రామ పునర్నిర్మాణానికి దారి తీస్తుందని అందరూ కూడా ఆశించడం జరిగింది. కాని దురదృష్టం ఏమిటంటే మనము పంచాయతీ వ్యవస్థను ఈ రాజకీయ చదరంగములో పావులుగా వాడుకున్నాము. వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఉండే జిల్లా పరిషత్తు అధ్యక్షులు అందరూ తమకు పూర్వం ఉన్న ముఖ్యమంత్రిగారి శిష్యులనే అభిప్రాయముతో వారందరికీ పదవులను ఊడగొట్టడం జరిగింది. ఎన్నికలు జరుపుతామనిచెప్పి ఒకటిన్నర సంవత్సరం అయింది. మరి ఈ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అయింది. ఎలక్షన్సు వెంటనే పెట్టిస్తామని ఇదివరకే చెప్పారు. ఈ వేళ చట్టము చూస్తే దీనిలో అవకతవకలున్నాయి. మరి వీటిని రెక్టిపై చేయవలసిన అవసరం వుంది. సభ్యుల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని, ప్రెస్టేజి విషయం పెట్టుకోకుండా, నిన్న పంచాయతీ బిల్లులో చెప్పిన కొన్ని సూచనలు అంగీకరించినట్లే ఈ పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తుల చట్టం విషయంలో కూడా మీరు మంచి మార్పులు చేస్తారని నేను ఆశిస్తున్నాను. అట్లాగే ఈ రోజున పంచాయతీ సమితులకు ఆర్థిక వనరులు ఎట్లాగ పెంచాలి అనేటటువంటి అంశం ఈ చట్టములో లేకపోవడం చాలా దురదృష్టకరం. కనీసం ఎలిమెంటరీ పాఠశాల పాక పడిపోయినా దానిని వేసుకోడానికి కష్టముగా ఉంది. మా ప్రాంతము సముద్రతీర ప్రాంతము కాబట్టి

తుఫానులు తరచూ వస్తూ వుంటాయి. పాఠశాలలకు పాకలు, గ్రామాలలో కనీసం రోడ్లు వేసుకొనే అవకాశం కూడా ఉండలేదు. ఎందుకంటే పంచాయతీలకు ఆదాయము ఉండడంలేదు. ఉన్న ఆదాయంలో నూటికి ఎనభైవంతులు గుమాస్తాల జీతభత్యాల క్రింద, కరెంటు బిల్లుల క్రింద ఖర్చయిపోతూ ఉంటే మిగిలిన 20 శాతం మాత్రమే గ్రామాభివృద్ధికి ఖర్చు పెట్టడానికి మిగులుతోంది. పంచాయతీ సమితుల రిస్థితి కూడా ఇంతే. ఇంక ఈ సమితులలో బి. డి. వోలు ఉన్నారు. వీరు చేసే పని ఏమిటో భగవంతుడికే తెలియాలి. ప్రజలకు మాత్రము తెలియదు. ప్రజలకు ఏమయినా కష్టకాలంవస్తే ఒకటి రెండు సార్లు వచ్చి కనపడి వెడతారు. వారు చేస్తున్న పని చాలా స్వల్పము మీరు వారికి ఏదయినా పని అదనంగా యివ్వండి, వారికి కొన్ని బాధ్యతలు అప్పచెప్పండి. వారి క్రింద విపరీతమైన వ్యయం అవుతోంది. పంచాయతీ సమితులకు ఇంకా ఎక్కువ అదాయం వచ్చేట్లుగా దానికి వనరులను ఎట్లాగ ఏర్పాటు చేయాలి అనే దానిమీద మీరు ఆలోచించాలి. పంచాయతీ సమితులు కేవలం నామ మాత్రంగా ఎవరో కొంతమంది పదవులలో కూర్చొనే దానికి కాకుండా ప్రజల అభివృద్దికి అది ఒక ఇన్‌స్ట్రుమెంట్ గా ఉపయోగపడే విధంగా తగినటువంటి మార్పులు చేయవలసినదిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను. 31 ఆగష్టు, 1978

—

# గవర్నరు ప్రసంగంపై చర్చ

గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేయడానికి నా అశక్తతను వెలిబుచ్చుతున్నాను. ఎందుకంటే- ఈ రోజున మన రాష్ట్రంలో వున్నటువంటి వాస్తవ పరిస్థితులకూ, వారి ప్రసంగంలో పేర్కొన్న విషయాలకు ఎంతమాత్రం పొంతన లేదని నేను మనవి చేస్తున్నాను. ఉదాహరణకు- పేద ప్రజలకు ఇళ్ళస్థలాలు యిచ్చే కార్యక్రమం వేగంగా అమలు జరిపేందుకు చర్యలు తీసుకోబడుతున్నాయని ప్రసంగంలో వుంది. కాని, ఒక్క కృష్ణాజిల్లాలోనే చూస్తే, సంవత్సర క్రితమే ఇళ్ళస్థలాలు కావలసిన పేదవారికొరకు, ఇళ్ళస్థలాలు పరిశీలించి, వాటి విస్తీర్ణాన్ని నిర్ణయించి. కాంపెన్సేషన్ నిర్ణయించి దాదాపుగా ఫైనల్ స్టేజ్‌కి వచ్చిన వాటికి 40 లక్షల రూపాయలు కావాలి.

కాని, ప్రభుత్వం నుంచి మా కృష్ణా జిల్లాకు వచ్చింది ఆరు లక్షల రూపాయలు మాత్రమే. అంటే, ఫైనల్ స్టేజీకి వచ్చిన, డ్రాఫ్ట్ డిక్లరేషన్ స్టేజీకి వచ్చిన వీటికన్నింటికి, అమల్లో వచ్చేప్పటికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో ఆలోచించమని తమకు మనవిచేస్తున్నాను.

## మురికివాడలు

అట్లాగే మురికివాడల పరిస్థితి, ఈ రోజున విజయవాడగాని, గుంటూరుగాని, బందరుగాని, గుడివాడగాని- ఏ పట్టణానికి వెళ్ళినప్పటికి అక్కడ మురికి వాడలలో వున్న పరిస్థితి మీకు తెలియనిదికాదు. ఈ ఇరవై యేళ్ళలోను పరిస్థితి మెరుగుపడిందా ? లేక దిగజారిందా? అనేది చూస్తే- పోష్‌లొకాలిటీన్‌లు పెద్దపెద్ద ఇళ్ళు. బాగా ఖరీదుపెట్టి స్థలాలుకొని, కొన్ని లక్షలుపెట్టి ఇళ్ళు కట్టుకున్న లొకాలిటీస్‌లో సౌకర్యాలు వుంటున్నాయితప్ప, పరిశ్రమలలో పనిచేస్తున్నవారు, తక్కువ ఆదాయాలు వచ్చేవాళ్ళు, రిక్షాలు, తోపుడుబళ్ళపై జీవనం సాగించేవారు వుంటున్న లోకాలిటీస్ చూస్తే అతి భయంకరంగా వుంటున్నాయి. పై పెచ్చు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అని ఒకటి ఏర్పాటుచేసి, ఒకరిని చైర్మన్‌గా వేశారు. దానికి యిచ్చే డబ్బుచూస్తే మాత్రం వారి జీతభత్యాలకు మాత్రం సరిపోతుందనుకుంటాను. లేక, కొద్దిగా మిగులుతుందేమో.

## కొనుగోలు కేంద్రాలు

అది అట్లా వుండగా, మనరాష్ట్రం మొదటినుండి ఆహార ధాన్యాల విషయంలో మిగులు రాష్ట్రం, అనేక రాష్ట్రాలకు మనం



ఆహార ధాన్యాలు సప్లయ్ చేస్తూ వచ్చాము. కేవలం 223 కొనుగోలు కేంద్రాలు మాత్రం మన రాష్ట్రప్రభుత్వం తెరవనున్నచోట ఎఫ్. సి. ఐ. తెరచింది. కృష్ణా జిల్లాలో 8 లక్షల ఎకరాలు కాల్వలకింద సాగవుతున్నవి, ఇనగాక, దాదాపు రెండు లక్షల ఎకరాలు చెరువులు మొదలయిన వాటికింద మాగాణీసాగు వుంది. ఈ పది లక్షల ఎకరాలద్వారా దాదాపు 7 లక్షల టన్నులు రైతాంగంనుంచి అమ్మడు అయ్యే ధాన్యం వుండగా, దానికి 28 కేంద్రాలు మాత్రం ఓపెన్ చేశారు. దాదాపు 15-20 మైళ్ళ దూరం రైతులు ధాన్యం తోలుకొనిపోయినా, అక్కడ కాళీలేక మూడు నాలుగు రోజులపాటు వుండి, యిబ్బందులు పడుతూ, కాపలాలు కాచుకుంటూవుండే పరిస్థితివుంది. అదే-పంజాబ్, హరియానాలలో 15-20 లక్షల టన్నుల ప్రొక్యూరిమెంటు జరుగుతున్న విషయం మనం దృష్టిలో పెట్టుకుంటే అక్కడ ప్రతి అయిదారు మైళ్ళకు చెరొక పర్‌చేజింగ్ సెంటర్ పెట్టారు. ఇక్కడ ఒక్కొక్క తాలూకాలో మూడు నాలుగుకంటే పర్‌చేజింగు సెంటర్సు పెట్టలేదు.

## నీరో చక్రవర్తిలా

ఈ విధంగా యిక్కడ రైతాంగం ఎప్పుడూ కనీవినీ ఎరుగని బాధలు అనుభవిస్తూ వుంటే యీ ప్రభుత్వం ఏమీ పట్టనట్లుగా, యీ విధంగా ప్రవర్తిస్తుంటే మా ప్రతిపక్ష నాయకులు సమర్పించిన దానిలో ముఖ్యమంత్రిగారు నీరో చక్రవర్తిలాగ వ్యవహరిస్తున్నారని, యీ బాధలన్నీ దృష్టిలో పెట్టుకొని ఆ విధంగా చెప్పడం జరిగింది. అక్కడ

రైతులు ఎటువంటి బాధలు అనుభవిస్తున్నారో ఒక్కసారి గమనించండి. కొనుగోలు కేంద్రం తెరిచిన నాలుగు రోజులకు కూడా సంచులు దొరక్క, అ తరువాత సంచులు పట్టుకొని పదిరోజులు తిరిగినా మళ్ళీ నాలుగు రోజుల వరకూ కాటావేసే వాళ్ళు లేక వారక్కడ నానా యిబ్బందులూ పడుతుంటే యిక్కడ వేడుకలు, సంబరాలు చేసుకుంటున్నారు. ఇది నేను కాంగ్రెస్-ఐ అని ద్వేషంతో వారిపై చెప్పడం లేదు. మన ప్రక్కనవున్న కర్ణాటక రాష్ట్రంలో అగ్రికల్చరల్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ సొసైటీస్ ద్వారా కర్ణాటక ప్రభుత్వం క్వింటాల్ కు 95 రు.లు యిచ్చి, ట్రాన్స్‌పోర్టేషన్ చార్జెస్ క్రింద ఆరు రూపాయలు మొత్తం రు. 101 లు క్వింటాల్‌కు యిచ్చి కొంటూవుంటే, కర్ణాటకలో ఎఫ్. సి. ఐ కి వారు ఫండ్స్ కేటాయించి చేస్తున్నారు. ఈ మార్కెటింగ్ సొసైటీస్‌లకు తహసిల్దారు సెక్రటరీ, అసిస్టెంట్ కలెక్టర్ చైర్మన్. రైతులు కట్టవలసిన శిస్తులుగాని, బ్యాంకు అప్పులుగాని, డైరెక్టుగా మార్కెటింగ్ సొసైటీలో ధాన్యం తోలగానే, యీ ప్రకారంగా డబ్బు ఎడ్జస్టు చేయడం ఆ రాష్ట్రంలో జరుగుతూవుంటే, ఆ ఇందిరా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే యిక్కడ ప్రభుత్వంలో వున్నా - ఎంతసేపూ డబ్బు సంపాదనా మార్గాలకు తాపత్రయపడటంతప్ప, యిన్ని లక్షలమంది రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో వుంచే చేయగలిగిన కనీస కార్యక్రమాలు కూడా యిక్కడేమీ యీ ప్రభుత్వం తీసుకోలేదని నేను మనవి జేస్తున్నాను. పైపెచ్చు, కిందటసారి అసెంబ్లీ సమావేశాలు అయిపోయిన తరువాత, రాష్ట్ర సివిల్ సప్లయ్స్ మంత్రి గా॥ వీరప్ప గారు మా రాష్ట్రప్రభుత్వం ధాన్యానికి హెచ్చురేటు యివ్వాలనుకుంటూ వుంటే కేంద్రప్రభుత్వం యివ్వవద్దని చెప్పింది అని ఒక ప్రకటన



కూడా చేశారు. అటువంటప్పుడు కర్ణాటక ప్రభుత్వం ఎట్లా యిచ్చింది. కర్ణాటకలో యివ్వడానికి కేంద్రప్రభుత్వం ఆటంకపరచనప్పుడు యిక్కడ ఎందుకు ఆటంకపరుస్తున్నది? అని వారు ఆలోచించకపోతే ఏమనుకోవాలి? వినేవాళ్ళను అమాయకులు, ఏమీ తెలియనివాళ్ళని అనుకుంటున్నారా? పబ్లిక్‌గా ఇటువంటి అబద్ధాలు చెప్పడం మంచిది కాదని నేను మనవిజేస్తున్నాను.

---

## ప్రభుత్వ అనిశ్చిత ధోరణి

---

తమరూ రైతులే అన్నీ తెలిసిన వారే. లోగడ 1974 లో భూమి శిస్తు రెట్టింపు చేశారు. ఇంతకు పూర్వం 1973 లో రు. 50 లుండే యూరియా రేటు రు. 100 లైనది. బ్లాకు మార్కెటులో రు. 200 ల వరకు పెట్టి కొనుక్కోవలసి వచ్చింది రైతులు. డీసెలు ఆయిలు రేటు పెరిగింది. ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలు పెరిగాయి. అన్నీ ఈ విధంగా పెరిగితే ఆంధ్ర ప్రదేశ్‌లోనున్న చెరుకు రైతాంగం చెరుకుకు కనీస ధర పెంచాలని పదే పదే ప్రాధేయ పడినప్పటికి పెంచకపోతే ఈ సంవత్సరం రు. 100 లు చేసింది కేంద్ర ప్రభుత్వం. రికవరితో కలిపి 100-110 రూపాయిల వరకు వచ్చే పరిస్థితి ఉంది. ఉత్తరాదిలోనున్న పంజాబు, హర్యానా, బీహారు రాష్ట్రంలో చెరుకుకు కనీస మద్దతు ధర రు. 125 లు ఇస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మినిమం కేన్‌ప్రైస్ ప్లస్ రికవరి రెంటికి ఉండే వ్యత్యాసం వారు భరించి సబ్సిడీ ఇచ్చి సహాయపడుతున్నారు. ఆ విధంగా పశ్చిమ యుపి లో రు. 125 లు

తూర్పు యుపి లో రు. 130 లు ఇస్తున్నారు. ఇక్కడ కూడా చెరుకు సీజన్ మొదలై రెండు నెలలైనప్పటికి మన రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఈ నాటివరకు ఇచ్చేదీ, లేందీ నిర్ణయం తీసుకోలేదు సరికదా, కనీసం మంత్రి వర్గ సమావేశాలలో చర్చించనైనా చర్చించారా ? అని అడుగుతున్నాను.

## మిల్లర్ల పట్ల పక్షపాతం

మేము, అటు మీ వెనుక ఉండే రైతులు ఈ విధంగా బాధలు పడుతుంటే ఎంతో బాధ్యతా రహితంగా ఈ ప్రభుత్వం మూడు నెలలుగా ప్రవర్తిస్తున్నదని చెబుతున్నాను. ఫల్గుణా ధాన్యం విషయం తెలియజేస్తాను. స్టేటు సివిల్ సప్లయిస్ కార్పరేషను తరపున ఫల్గుణా ధాన్యం కావాలని ఎఫ్‌సిఐ కి ఇవ్వవలసిన దానికి వాడుకోవాలని కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేస్తే ఈ నాటికి కొన్నది లేదు. మా జిల్లాలో కేవలం ఐదు సెంటర్లు తెరిచారు. అవి ఎవరికి పనికి వస్తాయి ? రెండు వేల టన్నులు కొన్నారంటే ఆ ఫిగరునుబట్టే తెలుస్తుంది. ఈ నాటికి ఉపయోగించుకోలేకుండా పోతున్నారంటే ఈ ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా మేలు చేయగలదు. గవర్నరుగారు ప్రభుత్వానికి సర్టిఫికేటు ఇస్తున్నారో మాకు తెలియడం లేదు. మిల్లు లెవీ విషయం చిత్రమైన విషయం. క్వింటాలు రు. 88 లకు అక్కుళ్ళకు కనీస ధర నిర్ణయించారు. బైట రు. 66 లు రు. 55 లు, రు. 50 ల వరకు కూడా మిల్లర్లు కొంటున్నారు. మరల ఎఫ్‌సిఐ వారినుంచి తీసుకుంటున్నది. కొంతే



తీసుకుంటామని వారంటే వాస ఎంత ఇచ్చినప్పటికి తీసుకోండి అని కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎఫ్‌సిఐ కి వ్రాసినారంటే ఏమి అనుకోవాలి ? మిల్లర్లకు ఆ అవకాశం ఎందుకు కలిగించాలి ? రైతులకు ఎందుకు కలిగించలేదు ? రు. 55 లకు రైతులనుంచి కాని రు. 66 లకు ఎఫ్‌సిఐ అమ్ముకునే అవకాశం మిల్లర్లకు ఎందుకు ఇస్తున్నారని అడుగుతున్నాను. వారి ఘనత ఏమిటి ? రైతులు చేసుకున్న పాపం ఏమిటి అని అడుగుతున్నాను.

## బియ్యం పంచలేదు

1977 నవంబరులో వచ్చిన పెను తుఫాను గురించి చెప్పారు. 20 కోట్ల రూపాయిల ఆహార ధాన్యాలు, బియ్యం, గోధుమలు మూడు సంవత్సరాల పైన వయస్సున్న వారికి ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున ఇవ్వాలన్నారు. నిడుమోలు నియోజకవర్గానికి చెందిన చల్లపల్లికి, దివితాలూకాకు చెందిన టైడల్ వేవ్ వలన ఎఫెక్ట్ ఐన లంకపల్లి గ్రామానికి ఈ నాటికి బియ్యం, గోధుమలు పంచిపెట్టలేదు. ఎన్నో సార్లు ఇక్కడి అధికారులకు, దీనికి సంబంధించిన అధికారులందరికీ రిప్రెజెంటేషన్లు ఇచ్చుకోడం జరిగింది. టైడల్ వేవ్ వల్ల ఎఫెక్టు ఐన గ్రామాలలోనే పంచిపెట్టలేదు. మా నియోజక వర్గంలో బియ్యం ఇచ్చారు తప్ప గోధుమలు ఇవ్వలేదు. వచ్చినవి అట్లాగే పుచ్చిపోతున్నాయి. పంచే నాధుడు లేడు. చెరుకు ధరకు సంబంధించి ఈ సభలో అనేకసార్లు మనవి చేసాము. చెరుకుకు సంబంధించిన మంత్రి నరసప్పగారు వుయ్యూరు,

చల్లపల్లి ఫ్యాక్టరీలలో పర్చేజి టాక్సు రు. 10 లు ఇస్తామని, ఇది ధర్మమని ఒప్పుకున్నారు. వ్యవసాయశాఖ మంత్రి గారికి ముఖ్య మంత్రి గారికి చెరుకు రైతుల ప్రతినిధి వర్గాలు అనేకసార్లు చెప్పుకోడం జరిగింది. శాసన సభ ఎన్నికలైన తరువాత కనీసం పదిసార్లు ఐనా మనవి చేసుకోడం జరిగింది. ఐనప్పటికి ఈ రోజుకుకూడా చిన్నం ఎత్తు సహాయం జరుగలేదని మనవిచేస్తున్నాను. ఈ దురదృష్టం ఏమిటో మాకు అర్థం కావడం లేదు. మొట్టమొదట నెల్లూరు జిల్లాలో ముఖ్య మంత్రి గారు ప్రకటన చేసారు ఏప్రిలు నెలాఖరు వరకు శిస్తుల వసూళ్ళు వాయిదా వేస్తున్నామని. అంతవరకు పొడిగిస్తున్నామని తరువాత క్లారిఫికేషను వచ్చింధి. కలెక్టర్లకు ఆర్డర్లు వచ్చాయి.

## గేదెల జప్తు

పశ్చిమ గోదావరి జిల్లాలో చాలా కేటగారికల్‌గా ఏప్రిలు నెలాఖరుకు వాయిదా వేస్తున్నామని అదే విషయం కలెక్టర్లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నామని అన్నారు. నేను ఇక్కడికి బైలుదేరేముందు ఐదవ తారీఖున మా ఊరు కరణం వచ్చి ఆర్డర్లు వచ్చాయని చెప్పారు. ఇప్పటికి ప్రెస్‌లో రాలేదు. ఐతే 8 వ తారీఖున నా నియోజక వర్గంలోని పెనుమచ్చ గ్రామం నుంచి నాకు టెలిగ్రాం వచ్చింది. దానిపై నేను వేరే సావధానతీర్మానం నోటీసు ఇచ్చాను. అక్కడ పాడి గేదెలు జప్తుగ చేసారు. 16 వ తారీఖున ఆడపిల్ల పెళ్ళికావలసి ఉంటే తలుపులు తీసుకుని వెళ్ళారు. రేడియో తీసుకువెళ్ళారు. విస్సన్న చెప్పింది వేదం అది ముఖ్యమంత్రి గారు తాను చెప్పినమాట డిటో అంటున్నారు. కాని అది



ఎందుకు అమలు జరగడం లేదో తెలియదు. వాయిదా అంటే పొడిగింపు అని అర్థమా ? ఎందుకు ప్రజలను డిసీవ్ చేయడం, మభ్యపరచడం అని అడుగుతున్నాను. దీనివల్ల ప్రజలు అనవసరంగా సఫర్ అవుతున్నారు. ఆయా జిల్లాలలోని శాసన సభ్యులను పార్లమెంటు సభ్యులను సంప్రదించిన మీదట కలెక్టర్లు తమ విచక్షణానుసారం గడువు నిర్ణయిస్తారని గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు. మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. ఎవరు ఎవరిని సంప్రదించారో తెలియదు. అంతేకాదు. మాకు ఇటువంటిది వచ్చినట్లు ఇన్‌ఫర్మేషను కూడా దెలియదని మనవి చేస్తున్నాను.

## పనికి ఆహారం

పనికి ఆహారం—కార్యక్రమం ఉపయోగించుకుని గ్రామాలలో సాధారణంగా చేసుకోడానికి అవకాశం లేని అనేక పనులు-భవనాల నిర్మాణం, పంట కాలువలు, మురుగు కాలువలు, రోడ్లు-వంటివి అనేకమైన వాటిని చేసుకొనవచ్చును. మనం లేట్‌గా ఈ కార్యక్రమం మొదలు పెట్టాము. ఇప్పుడిప్పుడే పిక్‌అఫ్ చేస్తున్నది. డ్రైనేజి స్కీములకు కూడా దీనిని ఎక్స్‌టెండ్ చేయాలని మనవిచేస్తున్నాను. డ్రైనేజి పేరుతో ఎనిమిది సంవత్సరాలుగా ఎకరానికి రు. 150 లు మాచే కట్టించుకున్నారు. శాశ్వతంగా ఈ బరువును మేము మోయలేము. డ్రైనేజి స్కీములకు కూడా ఈ విధానం ఎక్స్‌టెండ్ చేసి కార్యక్రమాలు అమలు చేయించాలని కోరుతున్నాను. క్రితం సారి గవర్నరుగారి ప్రసంగంలో చెప్పిన దానికి ఈ సారి గవర్నరుగారి ప్రసంగంలో చెప్పిన దానికి

మధ్యలో ప్రభుత్వం అనేకమైన వాగ్దానాలు చేసింది. అక్కడ ఒక్కటీ అమలు కావడం లేదు. ఊరూరా బస్సులగురించి మా నాయకుడు జయపాల్ రెడ్డిగారు ఇప్పుడే చెప్పారు. తిరిగి చెప్పవలసిన అవసరం లేదు. ఆశ్చర్యం ఏమిటంటే గ్రామాలకు బస్సులు వేయడం లేకపోగా ఉన్న వాటిని తగ్గించడం జరిగింది. విజయవాడలో బస్సులను జాతీయం చేస్తున్నాం అన్నారు. గుంటూరులో జాతీయం చేస్తామని ముందుగానే చెప్పారు. బస్సులు లేవని ట్రాన్స్‌పోర్టు మంత్రి, ఆర్‌టిసి అంటారు. ఆచరణసాధ్యం కాని విషయాలు చెప్పి ప్రజలలో ఆశలు రేకెత్తించి గందరగోళానికి దారితీసి చివరకు శాంతి భద్రతలకు భంగం కలిగించే పరిస్థితులు కల్పించ వద్దని మనవి చేస్తున్నాను. పల్లెటూళ్ళలో ప్రజలు అమాయకులు అనుకోవద్దు. ముఖ్యమైన సెంటర్లలో అనేక గంటలపాటు ఆడవాళ్ళు, పిల్లలు బస్సులు దొరకక ఎన్ని యిబ్బందులు పడుతున్నారో తెలియనిది కాదు. పట్టణాలలో కాలేజి విద్యార్థులో రాజకీయ వాదులో జరిపించే కార్యక్రమాలు పల్లెటూళ్ళలో జనం తీసుకోలేరని అనుకోడం పొరపాటు. ఆర్గనైజ్ సెక్షన్స్‌కి ఏదైనా జరుగుతోంది, మాకు జరుగదని అభిప్రాయం కలిగించ వద్దని కోరుతున్నాను. వారికి కావలసిన సదుపాయాలు కల్పించిన తరువాతనే ఇతర సంగతులు ఆలోచించాలి.

పల్లెటూళ్ళలో ప్రజలు కూడా పట్టణాలలోని వారి మాదిరిగానే అవరోధాలు కలిగించగలరని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

12 ఫిబ్రవరి 1979

---

# పారిశ్రామిక విధానం

ఏ దేశమయినా ప్రగతి పథంతో ముందుకు వెళ్ళాలన్నా, ప్రజానీకం స్థితిగతులు మెరుగుపడాలన్నా ఆ దేశం యొక్క పారిశ్రామిక అభివృద్ధి మీదనే ఆధారపడివుంటుంధి. అయితే దురదృష్టవశాత్తు మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఇప్పటివరకు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తీసుకున్న ప్రణాళికా కార్యక్రమాల మూలంగా చదువుకొని నిరుద్యోగులుగా ఉంటున్నవారి సంఖ్య పెరుగుతూనే వచ్చింది. ఒక ప్రణాళిక ప్రారంభం నాటికి తిరిగి ఆ ప్రణాళిక ఆఖరు అయ్యేనాటికి ఫిగర్సు చూసుకుంటే ఎప్పటికప్పుడు ఎంతో ఎక్కువగా బ్యాక్‌లాగ్ కలిసివచ్చింది, అంటే ప్రాథమికంగా మనం, మనదేశము, మన జనాభా, మన వనరులు, పెట్టుబడి దృష్టిలో పెట్టుకొని మన పారిశ్రామిక విధానాన్ని రూపొందించుకోలేదు అనేది స్పష్టమవుతున్నది.

## 80 లక్షల నిరుద్యోగులు

ఈ రోజు మన రాష్ట్రంలో దాదాపు 5 లక్షల నిరుద్యోగులు ఉన్నారు. దేశంలో మొత్తంమీద దాదాపు 80 లక్షలు ఉన్నారు. కానీ చీకట్లో వెలుగురేఖకు మల్లే క్రిందటి సంవత్సరం కేంద్రంలో జనతా ప్రభుత్వం రావడం లోగడ అనుసరించిన పారిశ్రామిక విధానాన్ని చాలా మార్పుచేసి కొత్త పారిశ్రామిక విధానాన్ని నిర్వచించడం అది మన ప్రభుత్వం ఇచ్చిన సవరణలో కూడా ఉంది. మనం ఎక్కువ ప్రాధాన్యత కుటీరపరిశ్రమలకు, గ్రామీణ పరిశ్రమలకు ఇవ్వందే ఈ రోజున ఉన్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేము. ఈ రోజున ప్రభుత్వరంగంలో మనం నెలకొల్పుకొంటున్న పరిశ్రమల యాజమాన్యంలో చాలామార్పు రావాలి. ఈ యాజమాన్యంలో భాగస్వామ్యం అందులో పపనిచేసే కార్మికులకు కూడా ఇవ్వాలి. ఈ పరిశ్రమలు బీద వాడితో సహా, ఆఖరికి అడుక్కుతినేవాడితో సహా వాడు చెల్లించే, వాడు తాగే బీడీ, సిగరెట్టుల మీద వేస్తున్న పన్నులలో నుంచే నెలకొల్ప బడ్డాయి. ఈ పరిశ్రమలలో మనం సిన్సియర్‌గా పనిచేసి ఆ ఫ్యాక్టరీకి మొత్తం ఉన్న రేటెడ్ కెపాసిటీని ఉత్పత్తిచేసి లాభాలు సంపాదించాలి. తిరిగి ఆ లాభాల్ని కొత్త పరిశ్రమలలో పెట్టడానికి న్యూక్లియస్‌గా పూనుకోవాలి. ఎందుకంటే కేపిటల్ అనేది అతి స్కేర్ కమోడిటీ. ఈ రోజున కమ్యూనిస్టు దేశాలలో కూడా, కమ్యూనిసు రాజ్యాన్ని స్థాపించుకొని 70 సంవత్సరాలు అయిపోయిన తరువాత, వాళ్ళ సిద్ధాంతాలకు భిన్నంగా సోవియట్ రష్యా ఇటలీవారిని తీసుకువెళ్ళి



ఫియట్‌కార్ల కంపెనీ పెట్టించుకుంటోంది. జర్మనీవారిని తీసుకువెళ్ళి బెంజ్ లారీల కంపెనీ పెట్టించుకుంటోంది. అట్లాగే అమెరికా నుంచి చేత్‌మెస్‌హట్ అనే బ్యాంకు కూడా తీసుకుని అక్కడ పెట్టించుకోవలసిన పరిస్థితిలో పడిందంటే It is a primary and basic fact of capital formation....

## ఆత్మ విశ్వాసాన్ని ప్రేరేపించాలి.

కాబట్టి ఈ పబ్లిక్ సెక్టారు అండర్‌టేకింగ్సులో యాజమాన్యంలో ఆ దృక్పథం కనపడటంలేదు. అట్లాగే అందులో పని చేసేటటువంటి కార్మికులుకూడా ప్రజలు తమ మీద పెట్టినటువంటి బాధ్యతను సరిగ్గా నిర్వహించడంలేదు. దీంట్లో బేసిక్ ఎప్రోస్‌లో మార్పురావాలి. మన ప్రభుత్వం కూడా ఏదో 3 కోట్లు పెట్టి ఒక కంపెనీ పెట్టేశాము, అక్కడ ఏదో ఉద్యోగస్తులను పెట్టేశాము. దానిలో ఎవరినో మేనేజిమెంట్‌లో పెట్టేశాము, నడచిపోతుంది. అనుకుంటే పొరబాటు. మీరు వారికి రెస్పాన్సిబిలిటీస్ ఫిక్సప్ చేయాలి. టార్గెట్సు ఎఛివ్ చేయలేనప్పుడు వారిని తొలగించాలి లేక మేనేజ్‌మెంటు చేసేవారిని శిక్షించనైనా శిక్షించి తగిన చర్యలు తీసుకున్నప్పుడే మనకు మంచి ఫలితాలు వస్తాయి. దానివల్ల దేశ పారిశ్రామికీకరణ ఎక్కువగా జరుగుతుంది. మన విద్యావిధానంలో కూడా మార్పురావాలి. ఈ రోజున కాలేజీలనుంచి గాని, టెక్నికల్ ఇన్‌స్టిట్యూషన్సు నుంచిగానీ బయటకివచ్చిన మనిషి తన కాళ్ళమీద తాను నిలబడ గలిగి, నేను కొద్దోగొప్పో సహాయం తీసు

ఉంటే నా బ్రతుకు నేను బ్రతకగలను. నాకు తోడు ఇంకో ఇద్దరికి దారి చూపించగలను అనే కాన్ఫిడెన్సు క్రియేట్ చేయలేక పోతున్నాము కనుక ఆ దృష్ట్యా మన విద్యావిధానంలో కూడా మార్పు రావాలి.

## ప్రభుత్వ వైఫల్యం

ఈ రాష్ట్రం మొదటినుంచి కాంగ్రెసుకు కంచు కోటగావుంది. దాదాపు ప్రతిపక్షం అనేది అధికారంలోకి రానటువంటి పరిస్థితిలో, కేంద్రంలో ఎప్పుడుకూడా కాంగ్రెసు ప్రభుత్వమే ఉంటూకూడా మనకు కొత్తగూడెంలో దొరికే బ్లాకు- వన్ ఆఫ్ ది రిచెస్ట్ సేంపిల్సు ఆఫ్ కోల్ కానీ ఏమి చేశారు తీసుకువెళ్ళి నైవేలిలో పెట్టారు. లిగ్నయిట్ అనేది చాలా చీప్ క్వాలిటీ. దానిని రోజూ కొన్ని లక్షల క్యూసెక్కు ఆఫ్ వాటర్‌ను. బోల్లెడు డబ్బు ఖర్చుపెట్టి బయటికి తోడాల్సివస్తున్నది. దానికి 200 కోట్లు ఇప్పటికి నష్టం వచ్చింది. ఆ విధంగా మనరాష్ట్రాన్ని, ఈ రాష్ట్రంయొక్క ఇంట్రెస్టుల్ని కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఎప్పుడూకూ నిర్లక్ష్యం చేస్తూ వచ్చింది. ఈ రాష్ట్రాన్ని పరిపాలించి నటువంటివారు కూడా ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడంలోగానీ, ఈ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకు వెళ్ళడంలోగాని విఫలమయ్యారు. అక్కడ ఉన్న కామరాజుకారు గానీ మరొకరుగానీ వాళ్ళ కుర్చీలకు భంగంలేని రోజులలోకూడ అమ్మో మీరు ఈ పని చేయకపోతే డి. ఎమ్. కె. వచ్చేస్తుందని భయపెట్టేవారు. నెహ్రూనిగానీ ఆ తరువాత వచ్చిన వారిని గానీ, ఇక్కడ మా కుర్చీ చాలా జాగ్రత్తగా



ఉంది, మేమే రాజులం వీరాధివీరులం అని చెప్పుకోడం మూలాన బాగా ఉన్నచోట ఇవ్వడం ఎందుకు. అక్కడికే ఇద్దామని ఫండ్సు అన్నీ డైవర్టు చేశారు.

## ఏం జరిగింది?

విశాఖపట్టణంలో 1970లో ఉక్కు ఫ్యాక్టరీకి శంకుస్థాపనచేశారు ఇందిరాగాంధిగారు. ఆ రోజునే అక్కడ ఆ సందర్భంలో పెద్ద పైలాన్ కూడా కట్టారు. కానీ ఏమి జరిగింది? 1978లో మనం ఉంటే దానికి కనీసం పని ఏమీ ప్రారంభం కాలేదు. ఆ విషయం ఈ సభలో అనేక సార్లు చర్చించుకున్నాము. కనీసం మన రాష్ట్రప్రభుత్వమైనా - ఒకవేళ రేపు వాళ్ళు ఒప్పుకున్నా- అక్కడ మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయలేదు. ఈ విధంగా జరుగుతూ వచ్చింది. ఇప్పటికైనా ఈ పరిస్థితులలో మార్పు వస్తుందని మేము ఆశిస్తున్నాము. ఈ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకువెళ్ళడానికి మేము ప్రతిపక్షంలో ఉన్నా మేము కూడా మీతో బాటు కేంద్రప్రభుత్వాన్ని ఈ రాష్ట్ర సమస్యల మీద ఈ రాష్ట్రంలో ఇండస్ట్రియలైజేషన్ జరిగేందుకోసం కేంద్రప్రభుత్వంతో పోరాడతాం. మనకు రావలసింది సాధించా కుందాము. దాంట్లో మేము వెనక్కువేళ్ళే ప్రసక్తిలేదు. సీతానగరం షుగర్ ఫ్యాక్టరీని మీరు తీసుకోడంలో ఏ మాత్రం ఆలస్యం చేసినా అక్కడి రైతులు విపరీత నష్టానికి గురై, ఆ నష్టాన్ని పూడ్చలేని స్థితిలో పడతామని మనవిచేస్తున్నాను. బొబ్బిలి ఫ్యాక్టరీ, సీతానగరం ఫ్యాక్టరి ఒకే యూనిట్‌కు చెందినవి. అందులో నష్టం వచ్చే యూనిట్‌ను

తీసుకొని, నష్టంరాని యూనిట్‌ను తీసుకోడానికి మీరు ఎందుకు వెనకాడుతున్నారో అర్థం కావడంలేదు. మీరు లోగడ దానిని ఏ విధంగా తీసుకున్నారో అదేవిధంగా దీనిని కూడా తీసుకొని ఆ రైతాంగానికి ఆ వర్కర్సుకు దారి చూపించమని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం నిరుడు షుగర్ కేన్‌కు ఎంత ధర ఇచ్చారో ఈ సంవత్సరంకూడా అంతే ఇవ్వవలసిన బాధ్యత ఉందని చెప్పింది. కానీ మా ఉయ్యూరు కె. సి. పి. షుగర్ ఫ్యాక్టరీ – కేంద్రప్రభుత్వానికి 2 కోట్ల 80 లక్షల ఇన్‌కమ్ టాక్సు కడుతూ ఉంటుంది – కానీ ఇప్పటికి మాకు ఇచ్చినరేటు రు. 115 లే. ఇంకో రు. 5 ల రేటు ఇస్తాము అన్నారు. ఇంకా రు. 5 రావలసియుంది. ప్రభుత్వం దాని గురించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

## తవుడు ఎగుమతి

ఈరోజు తవుడు రేటు వడ్లరేటు కన్నా పెరిగిపోయింది. రైస్ బ్రాన్‌లోంచి ఆయిల్ తీసే ఎక్స్‌ట్రాక్షను ప్లాంట్లు మనకి ఉన్నాయి. మన స్టేటు యొక్క రిక్వయిర్‌మెంట్సు మానుకొన్నతరువాతనే మిగతా చోట్లకి ఎక్స్‌పోర్టు చేయమని మనవి చేస్తున్నాను లేకపోతే రైతాంగము చాలా బాధపడవలసి ఉంటుంది. అంతే కాకుండా ఇన్ని వందల కోట్ల రూపాయలతో ఉన్న డెయిలీ డెవలప్‌మెంటు కార్యక్రమానికి పెద్ద విఘాతమని కూడా మనవి చేస్తున్నాను.



## చర్మ పరిశ్రమ

ఆంధ్ర ప్రదేశ్ లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ బాలన్సుషీటు సభ ముందు పెట్టారు. ఇది చూసి చాలా సిగ్గుచెందాలని మనవి చేస్తున్నాను. దీనిని ఏ విధంగా ఈ హనువుస్ ఆమోదించాలని నేను మనవి చేస్తున్నాను.

కొన్ని మీరు అనుమతిస్తే విషయాలు మీ దృష్టికి తీసుకువస్తాను. ఇందులో ఒక్కటి కూడా బాధ్యతగా నిర్వర్తించలేదు. ఆడిటర్సు రిపోర్టులో ఈ విధంగా ఉంది.

"As a Corporation and that too a Government Corporation even without having necessary stocks on hand to issue such bills and inflate sales to an extent of Rs. 2,14,063 is reprehensible and illegal".

తరువాత

"That by this one transaction the Corporation has understated its loss by Rs. 2,14,063. The Chief Executive of the Corporation should be charged with the issue of wrong sale bills with an intent to delete the losses for the year".

అట్లాగే గుడ్సు ట్రాన్స్‌ఫర్ విషయంలో షోరూము లెక్కలకు, హెడ్ ఆఫీసు లెక్కలకు సంబంధము లేక దాదాపు రు. 23, 134 తేడా

వచ్చింది. అట్లాగే ప్రతి విషయము ఇలాగే ఉంది. తమకు ఖాళీగా ఉన్నప్పుడు ఒకసారి చూడండి. ఇవి అన్నీ చెప్పాలంటే టైము లేదు. ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కార్పొరేషను పెడితే వారు బాధ్యత లేకుండా ఉంటున్నారు.

"The Corporation is not aware of these shortages till our Audit took place and even now no attempt is made to find out and reconcile these excess shortages, This calls for a thorough investigation,"

ఎంత ఏడ్వర్స్‌గా స్ట్రిక్చర్స్ పాసు చేశారో ఇండస్ట్రీస్ మంత్రి గారు చూసి ఈ కార్పొరేషన్ వ్యవహారములను విచారించే దానికి ఒక హౌవుస్ కమిటీని వేయాలని మనవి చేస్తున్నాను.

## పంచుకు తిన్నారేమో !

Such glaring irregularities are committed in this LIDCAP.

ఇది ప్రజలను ఉద్ధరించేదిగా కనిపించడం లేదు. ఇందులో ఉన్న వారు ఏమయినా పంచుకొని తిన్నారేమో! ఐ.ఏ.యస్ ఆఫీసర్లు కూడా ఈ బోర్డ్ ఆఫ్ మేనేజిమెంటుతో ఉన్నారు. సీనియర్ ఎకౌంట్సు ఆఫీసర్లకు పెద్ద జీతాలేఇచ్చి పెట్టి ఉంటారు. కాని వారు తమ యొక్క కనీస కర్తవ్యాన్ని కూడా నిర్వర్తించలేదంటే ఇది చాలా సిగ్గుపడవలసిన విషయము.



అంతే కాకుండా ఈ కార్పొరేషన్ వేరే ప్రయివేటు సంస్థలతో, అవంతి కార్పొరేషన్‌తో కలసి కొన్ని లక్షల రూపాయలు షేర్లుగా తీసుకోబడ్డాయి. ఇది ఎందుకు జరిగిందో అన్నది నాకు అర్థంకావడం లేదు.

సింగరేణి కాలరీస్ విషయంలో ఈ విషయం చెప్పారు.

"We are not satisfied with the way in which it was mentioned. This represents only part of the expenditure in connection with the VIPs visits on 25th December 1976, on 25th December 1976, it is about Rs. 5,65,724."

ఇందులో వర్క్‌మెన్, స్టాఫ్ వెల్‌ఫేర్ కోసమని రు. 4.9 వేలని చూపించారు. దీనిలో క్లారిఫికేషను ఇచ్చారు. ఇవి ఇంటర్ కేస్ట్ మేరేజస్ కోసమట. అటుపోయే అమ్మాయిని, ఇటుపోయే అబ్బాయిని తీసుకువచ్చి పెళ్ళిచేశామనడం - వారు మరునాటికి కూడా కాపురం చేస్తూ ఉండరు. ఇలాగ ధనం దుర్వినియోగం చేశారు.

## నష్టానికి కారకుడు

ఈ విధంగా అక్కడ ఉన్న మేనేజింగు డైరక్టరు బి. యస్. రామన్‌గారు చేస్తూ ఉంటే, ఆయన టెరమ్ ఎక్స్‌టెండు చేయాలన్న ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్ల ప్రజానీకానికి చాలా అన్యాయం చేసిన వారవుతారని మనవి చేస్తున్నాను. సి. డి. యస్ రిఫండు కోసం కాశయ్యగారు సంతకం చేసిన పాపానికి, మహా పాపానికి ఆ వర్క-

ర్పుకు సి. డి. యస్. ఇవ్వడం ఆలస్యం చేయడం వల్ల స్ట్రైక్ చేసే పరిస్థితి వచ్చిరు. 56 లక్షలు నష్టానికి కారకులయిన ఈ బి. యస్. రామన్‌గారికి మీరు టెరమ్ దయచేసి ఎక్స్‌టెండు చేయకూడదని మనవి చేస్తున్నాను.

---

## సిమెంటు

---

సిమెంటు కంట్రోలు విషయం గురించి ఇందులో వ్రాశారు. విజయవాడలో ఆంధ్ర సిమెంటు కంపెనీ ఉంది. దానిని మార్వాడీలు తీసుకున్నారు. మా కృష్ణా జిల్లాలో వారు సిమెంటు అమ్మకం లేదు. అసలు 50 శాతం సిమెంటు ఆ జిల్లాలోనే అమ్మి మిగతాది వారు ఎక్స్‌పోర్టు చేసుకోవచ్చు. కాని దురదృష్టం ఏమిటంటే ఇది కలకత్తా, బొంబాయి మార్కెట్లకు పంపబడుతోంది. వారు తమ బంధువులను, తమ మనుషలను ఏజంట్లుగా చేసుకొంటున్నారు.

They are making millions of rupees while at same time taxing consumers in Krishna District by not supplying at fair price.

కాబట్టి దీనిమీద ఎంక్వయిరీ వేయించి అసలు ఎంత సిమెంటు తయారయింది. ఎంత సిమెంటు కృష్ణా జిల్లాలో ఏ ఏ డీలర్స్‌కు ఇచ్చినది విచారణ చేయించి కన్స్యూమర్సుకి తగిన మేలు చేయాలని కోరుతున్నాను.



ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఆడిట్ రిపోర్టు రాలేదు. అన్నారు. రు. 258 లక్షలు టర్నోవర్ చేశాము. లాస్ రు. 44 లక్షలు అన్నారు. మరి ఇటువంటి పరిస్థితులలో ఏదైనా చెపితే విమర్శ అనుకోకుండా ఇంక భవిష్యత్తులో ఇటువంటివి ఏమీ జరక్కుండా మన రాష్ట్రం కొన్ని మంచి పరిశ్రమలను పెట్టి రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి మంచి కార్యక్రమాలను తీసుకోవాలని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.
20-9-1978

---

# ఎమర్జన్సీ అత్యాచారాలపై చర్చ

మా మిత్రుడు జంగారెడ్డిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ అనధికార తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఎందువల్లనంటే భారతదేశ చరిత్రలో ఒక అత్యంత చీకటితో కూడినటువంటి, దారుణమైన ఆ చరిత్ర తిరిగి భవిష్యత్తులో మళ్ళీ పునరావృతం కాకూడదు. లోగడ అత్యవసర పరిస్థితి కాలంలో విస్తృతమైనటువంటి అధికారాలను యధేచ్ఛగా అనుభవించి దేశంలో ఉన్నటువంటి మొత్తం 56 కోట్లమంది ప్రజానీకం యొక్క ప్రాథమిక హక్కులను పౌర స్వాతంత్ర్యాలను హరించి తమ ఇష్టము వచ్చినట్లుగా చేసినటువంటి పరిస్థితి భవిష్యత్తులో మళ్ళీ పునరావృతం కాకుండా ఉండాలి అంటే గతములో తప్పు చేసి



నటువంటి వ్యక్తులు వారు లోగడ ఎటువంటి ఉన్నతమైన పదవులలో ఉన్నా వారు ఎవరెవరు ఏయే పదవులలో ఉన్నప్పటికి ఎటువంటి అధికారాలు అనుభవించినప్పటికి అటువంటి వారికి అందరికీ కూడా సరి అయినటువంటి శిక్ష పడిన రోజునే భవిష్యత్తులో మళ్ళీ అటువంటి విధంగా నియంతృత్వంగా వ్యవహరించేదానికి అవకాశం లేకుండా పోతుంది.

## తప్పుడు కారణాలు

మొట్టమొదటిలో అత్యవసర పరిస్థితి విధించినప్పుడు దానికి ఒక కారణం చెప్పారు. దేశంలో అంతరంగిక కల్లోలముతో దేశం యొక్క సమగ్రతే ఛిన్నాభిన్నం అయ్యేటటువంటి పరిస్థితి ఉండడంవల్ల ఈ అత్యవసర పరిస్థితి విధించవలసి వచ్చిందని చెప్పి ఆ నాడు ప్రభుత్వం చెప్పిన విషయం మీకు తెలుసు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వంనుంచి వచ్చినటువంటి ఏ రిపోర్టు చూసినా రికార్డులను తిరగవేసి చూసినా దేశంలో ఎక్కడకూడా శాంతి భద్రతలకు దేశ సమగ్రతకు భంగము అయినటువంటి అల్లకల్లోలము అయినటువంటి పరిస్థితి లేదు అనేది మనకు కనపడుతూ ఉంది. కాని కేవలము ఒక వర్గము యొక్క అధికారాన్ని కాపాడడం కోసం దానిని అలహాబాదు హైకోర్టు ఇచ్చిన తీర్పుయొక్క ఫలితంగా ఉత్పన్నం అయినటువంటి పరిస్థితి నుంచి ప్రజానీకము యొక్క ఆందోళనను మరలించడానికిగాని దృష్టిని మరలించడానికి తన యొక్క స్థానాన్ని స్థిరం చేసుకుంటానికి పూనుకున్న ఈ పరిస్థితివల్ల ఈ దేశంలో లక్షలాదిమంది పేదవాళ్ళయొక్క

గుడిశెలు నేలకూలిపోయినవో మీకు తెలియనిదికాదు. ఒక్క ఢిల్లీ నగరంలో లక్ష 50 వేలు పూరిళ్ళుగాని పెంకుటిల్లుగాని నేలపాలు అయిపోయాయి. మేము ఢిల్లీ వెళ్ళినప్పుడు చూసినాము. అక్కడ రామలీల మైదానం దగ్గరలో ఈ రోజుకికూడా అట్లాగే కనబడుతూ ఉంది. బుల్ డ్రోజర్లు పెట్టి ఆ పూరి గుడిశలమీదనుంచి ఆ పెంకుటిళ్ళ మీదనుంచి, ఆ మట్టి గోడలతో కట్టినటువంటి ఇళ్ళమీదనుంచి అందులో మనుషులు బయటికి రాకముందే వాళ్ళ సామాను గట్రా బయటికి తీసుకోకముందే బుల్ డ్రోజర్లుపెట్టి త్రొక్కించేసి అనేకమంది మరణాలకు కారణభూతమైనటువంటి పరిస్థితులు మీకు తెలియనివి కాదు.

## ఈ దారుణాలన్నీ పేదప్రజలకోసమా?

ఇందులోకూడా చాలామంది మిత్రులు ఆరోజు ఢిల్లీలో ఉండవచ్చు. అటువంటి వారు దానిని చూసి అంటారు. మాజీ ప్రధానమంత్రి గారి కుమారుడు ఫ్యాక్టరీకి వెళ్ళే సమయంలో అక్కడ తనకారు కొద్దిగా స్లోచేసుకోవలసిన పరిస్థితి రావడం మూలంగా అక్కడ కటేశ్వరం అనే గ్రామంలో 139 ఇళ్ళుగాని చిన్నచిన్న ఫ్యాక్టరీలనుకాని ఆ రోడ్డుకు దగ్గరలో ఉన్నవాటిని నేలకూల్చేటువంటి పరిస్థితి జరిగింది. వారియొక్క నాయకురాలు- వారికి అభిమానం ఉంటే ఉండవచ్చు - కేవలం వారు పేద ప్రజలను ఉద్ధరించడం కోసమే పనిచేసిందనే వాదం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నాను. ఫ్యామిలీ ప్లానింగ్ అక్కరలేదని ఎవరూ అనడంలేదు. షా కమీషన్‌కు ఇచ్చిన టరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో కూడా అది చాలా స్పెసిఫిక్‌గా ఉంది. ఈనాడు జనతా ప్రభుత్వంకూడా



ఫ్యామిలీప్లానింగ్ అమలుచేయడం మానుకోలేదు. చేయవద్దని చెప్పడం లేదు. ఈరోజు ఆ ప్రభుత్వానికి కూడా కుటుంబనియంత్రణ అపరేషన్లు చేయాలనే కార్యక్రమం ఉంది. అయితే స్వచ్ఛందంగా ప్రజలను ఒప్పించి, వాళ్ళలో చైతన్యం తీసుకువచ్చి, వాళ్ళంతటవాళ్ళు వారి కుటుంబశ్రేయస్సు, దేశశ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని, వారు ఐచ్ఛికంగా వచ్చి కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుకునే పరిస్థితినే కల్పించారు తప్పితే లోగడ ప్రభుత్వ హయాంలాగా పెళ్ళికాని వారికి కూడా ఆపరేషన్లు చేసే దుస్థితి ఈనారులేదు. లోగడ ఢిల్లీ వెళ్ళినప్పుడు టేక్సీలో వెళ్ళినా, ఆటోలో వెళ్ళినా, మీరు ఎక్కడినుంచి వచ్చారు అంటే, ఆంధ్రనుంచి వచ్చాము అంటే మమ్మల్ని హోటలులో ఉన్న సర్వరుకూడా ఎగతాళి చేయడం జరిగింది. ఒక టేక్సీ డ్రయివరు చెప్పాడు తన సంగతి మాకు. అతనికి 60 ఏళ్ళ వయసు ఉంది. అతనికి పిల్లలు లేరు. కానీ ఎమర్జన్సీ కాలంలో అతన్ని పట్టుకొని బలవంతంగా ఆపరేషన్ చేసిన సంగతి అతను చెప్పాడు. అట్లాగే మన రాష్ట్రంలో కూడా కొన్ని సందర్భాలలో జరిగింది. కాకపోతే ఉత్తరాదిలో జరిగినంత విచ్చలవిడిగా జరగలేదు. కానీ మన రాష్ట్రంలో కూడా ఇటువంటి దారుణ కృతాలు జరుగక పోలేదు.

## వేలాది మంది మరణించారు

ఇంకా కొంతకాలం పోతే అంత విస్పంగా అయేదేమో, ఇంతలో ఎన్నికల ప్రకటన చేయడం, ఆగడం జరిగింది. ఆ సందర్భంలో దేశంలో అనేక వేలమంది చచ్చిపోయారు. మామూలుగా ఆస్పత్రులలో

అపరేషన్ చేసేప్పుడు రోజుకు 10, 20 చేస్తారు. ఒక వందమందిని తీసుకువెళ్ళి బందిలిదొడ్డిలోకి తోసినట్లు తోలి ఒక మనిషికి చేసిన కత్తుల తోనే, పనిముట్లతోనే ఇంకొక మనిషికి ఆపరేషన్ చేస్తే ఏమవుతుంది? అనేక వందలమంది, వేలమంది చచ్చిపోవడం జరిగింది. ఆ చేసిన ఆపరేషన్లు ఫైల్ అయిపోయి వారంతా కూడా శారీరకంగా ఆశక్తులై పోవడం, ఆ కుటుంబాలలో విపరీతమైన మనస్తాపం, బేదం కలగటం కూడా జరిగింది. ఇటువంటివారిపై మనం సరైన చర్యతీసుకోకపోతే భవిష్యత్తులో వారికి గుణపాఠం నేర్పినట్లు ఎట్లా అవుతుంది?

## ప్రెస్సు సెన్సారు

ఇప్పుడు ఇక్కడ నేను మాట్లాడేది ప్రెస్సువారు వింటున్నారు. దాంట్లో వారికి ఇష్టంవచ్చినంత పేపర్లలో వ్రాస్తారు. కాని అత్యవసర పరిస్థితి కాలంలో ఈ అసెంబ్లీలో గాని, పార్లమెంటులో గాని మాట్లాడి నటువంటి వాటిలో ఏమన్నా ప్రజలకు సంబంధించినవి గాని, అప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా గాని ఒక్కమాట పత్రి కలలో వచ్చిందా? ప్రెస్సు సెన్సారు పెట్టి దేశంలో ఏ మూల ఏమి జరుగుతున్నది ఎవరికి తెలియకుండా చేశారు. ధరలు ఒక పావలా తగ్గితే పేపర్లో వచ్చేది గాని, ఒక్క పైసా పెరిగినా వచ్చే పరిస్థితి జరగలేదు. అత్యవసర పరిస్థితి కాలంలో విజయవాడలో ధాన్యం ఉత్పత్తిదారుల సమావేశం ఒకటి పెట్టుకుంటే దానికి ఈనాడు స్టేటు మంత్రిగా ఉన్న భానుప్రతాప్‌సింగ్‌గారు వస్తే. ప్రతిపక్షానికి చెందిన ఒక రాజ్యసభ సభ్యుడు వచ్చి పాల్గొన్నాడు కాబట్టి దానిని బ్లాకు చేసేశారు. చివరికి ఆయన మాట్లాడింది ఒక ముక్క కూడా రాకుండా చేసేశారు.



## నాటకం పై నిషేధం

మా ఉయ్యూరు దగ్గిర యాకమూరులో మార్క్సిస్టు పార్టీకిచెందిన వ్యవసాయ కార్మిక సంఘం ఒక కార్యక్రమం పెట్టుకుంటే, వారు ఒక డ్రామా వేసుకోవాలి. పబ్లిక్ మీటింగు పెట్టుకోవాలంటే పబ్లిక్ మీటింగ్ ఎలా చేయలేదు. ఆఖరికి మా పిల్లలు డ్రామా వేసు కుందామంటే కూడా వప్పుకోలేదు. వీళ్ళు ఈనాడు ప్రజాస్వామ్యం గురించి చెపుతుంటే మేము పాఠాలు నేర్చుకోడం చాలా విచార కరం. ఈ పత్రికా స్వాతంత్ర్యం కోల్పోవడం మూలానే, పత్రి కలలో వాస్తవ విషయాలు మీ దృష్టికి తెలియకపోవడం మూలంగానే ప్రజలలో తీవ్ర అసంతృప్తి పేరుకొనివుండి, దేశం మొత్తానికి మొత్తం అట్టుడికినట్లు ఉడికిపోయి ఉంది. మనం గెలిచేస్తామని ఎన్నికలు పెట్టడం, దానియొక్క పరిణామాలు మనకు తెలుసు. లోగడ దుశ్చర్యలు చేసినవారు ఈనాడు అయినా గమనంలో పెట్టుకున్నారో లేదో నాకు తెలియదు. ఇప్పుడు అసెంబ్లీలో మనం ఎనిమిదిన్నర నుంచి తొమ్మిది న్నర వరకు ప్రశ్నోత్తరాలు కాలం పెట్టుకుంటున్నాము. కానీ అత్యవ సర పరిస్థితి కాలంలో పార్లమెంట్‌లో క్వశ్చన్ అవర్ కూడా తీసేశారు. ప్రభుత్వానికి అనుకూలమైన బిల్లులు తప్పితే, వారికి కావలసిన బిజినెస్ తప్పితే, ప్రతిపక్షాలవారివి ఒక్కటి కూడా అందులో ప్రవేశపెట్టడానికి వీలులేకుండా అన్నీ మార్చేశారు.

## రబ్బరు స్టాంపులు

కానీ విచిత్రం ఏమంటే కొన్ని సందర్భాలలో ప్రజలకు కావలసిన వాటిలో, ప్రజలకు మేలుజరిగేవాటిలో మీరంతా కూడా అడ్డం వస్తున్నారు. కోర్టులు అడ్డం వస్తున్నాయి అని ఇందాక ఒక మిత్రుడు చెప్పాడు. కాని కేవలం ఒకే ఒక రోజులో 40వ రాజ్యాంగ సవరణ బిల్లు ఈ ప్రధానమంత్రిగారికి, ప్రధానమంత్రితో పాటుగా – రాచపీను గలకు ప్రక్కన కోడు ఉండాలి కదండి – అధ్యక్షుడుకు, వైస్ ప్రెసిడెంటుకు ప్రత్యేకంగా ఈ ఎలక్షను వ్యవహారాలలో వేరే కోర్టు ఏర్పాటు చేస్తామనే ఒక ఎమెండ్‌మెంట్ పెట్టి లా కమిషన్, ఎలక్షన్ కమీషన్ వారియొక్క స్కోప్ తీసివేసి ఎమెండ్‌మెంట్ పాసుచేశారు. ఎందుకంటే 10 వ తారీఖున సుప్రీం కోర్టులో హియరింగ్‌కు రాబోతున్నది. కాబట్టి ఈ ఎమెండ్‌మెంట్ 7వ తారీకున పెట్టి ఒక్కరోజులో పాసుచేసేశారు. 11 గంటలకు కాగితాలు టేబిల్‌మీద పెట్టారు. 11-08 నిమిషాలకు మంత్రి మూవ్ చేశారు. 1-50 నిమిషాలకు దానిని ఆమోదించి రాజ్యాంగ సవరణ పాసుచేసేశారు. దానితోపాటు ఇక్కడ ఉన్నాయికదా రబ్బరు స్టాంపులు అక్కడక్కడా రాష్ట్ర ప్రభుత్వాలు, వారు 8వ తారీకునే సమావేశాలు జరిపి 8వ తారీకునే దానిని పూర్తిచేసి పంపించమన్నారు. పోనీ ఇంత చేసినా సంతృప్తి చెందలేదు మళ్ళీ 9వ తారీకున రాజ్యసభను అప్పటికప్పుడు పిలిచి దాంట్లో 41వ సవరణ పెట్టారు. దాంట్లో క్రిమినల్ ప్రొసీడింగ్సు ప్రధానమంత్రికి, ప్రెసిడెంట్‌కు ఎగైనెస్టుగా పెట్టడానికి వీలులేదనే ఇంకో సవరణ పెట్టుకొని అప్పుడు 10వ తారీకున కోర్టుకు



వెళ్ళారు. రాజ్యాంగాన్ని ఈ విధంగా తమయొక్క ప్రయోజనాలకోసం ఇష్టము వచ్చినట్లు మార్చేశారు (ఇంటరప్షన్సు)

విచిత్రం ఈ అత్యవసర పరిస్థితి ప్రవేశపెట్టినప్పుడు మంత్రివర్గ సభ్యులను సంప్రదించలేదు. ఉన్నతాధికారులను సంప్రదించలేదు, తనకుగా తాను ఒక నిర్ణయం తీసుకొని రాష్ట్రపతిగారికి.

## నియంతృత్వానికి తావివ్వం

ఇది మన దేశములోనేకాదు. ఇందాక జనతాపార్టీ ఉపనాయకులు జైపాల్‌రెడ్డిగారు చెప్పినట్లు ఇతరదేశాల అనుభవం కూడా మనము చూస్తే, జర్మనీలో హిట్లరు ప్రజలను, రాజ్యాన్ని కాపాడటం కోసం పౌరహక్కులను, స్వాతంత్ర్యాన్ని పొందుపరచినటువంటి రాజ్యాంగ భాగాలను తొలగించేటటువంటి విధంగా అప్పటి అధ్యక్షులచే సంతకము పెట్టించడం తరువాత వర్ల్డువార్‌లోకి తీసుకువెళ్ళి దాదాపు 25 ఏళ్ళ వరకు మరల సవరించుకోలేనటువంటి విషయాలను మనము దృష్టిలో పెట్టుకొని ఇలాంటి నియంతృత్వ పరిస్థితులకు మన దేశములో తావు ఇవ్వని విధంగా మనము చేయవలసి ఉంటుంది. రిజర్వు బ్యాంకు కాని, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా కాని కొన్ని వందల కోట్ల రూపాయలతో వ్యవహారాలను నడుపుతూ అవి అత్యంత బాధ్యతాయుతమైన వ్యక్తుల చేత నిర్వహించవలసినటువంటివి. ఈ అత్యవసర పరిస్థితి కాలములో కె. ఆర్, పూరీగారిని రిజర్వు బ్యాంకుకు గవర్నరుగా అప్పటి ఫైనాన్సు మినిస్టరు అయినటువంటి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారిని సంప్రదించ

కుండా, అసలు ఫైనాన్స్ మినిష్టరుగారు ఆయన పేరు పేనల్‌లో పంపించడం లేకపోయినా, నియమించడం జరిగింది. అలాగే శ్రీ టి. ఆర్. వరదాచారిగారిని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా చైర్‌మన్ అండ్ మేనేజింగు డైరక్టరుగా నియమించారు. ఇటువంటి వ్యక్తులను అప్పాయింటుమెంటు అడ్‌హాక్‌గా చేయడంవల్ల వారు కొంతమంది వ్యక్తులకు ఆర్థిక సహాయమును అందించినటువంటి కథలు కొన్ని జరిగాయి. మా మిత్రుడు ఒకాయన మాట్లాడుతూ కోర్టుల విషయం చెప్పారు. కోర్టుల విషయంలో జడ్జీలు కొంతమంది ఇచ్చినటువంటి తీర్పులు అప్పుడు ఉన్న ప్రభుత్వానికి అనుకూలంగా లేక-ఉదాహరణకు కులదీప్‌నయ్యర్ కేసులో చూసినట్లయితే ఆర్. యస్. అగర్వాల్ అనే ఢిల్లీ హైకోర్టు జడ్జిని రివర్టుచేసి సెషన్సు కోర్టులో వేశారు. అట్లాగే ఇక్కడ హైకోర్టులో ఉన్న ఛీఫ్ జస్టిస్ గారిని గుజరాత్ హైకోర్టుకువేసి అక్కడి దివాన్‌గారిని ఇక్కడ వేయడం జరిగింది. (ఇంటరప్షన్స్)

## అధికార దుర్వినియోగం

ఈ విధంగా ఆఖరుకు విచిత్రమేమిటంటే కోర్టు తీర్పు పేపరులోకి రాకుండా చేశారు. 'భూమిపుత్ర' పేపర్ విషయంలో తీర్పు వచ్చిన దానిని సెన్సార్ చేయడానికి వీలులేదని మళ్ళీ జడ్జిమెంటు ఇవ్వవలసిన దౌర్భాగ్య పరిస్థితి కాలములో హద్దుమీరి వ్యవహరించి తమ అధికారాన్ని దుర్వినియోగం చేసి నియంతృత్వంలోకి నెట్టి ప్రజలయొక్క ధన మాన ప్రాణాలను అన్నిటిని కూడా హరించివేసి, పౌరహక్కులను



కుదించి వేసి, కొన్ని లక్షలమంది ప్రజలను నానాయిబ్బందులుపెట్టి, కొన్నివందల మందిని చంపేసి, కొన్ని వేలమందిని చిత్రహింసలపాలు పెట్టి వారిని, లారెన్సు ఫెర్నాండెస్, స్నేహలతారెడ్డిగారిని హింసలు పెట్టినటువంటివారిని .... (ఇంటరప్షన్)

మీకు ఈ వేళ ఈస్వేచ్ఛ వచ్చింది అంటే, ఈ రోజున ఇక్కడ మీరు స్వేచ్ఛగా మాట్లాడుతూ అన్నారు అంటే మా ప్రభుత్వం వల్లనే. మా ప్రభుత్వం రాకపోతే మీరు మాట్లాడగలిగేవారు కాదు. అందుకు మాకు కృతజ్ఞులుగా వుండాలని మనవి చేస్తున్నాను. షా కమిషన్ వారు ముద్దాయిలుగా పేర్కొన్న వ్యక్తులనందరిని అతి త్వరలో విచారణచేసి వారికి తగినటువంటి శిక్షను విధించి భవిష్యత్తు తరానికి గుణపాఠంగా, హెచ్చరికగా చేయాలని ఈ తీర్మానాన్ని బలపరుస్తూ శెలవు తీసుకుంటున్నాను. (ఇంటరప్షన్స్)

# శాంతి భద్రతలు

మన హోమ్ శాఖామాత్యులు సమర్పించిన వివరణలో శాంతి భద్రతల పరిస్థితి అదుపులో ఉంది, సంతృప్తికరంగా వుందని వారు తెలవివ్వడం ఆత్మవంచనే కాకుండా పరవంచన కూడా అవుతుందని నేను చెప్పక తప్పదు. ముఖ్యంగా, ఈ నగరములో ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి రెండుసార్లు విపరీతమైన అల్లకల్లోలము చెలరేగి అనేక రోజుల తరబడి కర్ఫ్యూ విధించవలసిన పరిస్థితి రావడం, మీదు మిక్కిలి దాదాపుగా కొన్ని రోజులపాటు ప్రతిరోజూ పేపరు తీయగానే రేప్ న్యూసే. ప్రతి రోజూ రేప్ చేసేటటువంటి దౌర్భాగ్యకరమైనటు వంటి సంఘటనలు జరుగుతూవుంటే, అరాచక శక్తులు అటువంటి దుర్మార్గాలను చేస్తూ ఉంటే వారికి సరయినటువంటి శిక్షలువేసి ఇటు వంటి సంఘటనలు జరక్కుండా అరికట్టవలసిన ప్రభుత్వం సరయినటు



వంటి చర్యలు తీసుకోలేదని మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు మిత్రులు కె. జగన్నాథపురం విషయంగురించి చెప్పారు. నేను దాని మంచిచెడ్డలలోకి వెళ్ళడంలేదు,

## సజీవ దహనం

అక్కడ ఆ సంఘటనతో ఏ విధంగాను సంబంధం లేనటువంటి పేదస్త్రీ, ఆమె బిడ్డ సజీవ దహనం చేయబడడం జరిగింది. ఈ ప్రభుత్వానికి పారెలెల్‌గా అక్కడ ఒక ప్రభుత్వం నడుస్తున్నదని ఈ ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పటికి కూడా సకాలంలో చర్యలు తీసుకోక పోవడంవల్ల మిత్రులు చెప్పినట్లు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. అటువంటి శక్తులను అదుపులో ఉంచవలసిన అవసరం ఉన్నది. ఈ ప్రభుత్వం అటువంటి చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను. ప్రధానమైన బాధకరమైన విషయం ఏమంటే 30 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలకు పోలీసు శాఖకు మధ్య అగాధం నానాటికి పెరిగిపోతున్నది తప్ప తగ్గడంలేదు. లోగడ బ్రిటిష్ గవర్న్‌మెంట్ ఉండగా పోలీసులు బ్రిటిష్ గవర్న్‌మెంట్ యొక్క ఏజంట్స్ ఈ నాడుకూడా ప్రభుత్వం యొక్క ఏజంట్స్ అని సానుభూతిగా మనలను అర్థంచేసుకునే వారు కాదు అనే అభిప్రాయం వున్నది.

## పోలీసులపై ద్వేషభావం

సర్వ సాధారణంగా పోలీసు కానిస్టేబుల్స్ విషయం చూసుకుంటే ఎవరైనా పెద్ద షావుకారు, రైతు, రాజకీయ నాయకుడు వెడితే సర్,

సర్. అని చేతులు నలుపుతూ మాట్లాడుతారు. చాలా సామాన్యమైన వాడు వెడితే అవహేళనగా, లెక్కలేకుండా మాట్లాడుతూ వుంటారు. ఆదే రిక్షావాడు వెడితే అమ్మా, అని బూతులు, యింకా పరుషమైన భాష మాట్లాడుతారు. సామాన్య ప్రజలలో వీళ్ళమీద ద్వేషభావం కలుగుతున్నది. పోలీస్ సైడ్ నుంచి ఒక చిన్న పొరపాటు రాగానే ఏం యిట్లా చేశారు. అని విరుచుకు పడిపోవడం జరుగుతున్నది. నాణెమునకు రెండు ప్రక్కలు ఉంటాయి. అట్లాగే పోలీసువారి పరిస్థితి అర్థం చేసుకోవాలి. ఏ శాఖలోనైనా ప్యూన్‌కు యిచ్చే గౌరవం కూడా పోలీసు వారికి యివ్వడంలేదు. మాకు యిచ్చిన సమాచారముకూడా 180 రూపాయల స్కేల్ వారికి వున్నది. బ్యాంకులో ఒక ప్యూన్‌కు 8 గంటలు పనిచేసి 400 రూపాయలు తెచ్చుకుంటూ అంటే వీరు రోజుకు 10 గంటలు పనిచేసి యింటికి వెళ్ళేటప్పుడుకూడా ఊరికే వెడతాడా యింటి దగ్గర ఉంటాడా అని బాధ్యతగా స్టేషన్‌లో తెలియజేసి వెళ్ళేవాడికి 180 రూపాయలు యిస్తే తన బాధ్యతలు ఎలా నెరవేర్చగలడు? అతని భార్య ఇస్త్రీ బట్టలు వేసుకోకపోయినా మంచి ఉతికిన బట్టలు వేసుకొని పిల్లలతో భర్తతో సినిమాకు వెళ్ళాలని కోరుకోవడం సహజం. వారికి అటువంటి అవకాశం లేకుండా పోతోంది. ట్రావెలింగ్ ఎలవెన్స్ విషయం యిందాక మిత్రులు చెప్పారు. పరిస్థితి బాగా లేక ఎక్కడ మనిషి దొరుకుతాడా, లోపలకు తీసుకువచ్చి వేద్దామా, 10 రూపాయలు పుచ్చుకుందామా అనే పరిస్థితి ఏర్పడుతున్నది. ఈ హౌస్‌లో అనేక సందర్భాలలో మనం వాళ్ళను నిందిస్తున్నాము. తప్పు చేసినప్పుడు నిందించాలనే మాట వాస్తవమే. మౌలికంగా ఈ పరిస్థితులు రావడానికి కారణాలు



ఏమిటి? అని అర్థం చేసుకోకపోతే పరిపాలనలో చాలా ప్రధానమైన అంగం కాబట్టి వారిని గురించి సరిగా అర్థం చేసుకోవాలి.

## అత్యవసర పరిస్థితిలో అత్యాచారాలు

ప్రత్యేకించి యిటువంటి కాలంలో పోలీసు శాఖమీద పోలీసు అధికారుల మీద ప్రజానీకంలో ఏర్పడిన ద్వేషం అనండి, జుగుప్స అనండి. దానికి కారణం, కొంత కాలం క్రిందట 19 మాసాల పాటు 56 కోట్ల ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు హరించి లక్షలాది మంది ప్రజలను విచారణ లేకుండా జైలులో పెట్టి చేసిన అత్యాచారాలు, ప్రజలను హింసలుపెట్టి, ఒకే గర్భమున పుట్టిన సోదరి సోదరులను, సోదరుల ముందరే వివస్త్రులను చేసి హింసించిన విషయాలు, సంతానం కలగిన వారికి శస్త్ర చికిత్సలు చేయించడం, 60, 70 ఏళ్ళు వచ్చిన వారికి బలవంతంగా ఆపరేషన్స్ చేయించడం, యివన్నీ యిన్‌డైరక్టుగా ప్రభుత్వం మీద ఏర్పడిన అసంతృప్తి, వారికి పోలీసువారు సహాయపడినారు అనే అభిప్రాయంతో పోలీసులన్ను వాటితో కలిపి చూస్తున్నారు తప్ప విడదీసి చూడకపోవడం వల్ల అసంతృప్తి పెరుగుతూ ఏ చిన్న సంఘటన జరిగినా ప్రజలు వారి మీద విరుచుకుపడే పరిస్థితి ఏర్పడుతున్నది.

## సిబ్బంది పెరగలేదు

బ్రిటిష్ వారి కాలంలో ఆ రోజున ఒక స్టేషన్‌లో సిబ్బంది సంఖ్య ఎంతో ఈ రోజుకూడా అంతే. పల్లెటూళ్ళలో ఏదైనా తగాదాలు జరిగితే నూటికి 90 కేసులు పెద్ద మనుష్యుల ద్వారా పరిష్కారం చేసుకొనే వారు. 10 కేసులు పోలీసుల స్టేషన్‌ల దాకా వచ్చేవి. ఇవ్వాళ నూటికి 90 కేసులు స్టేషన్‌కు వస్తున్నాయి. పోలీసు స్టేషన్‌మీద పనిభారం పెరిగింది. ఆనాడు ఎంత సిబ్బంది వున్నదో ఈనాడు అదే సిబ్బంది వున్నది. బ్రిటిష్ వారి కాలంలో పోలీసు సబ్‌యినస్పెక్టర్‌కు గుఱ్ఱం ఉండేది. ఆ గుఱ్ఱానికి మేత వుండేది. ఈనాడు సైకిల్‌కు గతిలేదు. మోటార్ సైకిల్ కావాలని యిందాక మిత్రులు చెప్పారు. సహజంగా నేరం జరిగిన తరువాత పోలీసు స్టేషన్‌కు తెలియడానికే కొంత టైమ్ పడుతుంది. తెలియగానే వెళ్ళడానికి వీలు లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

## కనీస సౌకర్యాలు కలిగించాలి

కాబట్టి వారికి సైకిల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఏ స్టేషన్‌లో టైప్ రైటర్ వున్నది? కాగితాలు యిస్తున్నారు? పెన్సిల్స్ కూడా యివ్వడం లేదు. స్టేషన్‌లో కావలసిన స్టేషనరి మెటీరియల్ అందించడం లేదు. ఇవ్వకపోవడం మూలంగా ఎవరైనా స్టేషన్‌కు వెడితే నాలుగు దస్తాలు కాగికాలు పడవేయమని అడగవలసిన దుస్థితి ఏర్పడింది. ప్రజలు దృష్టిలో పోలీసుశాఖను చులకన చేస్తున్నారని మనవి చేస్తున్నాను. ఇటువంటివి మూర్చుకోవాలని మనవి చేస్తున్నాను. వారికి కావలసిన కనీస సౌకర్యాలు కలుగ చెయ్యండి. వారియొక్క జీవన పరిస్థితులు మెరుగు పరచండి. వర్క్ ఎక్‌స్ట్రాక్ట్ చేసుకోండి. ఈనాడు పోలీసు శాఖకు ప్రజల మధ్య ఏర్పడిన అఘాతం తొలగాలంటే -నిన్న కూడ మంత్రిగారికి మనవి చేశాను. సభద్వారా కూడా దృష్టికి తెస్తున్నాను. జిల్లా కన్‌సల్‌టేటివ్ కమిటీస్‌లో మీ శాఖ అధికారులను ప్రజా ప్రతినిధులను పిలిచి, అందరి ఎదుట వారి సాధకబాధకాలను వారు చెప్పడం, అవగాహన చేసుకొని ఎంతవరకు సాధ్యం అవుతుందని చర్చించుకొనే పరిస్థితులు వస్తాయి. నాలుగు నెలల కొకసారి జిల్లాలో ఎస్. పి., డి. ఎస్. సి. ఆ రాంక్‌లలో వారిని పిలిచి ప్రజా ప్రతినిధులను కూర్చోబెట్టుకొని మాట్లాడుతూ ఉంటే కొంత కొంత అవగాహన ఏర్పడి ఉన్నటువంటి అఘాతం పోతుందని మనవి చేస్తున్నాను. పశ్చిమ గోదావరి జిల్లాలో గోవిందరాజన్ విషయంలో ఒక కేసు తరువాత గెజిటెడ్ ఆఫీసర్స్‌ను పట్టుకోడానికి వీలులేని పరిస్థితులు తెచ్చారు. ఇక్కడనుంచి వచ్చి పట్టుకొనే అవకాశాలు వైండ్ అప్ చేయించి గెజెటెడ్ ఆఫీసర్స్‌లో ఉన్నటువంటి అవినీతి కార్యక్రమాలు చేపట్టే వాటిని పట్టుకొని శిక్షించే విధంగా చట్టాలను మార్చాలని మనవి చేస్తున్నాను.



## కేంద్రప్రభుత్వం చొరవ

పోతే ఇంతకుముందు ఒకమిత్రుడు మాట్లాడుతూ యీ పరిస్థితిని మెరుగుపరచడానికి ఏమిటి చెయ్యాలి అని అడిగారు. మీకు తెలుసు.

కేవలం దాదాపు సంవత్సరం ఆరుమాసాల క్రిందటనే వచ్చిన కేంద్ర ప్రభుత్వం యీ విషయంలో -పోలీసు శాఖలోవున్న దయనీయ పరిస్థితిని తొలగించి, యీ శాఖయొక్క సమర్ధతను పెంచడానికి కావలసిన చర్యల విషయంలో ఒక పోలీసు కమిషన్‌ను ఏర్పాటుచేసి, దేశం మొత్తంమీద పోలీసు శాఖలో వున్నవారినుంచి, ప్రభుత్వాలనుంచి, సూచనలు తీసుకుని, యీ శాఖలో గణనీయమైన మార్పులు తీసుకురావడానికి పోలీసు కమిషన్‌ను నియమించిన విషయం మీకు తెలుసు.

## రాజకీయ హత్యలు

అట్లాగే, ఖమ్మం జిల్లాలో యీనాడు రాజకీయ హత్యలు అనేకం జరుగుతూ వుంటే చీమ కుట్టినట్లుగా కూడా లేదు. యీ ప్రభుత్వానికి, ఇటీవల గోపాయగూడెంలో సి. సూరయ్య అనే అతన్ని పట్టల రామయ్య అనే అతని అనుచరులు అత్యంత దారుణంగా హత్యచేశారు. ఈ రామయ్య మూడు మర్డర్ కేసులలో ఇన్‌వాల్వ్ అయివున్నాడు. రెండు ఎటెంప్టెడ్ మర్డరు కేసుల్లో వున్నాడు. ఖమ్మం జిల్లాలో నాలుగు నెలల్లో 33 రాజకీయ హత్యలు జరిగినవి. వీటిని అరికట్టడానికిగాని, జరిగిన దారుణ హత్యల విషయంలోగాని ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఇటువంటి యాంటి - సోషల్ ఎలిమెంట్సును, గూండా ఎలిమెంట్సును అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యం చెందడంవల్లనే మళ్ళీ మళ్ళీ యిటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితులను వెంటనే సరిదిద్దుకుంటారని ఆశిస్తున్నాను.



## కోర్టులలో సౌకర్యాలు

రెండవది కోర్ట్సు గురించి చెప్పాలి. కోర్టులకు వెళ్ళిన ప్రజలకు అక్కడ కూర్చొవడానికి ఒక బెంచీకూడా వుండడంలేదు. త్రాగడానికి మంచినీళ్ళు వుండడంలేదు. యూరిన్‌పాస్ చేద్దామంటే యూరినల్స్ వుండంలేదు. ఇటువంటి మినిమమ్ ఫెసిలిటీస్ కూడా కోర్ట్సులో వుండడం లేదు. ప్రస్తుతం న్యాయశాఖామంత్రిగారు యిక్కడలేరు. దీనిని హోం మినిష్టర్‌గారు మూవ్ చేశారు. వారిని యీ విషయం దృష్టిలోకి తీసుకోవలసినదిగా చెబుతున్నాను. కోర్టుల ఆవరణలో షెల్టరు, ఇంతకుముందు నేను చెప్పిన కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

## అగ్నిమాపక దళం

అట్లాగే, ఫైర్ సర్వీసెస్ విషయంలో చూస్తే - వారు యిచ్చిన లెక్కల ప్రకారం కృష్ణాజిల్లాలో చాలా ఎక్కువ సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నవి. అక్కడ విపరీతంగా నష్టం జరుగుతున్నది. ప్రత్యేకించి మా ఉయ్యూరుకు 20 మైళ్ళ లోపల ఎక్కడా ఫైర్ స్టేషన్ లేదు. అక్కడ ఏదయినా ప్రమాదం జరిగితే మేము ఫోనుచేసి చెప్పేలోపల దాదాపు మూడు సందులు భస్మీపటలం అయిపోతున్నవి. ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల ఆస్థి యీ విధంగా నష్టం జరుగుతున్నది. ప్రజలు

లోగడ ఎన్నో విజ్ఞప్తులు చేశారు. నిరుడు ఉయ్యూరుకు ఒక ఫైర్ ఇంజన్ పంపించారు. స్టాఫ్‌కు జీతాలు, యితరత్రా ఖర్చులు మా పంచాయతీ సమితి భరించింది. పర్మనెంట్ బేసిస్‌పై అక్కడ ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. అవసరమైతే, మేము అక్కడ ప్రజల నుంచి, మా పంచాయతీనుంచి కొంత కంట్రిబ్యూషన్‌కూడా యిస్తాము. శాశ్వత ప్రాతిపదికపై ఉయ్యూరులో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

11 సెప్టెంబరు, 1978

# 1979 మే
# తుఫాను మీద చర్చ

ఎక్కువ వ్యవధి లేకుండానే కోస్తా ప్రాంతాలను ప్రకృతి చాలా అధికమైన నష్టానికి గురి చేసింది. క్రిందటిసారి ఎక్కువ నష్టం కృష్ణా, గుంటూరు జిల్లాలలో. ఐతే ఈసారి ఎక్కువ నష్టం ప్రకాశం, తరువాత నెల్లూరు, తరువాత మహబూబ్‌నగర్ జిల్లాలకు కలిగింది. రెండు మూడు దశాబ్దాలుగా తుఫానులు వస్తూండడం మనకు తెలుసు. ఎంతో నష్టం ప్రజలకు కలుగుతూ వచ్చింది. అప్పట్లో ఉన్న కేంద్ర ప్రభుత్వంనుంచి తగిన సహకారం రాక ఏ రెండు మూడు కోట్లో, మహా అయితే నాలుగు కోట్లు మించకుండా, సహకారం రావడం. దాని మూలంగా వాస్తవంగా నష్టపోయిన ప్రజలకు కాని నిజంగా దెబ్బతిన్న రహదారులకు

కాని కాలువలకు కాని సమర్థవంతంగా సహాయ కార్యక్రమాలు చేయలేకపోవడంవల్ల అనేకమంది సహాయ కార్యక్రమాలను గురించి పట్టించుకునేది లేదనేది మనకు కనిపిస్తుంది.

## కేంద్ర సహాయం

1977లో తుఫాను, ఉప్పెన కారణంగా పదివేల ప్రాణాలు, కొన్ని లక్షల పశువులు పోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వంనుంచి దాదాపు 73 కోట్ల రూపాయిల సహాయం రావడం వల్ల మనుష్యులను కోల్పోయిన కుటుంబాలకు సహాయం, ఇండ్లు కోల్పోయిన ప్రజలకు సహాయం, పనిపాటలు దొరకని రోజులలో కొంత కాలమైన వారికి బియ్యం ఇవ్వాలనే ఆలోచన, ఇటువంటివన్నీ ఆచరణలో పెట్టగలిగారు. పంట కాలువల మరమ్మత్తులు, రహదారుల మరమ్మత్తులు చేపట్టడం జరిగింది. ఆ అనుభవం మనం పొందిన తరువాత, మే నెలలో అనుకోని విధంగా తుఫాను వచ్చినప్పుడు కొంతమేరకు అధికారులకు ప్రభుత్వానికి 1977 లోని అనుభవంవల్ల, ప్రజలలో కూడా తుఫాను వచ్చినప్పుడు మనం అశ్రద్ధగా ఉండి లాభంలేదు అనే అభిప్రాయం రావడంవల్ల, వాటి ఫలితంగా మొన్న వచ్చిన తుఫానులో అనుకోని విధంగా లోపలి ప్రాంతాలలో ఎక్కువ వర్షాలవల్ల చెరువులు తెగి, వాగులు పొంగి వందలమంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది తప్ప సముద్ర తీరప్రాంతాంలో చాలా తక్కువ మాత్రమే జన నష్టం జరగడానికి దోహదం కలిగింది. ఇందుకు మొట్టమొదటగా హెచ్చరిక చేసి సక్రమంగా ప్రజలను మేల్కొల్పినందుకు తప్పనిసరిగా యంత్రాంగాన్ని మనం అభినందించవలసి వుంది.



## గుణపాఠాలు నేర్చుకోలేదు

1977 నవంబరు తుఫాను వచ్చిన దరిమిలా వివిధ సహాయ కార్యక్రమాల అమలు విషయంలో ప్రభుత్వానికి కొన్ని విషయాలు అర్థమై ఉండాలి. కొన్ని గుణపాఠాలను ప్రభుత్వం నేర్చుకుని ఉండాలి. దురదృష్టం ఏమిటంటే ప్రభుత్వం ఆ విధంగా గ్రహించిన పరిస్థితి కనపడడంలేదు. ఆ రోజున ఐదు సంవత్సరాలు పైబడిన వయస్సు కలిగిన వారందరు తుఫానువల్ల నష్టపడినట్లయితే ప్రతి ఒక్కరికి 5 కేజీల బియ్యం, 5 కేజీల గోధుమలు ఇవ్వడానికి 20 కోట్ల రూపాయిల విలువైన ఆహార ధాన్యాలు కేంద్ర ప్రభుత్వం గ్రాంటుగా ఉచితంగా ఇస్తే కొన్ని నెలల తరబడి వాటిని పంచడమే జరుగలేదు. శాసనసభ ఎన్నికలకు ముందే అవి వచ్చాయి కాని వాటిని పంచడం జరుగలేదు. శాసనసభ ఎన్నికలైన తరువాత మాత్రమే పంచారు. ఇంత టైం గాప్ ఉండడం వల్ల నా ఇల్లు పోయిందంటే నాయిల్లు పోయిందనే వారు ఎక్కువైపోయారు. డిస్ట్రిబ్యూట్ చేసిన వ్యక్తుల సంఖ్య ఆ ప్రాంతాలలో మొత్తం పాకల సంఖ్య చూసినప్పటికి మిగిలిపోయి ఎక్కువగా ఉన్న పరిస్థితి ఉంది. దాదాపు 20-30 మంది మాకు పంచలేదంటే మాకు పంచలేదని పిటిషన్లమీద పిటిషన్లు ఇస్తే రెండవసారి పంచేటప్పటికి మెరుగుపడలేదు.

## ఏమీ పంచలేదు

కొన్ని గ్రామాలలో గోధుమలు పంచలేదు. బియ్యం పంచలేదు. నాలుగైదు నెలలకు కూడా, ఇటీవల ప్రధాన మంత్రిగారు విజయవాడ వచ్చినపుడు గన్నవరం తాలూకాలో గోధుమలు పంచని విషయం వారి

దృష్టికి తీసుకు వెడితే రివెన్యూ మంత్రిగారు ఏ గ్రామాలలో పంచలేదని అడిగారు. ఇప్పటికి ఏవో కొన్ని పంపించారు. వాటిని ఇప్పుడు పంచడం మొదలు పెడితే - ఇదివరకు 5 కెజీలు పంచినప్పుడు కూడా ఒక్కొక్క చోట నాలుగు, నాలుగున్నర కెజీలు రకరకాలుగా పంచడం జరిగింది. ఇప్పుడు పంచితే ఒకటి రెండు కెజీల మధ్య వస్తుంది తప్ప అంత కంటె రాదు. 1979 మే నెల తుఫాను హెచ్చరిక రాగానే అనుభవం ఉన్న అధికారులను ఆ జిల్లాల నుంచే కాక బైట నుంచి కూడా మొబిలైజ్ చేసాం. అది బాగానేవుంది. ఫుల్‌స్టాఫ్‌ను కూడా వార్ ఫుటింగ్ మీద మొబిలైజ్ చేసిఉంటే డిస్ట్రిబ్యూషను ఇమిడియట్‌గా ప్రారంభమై ఇపుడు ఖర్చుచేస్తున్న దాని కంటే తక్కువ డబ్బుతో ప్రతివారికి సహాయం అంది ఉండేది. జమీన్ రైతు పత్రికలో వచ్చిన దానిని బట్టి చూస్తే పూర్తిగా పోయిన పాకలకు మొత్తం లెక్కవేసి వాటికి ఖర్చు చేసిన డబ్బు, ప్రభుత్వం మేము ఖర్చు చేసామని చెప్పే మొత్తానికి 77 లక్షల రూపాయిలు తేడా వచ్చిందని చెప్పారు.

## అన్ని స్థాయిల్లో అవినీతి

పై స్థాయి నుంచి క్రింది స్థాయి వరకు అవినీతి సర్వవ్యాప్తమై ఎవరూ అరికట్టలేని స్థితిలో ఉంది. దురదృష్టవశాత్తు తుఫాను సహాయ కార్యక్రమాల్లో కూడా వెరపు లేకుండా చచ్చిపోయిన వారికి ఇచ్చిన వెయ్యి నుంచి రు. 50, 100 లు తీసుకునేవారున్నారు. రు. 150 లలో రు. 10 లు తీసుకునేవారున్నారు. అదనంగా రు. 150 లలో రు. 25 లు తీసుకునేవారున్నారు.



## చర్యలు తీసుకోలేదు

1977 నవంబరు తుఫాను సహాయ కార్యక్రమాల తరువాత మాకు తెలిసిన కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. ఇప్పటికి చాలమంది పైన చర్యలు తీసుకొనలేదు. ఎ.సి.బి. ఎంక్వయిరీ చేశారు. రెండు సార్లు చేశారు. గరికపర్రు గ్రామ మునసబు రు. 5000 లు మిస్ అప్రాప్రియేట్ చేశారని తెలినది. ఒక హరిజనవాడలో స్కూల్ బిల్డింగ్ కట్టారు. గోడలు యింకా బిగవకుండానే తుఫాను రావడముతో బిల్డింగ్ పడిపోయింది. నలుగురు హరిజనులు చనిపోయారు. వారికి 4000 యిచ్చారు. ఆ 4000 నుంచి 450 లు ఆ మునసబు తీసుకొన్నాడు. చిన్నవారు, పెద్దవారు. ఆడవారు అందరూ వచ్చి ఎవిడెన్స్ యిచ్చారు. ఇంతవరకు డిపార్టుమెంటు సైడ్‌నుంచి చర్య తీసుకొనలేదు. పెర్సనల్‌గా ఆయనంటే నాకేమి ద్వేషభావం లేదు. ఇట్లా తప్పుచేస్తే చర్య తీసుకొంటారు, ఉద్యోగము పోతుందనే భయం వుంటే తప్పు జరగదు. యిటువంటివి తగు చర్యలు తీసికోన ఫలితంగా యథేచ్ఛగా జరుగుతున్నవి. కొన్ని వేల పశువులు చనిపోయాయి. 1977 సైములో అక్కడకు వచ్చినప్పుడు అంతా చూశారు. రోడ్స ప్రక్కన, కాలువగట్ల ప్రక్కన, వాగుల ప్రక్కన అనేక వేల పశువుల కళేబరాలు పడి వుండడం చూశారు. సన్నకారు, ఎమార్జినల్ ఫార్మర్స పశువులను కొనుక్కొనడానికి సన్నకారు రైతుల పథకం క్రింద డబ్బు అయితే శాంక్షన్ చేశారు. 77 నవంబరులో దెబ్బతిన్న రైతులకు సహాయం

చేయడానికి 2 కోట్లు కేంద్రము యిచ్చింది. దానితో ఒక కోటి 20లక్షలు కృష్ణా జిల్లాకు 80 లక్షలు గుంటూరు జిల్లాకు యిచ్చారు. యస్. యఫ్. డి. ఎ. ప్రాజక్టు ఫండ్స్ వారి పొరపాటు లేకుండా వారు శాంక్షన్ చేశారు.

## 30 లక్షలు వినియోగించలేదు

బెనిఫిషరీస్‌కి దగ్గరలో వున్న బ్యాంకుల్లోను కాంపొనెంట్ యివ్వకపోవడంవల్ల యిప్పటికి 30 లక్షలు వినియోగం కాకుండా వుండి పోయింది. సముద్రము ప్రక్కన వుండి, ఉప్పెన దెబ్బ తగిలిన గ్రామాలవారు తమ పశువులు పోయినవారికి పశువులను సమకూర్చు కొనే విషయంలో యస్. యఫ్ డి. ఎ సబ్సిడీ కాంపొనెంట్‌ని వారు పంపుతారు. బ్యాం క్ లోను కాంపొనెంటును యిచ్చి తీరాలనే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. ప్రకృతి వైపరీత్యాలుగిట్టుబాటు కాని ధరలతో రైతుల ఆర్థికపరిస్థితి ఛిన్నాభిన్నమైన పరిస్థితులలో 10 సంవత్సరాలైనా ఏర్పాటు చేసుకొన లేరు. బ్యాంక్స్ లోన్ యిచ్చే విషయం ఆబ్లిగేటరీ చేయాలి. 5.10 ఎకరాలు వున్న రైతుల పశువుల కొట్టాలు పడిపోయినవి.100 పశువులు ఒక కొట్టములో చనిపోయినవని కందుకూరులో విన్నాము. ఆయనకు భూమి ఎంత వుందో తెలియదు. 10, 20 పశువులు పోయినవారి పరిస్థితి కూడ గమనించాలి. కేంద్రం యొక్క ఐ. ఆర్. డి. పి. క్రింద సాధ్యపడదు. స్టేటు తరపునుంచి సహాయం చేయాలి. ఇటువంటివారు వందల మంది వుండవచ్చు. వారికి 20 శాతము సబ్సిడీ యిచ్చి మిగతాది కో-ఆపరేటివ్ బ్యాంక్స్ నుంచి



ఆర్థిక సహాయం అందచేయాలని 5, 10 ఎకరాలు వున్నవారు కదా అని ఉపేక్ష చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఇక్కడ అసెంబ్లీలో పనిచేస్తున్న రు. 400 లు ఉద్యోగి కంటె హీనాతి హీనముగా ఆ రైతులు వున్నారు.

4 లక్షల యిళ్ళు కడతామన్నారు. దివితాలూకా మండపాకలలో 1448 మంది చనిపోయారు ఇప్పటికి అక్కడ ఇళ్ళు కట్టడం ప్రారంభించలేదు. యింకా 8.9 గ్రామాలు మిగిలి వున్నాయి.

## ఉపేక్ష జరుగుతోంది

కట్టదలచుకుంటే ఆగదు కదా. ఉపేక్ష జరుగుతున్నది. కమ్యూనిటీ షెల్టర్స్ కట్టండి. 4 లక్షల యిళ్ళు అన్నారు. 20.000 కడతారో లేదో తెలియదు. గ్రామానికి ఒక కమ్యూనిటీ షెల్టర్ కట్టండి. అదే పదివేలు అనుకొంటారు. తలదాచుకొనడాని కయినా వీలు వుంటుంది. మాకు సంబంధించిన గృహ నిర్మాణ కార్యక్రమం జూన్ లోపల పూర్తి చేస్తామని టార్గెట్ పెట్టుకుని కష్టపడి పనిచేస్తున్న కలెక్టరు ప్రభుత్వానికి పనికిరాలేదు. సంవత్సరం కాకముందే మార్చి వేశారు. ఇంటెగ్రిటీతో సిన్సియర్‌గా టైమ్ బౌండు ప్రోగ్రాం పెట్టుకుని కష్టపడి పనిచేస్తున్న అఫిషియల్స్‌కి రికగ్నిషన్ లేదు. పెట్టీ ట్రాన్స్‌ఫర్ చేయలేదనే కారణముతో జమ్స్‌లాంటి వారిని మారుస్తున్నారు. వారు చేసే డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కి ప్రభుత్వం క్రెడిట్ తీసుకొనవచ్చు. జిల్లా మంత్రులు మీన్ మెంటాలిటీతో ముఖ్య మంత్రిగారికి చాడీలు చెబితే, వాటిని వారు పట్టించుకుని ఇట్లా చేయడం జరుగుతున్నది.

## 90 సంవత్సరాలనాటి నిబంధనలు

పంటల భీమా పథకం గురించి కేంద్రము చెప్పడముతో ప్రకటన చేశాం. రాష్ట్ర ప్రభుత్వం ఆ స్కీమును అమలుచేసే స్టేజికి వచ్చినపుడు కోస్తా జిల్లాలలో ప్రయోగాత్మక స్టేజిలోనే ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వముమీద వత్తిడి తీసుకురావలసిన అవసరం వుంది. గత 10 సంవత్సరాలలో 4, 5 సార్లు అధిక వర్షాలకు, తుఫానులకు గురి అయినాము. శిస్తు వసూళ్ళకు వాయిదా వేశామన్నారు. వచ్చే సంవత్సరం అడిగే పరిస్థితి వుంటుంది. రెమిషన్ రూల్స్ ఎప్పుడో 90 సంవత్సరాల నాడు ఏర్పడినవి. 150 కిలోలలోపు పంట పండితే పూర్తి రెమిషన్. ఈ లెక్క ప్రకారం అయితే ఎంతమంది రైతులకు ఉపయోగపడుతుందో ఆలోచించండి. 90 సంవత్సరాలనాడు వ్యవసాయపు ఖర్చులు తక్కువ, నారు తక్కువ. ఊడ్చిన మనుష్యులు తక్కువ. 8 నెలల పంట వుండేది. అప్పటి రూల్సుని పెట్టుకుని యిప్పటికి రెమిషన్ ఇవ్వడం అంటే రైతులకు ఎంతమాత్రం ఉపయోగపడదు. ఇప్పుడు కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ ఎకరానికి రు. 500/ లు అవుతున్నది. ప్రత్యేకముగా తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలలో రూల్సు సడలించండి. ఆ రూల్స్‌ని మారిస్తే మంచిది. దానికి రెవెన్యూ యంత్రాంగం కలిసివస్తుందో రాదో తెలియదు. రెమిషన్ రూల్స్ డిలాక్స్ చేయకపోతే ఏమీ ఉపయోగపడదు. కొల్లేరుకి వరదలు వచ్చిన సందర్భములో చర్చించాము. పంట విపరీతముగా నష్టపడినచోట రెమిషన్ రాలేదు. అదేపరిస్థితి నెల్లూరు, ప్రకాశం జిల్లా రైతుల విషయంలో కూడ పునరావృత్తం కాబోతుందనే భయంతో మనవిచేస్తున్నాను.

---

# హరిజన విద్యార్థి వసతి గృహాలు

దాదాపుగా ఈ హాస్టల్సు నిర్వహించిన వారందరూ హరిజనులే. ఎవరికి ఆస్తిపాస్తులు లేవు. కాకపోతే హాస్టల్సు నడుపుతూ కొంత పరపతి ఏర్పాటు చేసుకొని వారు కొద్దోగొప్పో అప్పులు తీసుకువచ్చి నడపడం జరిగింది. 1070-71 సంవత్సరములో శాంక్షను చేసినటువంటి ఎడిషనల్ గ్రాంట్సు ఇప్పటివరకు ఇవ్వకపోతే ఎలాగ? వారితో కొంతమంది చచ్చిపోయారు. ఉదాహరణకు తోట్లవల్లూరులో విద్యార్థిని వసతి గృహము నడిపిన వల్లూరు వెంకటసుబ్బమ్మ అనే ఆవిడ చచ్చిపోయింది. వారి పిల్లలు ఉన్నారు. గుడివాడలో హరిజన విద్యార్థిని వసతి గృహము టి. రాజమ్మ అనే ఆవిడ నిర్వహించింది. ఇవి మా దృష్టిలోకి వచ్చినవి. మంత్రిగారు మా కృష్ణా జిల్లాలో రు. 93 వేలు

ఇవ్వాలి అన్నారు. మరి రు. 93 వేలు అంటే రాష్ట్రం మొత్తం మీద రు. 18 లక్షలు అవసరం అవుతుంది అన్నారు. 1970-71 సంవత్సరానివి ఈనాటివరకు ఇవ్వలేదు. వారు బందరు చుట్టూ, హైదరాబాదు చుట్టూ తిరిగే శ్రమ చూస్తూ ఉంటే ఒక్కొక్కరికి ఇప్పటికి ఎంత ఖర్చయి ఉంటుందో చెప్పడానికి వీలులేదు. కాబట్టి కనీసం ఈ బడ్జెట్ లో అయినా ఈ రు. 18 లక్షలు ప్రొవైడ్ చేసి వారియొక్క బాధను కడ తేరుస్తారా?

నేరస్థులను యిప్పాల్టికి పట్టుకోలేక పోవడం చాలా సిగ్గుచేటు అయిన విషయం. ఇప్పటికైనా వెంటనే దానిని గురించి ఎంక్వయిరీ చేసి ఎవరెవరు అయితే ఈ సంఘటనతో సంబంధం వున్నదో అటువంటి వారిని తప్పని సరిగా, వారు అధికారంలో వున్న మంత్రుల తాలూకు మనుష్యులు అనే వివక్షత లేకుండా వారి మీద సరైన చర్య తీసుకోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని అర్థిస్తూ ఈ విషయంమీద సవివరమైన చర్య యివ్వవలసిందిగా కోరుతున్నాను.

22 ఫిబ్రవరి 1979

---

# సీతానగరం చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వం నడిపించాలి

లోగడ, యిప్పుడు కూడా నరసప్పగారు షుగరు మంత్రిగా వున్నారు. సీతానగరం యూనిటు కంటె బొబ్బిలి యూనిటుకు బ్యాంకుల బకాయిలు ఎక్కువ ఉన్నవి. డబుల పైగా వున్నవి. లచ్చన్నగారు అనేక విషయాలు చెప్పారు. బొబ్బిలి యూనిటును తీసుకున్నారు. ఎస్ ఎస్ ఎఫ్ నడిపిస్తే గడచిపోనున్నది. మనకు పర్చేజ్ టాక్స్ వస్తున్నది. దానికి కోటి పైగా కావాలని చెప్పింది సత్యదూరమైన విషయం. ఎందుకంటే సెక్షను 18 ఎఫ్ బి అప్లయ్ చేస్తే యీ బ్యాంకుస్ లోన్సు ఫ్రీజ్ అవుతాయి. ఫ్యాక్టరీని ఓవర్ హాలింగు చేసి వర్కింగులో పెడితే, రైతులు మినిమం ప్రైస్‌కు యిస్తాం. మీరు లాభము వచ్చిన తరువాత యిద్దురు గాని అని, వర్కర్స్ ఏమో మీరు రన్నింగులో పెట్టిన తరువాత డబ్బు యివ్వవచ్చని చెబుతున్నారు. అసెంబ్లీ సెషను క్లోజు అయిపోతున్నది. నవంబరుతో చెరుకు సీజన్ మొదలవుతుంది. అక్కడ రెండు లక్షల

టన్నుల చెరుకు వుంటే మీకు బాధ్యత ఫీల్ అవుతున్నట్లులేదు. 20రోజుల క్రింద వచ్చిన రైతు ప్రతినిధులు, మీ చుట్టూ, ఆఫీసుల చుట్టూ, మా చుట్టూతిరుగుతూ పడిగాపులుపడి చచ్చిపోతున్నారు. ఎప్పుడు పరిష్కారం? మాటలు చెబితే సరిపోదు. ముఖ్యమంత్రిగారు, మీరు, డీ కంట్రోలు చేయకపోతే ధర్నా చేస్తామన్నారు. మీ చేతిలో వున్న పని ఎందుకు చేయడంలేదు? 20 లక్షల పెట్టుబడి పెట్టలేరా? టన్నుకు పది రూపాయల చొప్పున పర్చేజ్ టాక్స్ రైతులనుండి వసూలు చేస్తున్నారు. వందల మందికి పని చూపించడానికి, రైతు టన్నుకు 40, 50 రూపాయలు ఖర్చు పెట్టుకుని బయటకు పంపిస్తూ వుంటే ఆదుకోడానికి యీ ప్రభుత్వానికి 20, 30 లక్షలు ఖర్చు పెట్టడం ఒక సమస్యా? అనేకమైన యిండస్ట్రియల్ కన్సరన్స్‌లో వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఈనాడు రైతులను ఆదుకోడానికి వారిస్తున్న గెశ్చర్‌కు రెస్ప్రోక్ చేయలేకపోతున్నారు. 29 నాడు కాంక్రీటుగా కేబినెట్ ముందు ఎజెండా వుంది. He could not take a decision. అవసరమైనటువంటి ముఖ్యమైనటువంటి విషయాల గురించి నిర్ణయం తీసుకోలేకపోతున్నాం. ఎల్లుండి కేబినెట్ మీటింగ్ కాబోతున్నట్లు తెలుస్తున్నది. దానిలో అయినా సీతానగరము యూనిటు తీసుకునే విషయం గురించి నిర్ణయం తీసుకోవాలి. అయ్యేది కొద్దిపాటి డబ్బు. ఎడ్వాన్స్‌గా పే చేయుటమే గదా. తరువాత మళ్ళీ రిటర్న్ వస్తుంది. లోగడ అడ్డ రానివి యిప్పుడు రావుగదా. ఒకవేళ అడ్డం ఏదైనా వస్తే లోగట చేసిందే చేయవచ్చు. తప్పనిసరిగా చేసితీరాలి. లేకపోతే దానివల్ల వచ్చే అసంతృప్తికి యీ ప్రభుత్వం పూర్తిబాధ్యత వహించవలసి వుంటుంది, అని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను. 26 సెప్టెంబరు 1978

# 50 శాతం మందికి వ్యవసాయమే ఆధారం

ఈ రోజు చర్చించబోయే డిమాండ్స్ అతి ముఖ్యమైనవి. వ్యవసాయం, కోఆపరేషను, యానిమల్ హజ్బెండ్రి, ఫిషరీస్ వున్నవి. ఈ నాటికి నూటికి 80 మంది గ్రామాలలో నివసిస్తున్నారు. నూటికి 70 మంది వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. నూటికి 40 మంది దారిద్ర్య రేఖ క్రింద వున్నారు. అంటే వారికి కనీస అవసరాలు తీర్చే పరిస్థితి లేదు. రెండు పూటల పుష్టికరంగా తిండి గాని, తమ శరీరాలను ప్రకృతి నుండి సురక్షితముగా కాపాడుకోడానికి కావలసిన గుడ్డ గాని, తల దాచుకోడానికి నీడగాని లేనటువంటివారు నూటికి 40 మంది వున్నారు. వారి పరిస్థితి మారాలంటే, దారిద్ర్యం తొలగాలంటే ఏమి చేయాలి? ప్రపంచములో ఏ దేశము చూసినా మొట్టమొదట వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే దాని వెనుకాల పారిశ్రామిక రంగము యొక్క విజయం ఆధారపడి వుంటుంది. కాని దురదృష్టవశాత్తు 30

ఏండ్లుగా మన ప్రణాళికలలో వ్యవసాయ ప్రాధాన్యతను చాలా తగ్గించారు. కోతకన్ను వేశారు. మూడవ ప్రణాళికలో తప్పితే మిగతా ప్రణాళికలలో తగ్గించారు. మొదటి ప్రణాళికలో వ్యవసాయం మీద కేటాయించిన డబ్బు మొత్తం ప్రణాళికలో 12.7 పర్సంటు, రెండవదానిలో 19.8 పర్సంటు, మూడవ దానిలో 22.5 పర్సంటు, నాలుగవ దానిలో 13.4 కి తగ్గిపోయింది. అయిదవ దానిలో 9.2 పర్సంటుకు తగ్గిపోయింది. ఈ సంవత్సరము చూచుకుంటే 8.4 పర్సంటు అయింది.

## మొండి చేయి

ఒక వైపు బడ్జెటులో, నోట్సులో వ్యవసాయనికి చాలా ప్రాధాన్య యివ్వబోతున్నాము. అభివృద్ధి చేయ బోతున్నామని, గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్నే మార్చబోతున్నామని వ్రాసుకొవడం ఆచరణలో కావలసిన కేటాయింపుల విషయములో మొండి చేయి చూపెంచడం జరుగుతున్నది. ఆర్థిక శాస్త్రవేత్తలు అంగీకరించిన విషయం. ఒక కోటి రూపాయలు వ్యవసాయ రంగములో వినియోగిస్తే నాలుగు వేల మందికి ఉపాధి దొరికే అవకాశం వుంది. వ్యవసాయ రంగానికి తగిన నిధులు కేటాయించడములో విఫలం అవుతున్నారు. చాలా విచిత్రమైన విషయం ఏమంటే చాలా చోట్ల చేసిన శంఖుస్థాపన రాళ్ళు సమాధిరాళ్ళుగా మారిపోతున్నాయి. ఏవో తంటాలుపడి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రాజెక్టులు కట్టారు. 42.90 లక్షల హెక్టార్ల యిరిగేషను పొటెన్షియల్ క్రియేట్ చేసుకోగలిగాము. అయితే అందులో నుండి 20.63 లక్షల హెక్టార్లకు నీటిని వుపయోగించుకోగలుగుతున్నాం. అంటే దాదాపు 50 పర్సంటు



వాడుకో లేకపోతున్నాం. ఇంతకంటే దురదృష్టకర పరిస్థితి మరొకటి లేదని మనవి చేస్తున్నాను. నిలువ చేసిన నీటికి కెనాల్స్ ద్వారా, ఫీడ్ ఛానల్స్ ద్వారా సదుపాయాన్ని కలిగిస్తే ఎంతో బాగుండేది. చిత్తూరు జిల్లాలో వర్షము పడలేదని, తెలంగాణాలో వర్షము పడలేదని అనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డాయని డి.వి.ఎ. సి క్రింద కోటానుకోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం. ఆ నీటిని వుపయోగించుకుంటే యిటువంటి పరిస్థితి ఏర్పడదు.

## కేటాయింపులు లేవు

ఇరిగేషను పొటెన్షియల్ నుపయోగించుకోటానికి బడ్జెటులో తగిన వనరుల కొరకు కేటాయింపులు జరగలేదు. మంత్రిగారు ఆ విషయం ఆలోచించి తగిన కేటాయింపులు చేసి కాలవల నిర్మాణం తొందరగాచేసి నీటిని వుపయోగించుకునే పరిస్థితిని కల్పిస్తే రైతుకు భద్రత వుంటుంది. వర్షం పడితేనే పండుతుంది లేకపోతే లేదు అనే పరిస్థితి పోతుంది. లేకపోతే రైతుకు ఆదాయం లేదు. కూలి వాడికి పని లేదు. యిరిగేషను సౌకర్యం వున్నప్పుడు తప్పనిసరిగా వంద రెండువందల ఆదాయం వస్తుందనే భరోసా వుంటుంది. కూలివాడికి 40,50 రోజులు పని దొరకుతుందనే గ్యారంటీ వుంటుంది. అందుకని యిరిగేషను పొటెన్షియల్‌ను వుపయోగించుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి. మన వద్ద వనరులు లేకపోతే వరల్డ్ బ్యాంకును గాని, కేంద్ర ప్రభుత్వాన్నిగాని వత్తిడి చేసి దానికి కావలసిన సదుపాయాలు చూడాలి.

## దయనీయ పరిస్థితి

రెండవది, యీ రోజు గ్రామాలలో ప్రత్యేకించి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో గుంటూరు, కృష్ణా జిల్లాలలో రైతాంగం పరిస్థితి చాలా తీవ్రముగా వున్నది. ఎనిమిది ఏండ్ల నుండి ఎకరాకు 20 రూపాయల చొప్పున ప్రభుత్వం మురుగు సెస్‌పెట్టి దాదాపు 26 కోట్ల రూపాయలు రైతాంగం నుండి తీసుకున్నది. కాని యీ రోజు ఛానల్సు నుండి ఆ నీరు పోయే పరిస్థితి లేదు. నిన్న గాక మొన్న కృష్ణా జిల్లాలో బుడమేరు పొంగింది. లోగడ దాని గురించి చర్చలు చేశారు. గంభీరమైన వుపన్యాసాలు చేశారు. కాని యీ రోజు పరిస్థితి ఏమిటి ? 70 వేల ఎకరాలలో కృష్ణా జిల్లాలలో వూడ్పులు మళ్ళీ ఊడ్వవలసిన పరిస్థితి ఏర్పడింది. పశ్చిమ గోదావరి జిల్లాలో 20 వేల ఎకరాలలో, గుంటూరు జిల్లాలో 30 వేల ఎకరాలలో వూడ్పులు వూడ్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాదాపు యీ లక్ష పాతిక ఎకరాలకు ప్రభుత్వం చేసే సహాయంఏమిటి? ఇంత డబ్బు వసూలు చేసిన ఛానల్సు నుండి మురుగు నీరు పోయే పరిస్థితి లేకపోతే పంటలకు నష్టం వచ్చినా ఎన్ని సంవత్సరాలు యీ విధంగా వుండాలి ? నిరుడు పెద్ద తుఫాను వచ్చింది. అంతకు ముందు సంవత్సరము మూడు తుఫానులు, అంతకు పూర్వం సంవత్సరం నష్టం వచ్చింది. నాలుగవ సంవత్సరం. కాబట్టి ముఖ్యమంత్రిగారికి మనవి చేశాము. ఎకరాకు 250, 300 రూపాయలు యివ్వమని. అంతమాత్రం చేత రైతుకు సహాయం సరిపోతుందనికాదు. ప్రభుత్వం యొక్క సానుభూతి రైతాంగంపట్లవుంది, తోచినంతమేరకు రైతులకు ప్రభుత్వం



సహాయం చేస్తున్నదనే అభిప్రాయం రైతాంగములో కలిగించడానికి యివ్వమని మనవి చేశాము. కాని అలవాటు ప్రకారము మళ్ళీ మొండి చేయి చూపించారు.

## ఇతర రాష్ట్రాల ముందంజ

మన రాష్ట్రంలో ఎండ అనక, వాన అనక శ్రమకు ఓడ్చి వ్యవసాయమునకు పెట్టుబడి పెడుతున్న రైతాంగంపట్ల చాలా ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం 30 సంవత్సరాలలో రైతాంగానికి చేసిన సహాయక చర్యలకన్నా పంజాబు, హర్యానా, కర్నాటక, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సహాయం చేశాయి. అఖిల భారత సగటు కన్నా మన రాష్ట్రంలో ఇరిగేటెడ్ ఏరియా ఎక్కువ ఉంది. ఆల్ ఇండియాలో చూస్తే 21% ఉంది. మన రాష్ట్రంలో 30% ఉంది. మన రాష్ట్రంలో 1970 – 71వ సంవత్సరంలో ఒక హెక్టారుకు బియ్యం దిగుబడి 1339 కిలోలు ఉంది. 1975 – 76 లో 1657 కిలోలు అయింది. కర్నాటకకు కాని. తమిళనాడుకు కాని మన కన్నా ఇరిగేషన్ సౌకర్యాలు తక్కువ ఉన్నాయి. హర్యానాకు, పంజాబుకు మనకన్నా ఇరిగేషను ఫెసిలిటీసు ఎక్కువ ఉన్నాయి. కాని హర్యానా, పంజాబు, కర్నాటక, తమిళనాడులలో హెక్టారుకు రెండు వేల కిలోల దిగుబడికి మించి సాధించాయి. జొవార్ విషయంలోచూస్తే మనకు 1970–71లో హెక్టారుకు 377 కిలోలు ఉంది. 1975 76 లో

426 కిలోలు అయింది. కాని కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో 800 కిలోలకు మించిపోయిందని మనవి చేస్తున్నాను.

## మీరెందుకు బోనసు యివ్వరు?

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్నా ఎక్కువ ధరను కర్నాటక ప్రభుత్వం ఎప్పుడూ రైతులకు చెల్లిస్తూ వచ్చింది. తమిళనాడులో కూడా అలాగే చేశారు. మనంకూడా అలాగే చేయడానికి అవకాశాలుఉండి చేయలేదని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రం సెంట్రల్ పూల్‌కుఎప్పుడూ కొన్నిలక్షలటన్నుల బియ్యం సప్లయి చేస్తున్నది.దానికి ప్రతిఫలంగా మనరాష్ట్రానికి 40కోట్ల రూపాయలు వచ్చింది. రైతాంగం ఎక్కువ పంట పండించుటకు ప్రోత్సాహం కలిగించడానికి ఆ 40 కోట్ల రూపాయలనుంచి కొంత బోనస్‌గా ఇవ్వాలి అలాగ కర్నాటక ప్రభుత్వం ఇచ్చింది. తమిళనాడు ప్రభుత్వం యిచ్చింది. రైతులకు మనకన్నా ఎక్కువ డబ్బు ముట్టచెప్పాయి. దానివల్ల ఆ రైతులు ఇంకా ఎక్కువ దిగుబడిని సాధించుటకు ప్రయత్నం చేస్తున్నారు. ఆ విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఈ రైతాంగాన్ని చాలా నిర్లక్ష్యం చేసిందని చెప్పడానికి విచారిస్తున్నాను.

## రైతులు మోయలేని భారం

ఈ రోజున వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు ప్రభుత్వమే చేతులారా పెంచినవి ఉన్నాయి. మాగాణి ప్రాంతంలో భూమి శిస్తు రెట్టింపుచేశారు.



నీటి తీరువా రెట్టింపు చేశారు. కృష్ణా జిల్లాలో చెరుకు పంట వేస్తే మూడు సంవత్సరాల క్రిందట కట్టవలసిన నీటి తీరువా కన్నా ఈనాడు నాలుగు రెట్లు అదనంగా నీటితీరువా కట్టవలసిన పరిస్థితి ఉంది. లోగడ కరెంటు 12పైసలు ఉండేది. ఇప్పుడు అది 16పైసలకు పెంచారు. అట్లాగే డీజిల్ ఆయిల్ రేట్లు పెరిగాయి. ఎకరం భూమి దున్నడానికి, బోదులు వేయడానికి ఖర్చులు పెరిగాయి. దమ్ము చేయడానికి, కుప్పలు నూర్చడానికి, ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు మొదలైన వాటి క్రింద రైతులకు వ్యవసాయోత్పత్తి ఖర్చులు 72 నుండి 150 పర్సెంటు పెరిగింది.

## రైతు లెలా బ్రతకాలి?

రైతాంగ సమస్యను సానుభూతితో అర్థం చేసుకొని వ్యవహరించే ప్రభుత్వాలు లేకపోవడంచేత ఈనాడు రైతులు దివాళాకోరు పరిస్థితిలో ఉన్నారు. దాదాపుగా నూటికి 75, 80 మంది శాసనసభ్యులుపార్లమెంటు సభ్యులు గ్రామ సీమలనుంచి, రైతు కుటుంబాలనుంచి వచ్చినటువంటి వచ్చిన తరువాత రైతు కుటుంబంనుంచి వచ్చామనే అభిప్రాయాన్ని వారే.తాముమరచిపోయి రైతుకుఅన్యాయం జరుగుతూఉంటే మాట్లాడడం లేదు. దాదాపుగా నాలుగు సంవత్సరాలనుంచి ధాన్యానికి ఒక్క రూపాయి కూడాపెరగలేదు. క్వింటాలుకు కేవలం 74రూపాయలు ఇచ్చారు.దీనితో రైతులు ఏ విధంగా బ్రతకాలి? గ్రామాలలో ప్రతి వాడికి శాకట్లు ఉన్నాయి. ఇది నగ్న సత్యం యాక్చువల్‌గా ఈనాడు అతని ఫైనాన్సియల్ పొజిషను చూస్తే చాలా దివాళాకోరు స్థితిలో ఉన్నాడు. క్రిందటి సంవత్సరం కేంద్రప్రభుత్వంవారు మూడు రూ॥లు మాత్రం పెంచారు,

చాలదు. కోర్సు, మీడియం వెరైటీలకు క్వింటాలుకు 100 రూపాయలు తప్పకుండా ఇవ్వాలని మనం కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తేవలసిన పరిస్థితి ఉంది.

మేము ఇంకా ఎక్కువ అడిగాము.

కనీసం 100 రూపాయలు సాధించమని అంటున్నాము. ఇది రైతాంగానికి ఇవ్వవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. మా పార్టీనుంచి ఈ విషయం తెలియజేశాము. మానుంచి మేము ఒత్తిడి తీసుకొని వస్తున్నాము. మేము ఢిల్లీ వెళ్ళినప్పుడల్లా ఈ రకంగా వ్యవసాయశాఖ మంత్రిగారి మీద, మిగిలినవారి మీద ఒత్తిడి తీసుకొని వస్తున్నాము.

## దౌర్భాగ్యకర పరిస్థితి

ఈ రోజున ఒక ఎకరం చెరకు వేయుటకు పెట్టుబడి నాలుగు వేల రూపాయలు అవుతున్నది. లోగడ ప్రభుత్వం 8.5 రికవరీ దగ్గర 85 రూపాయల రేటు 5 సంవత్సరాలు అట్లాగే పెట్టివేసింది. ఇది చాలా దౌర్భాగ్యకరమైన పరిస్థితి. మన రాష్ట్రం నుంచి దాదాపుగా 40 మంది పార్లమెంటు సభ్యులు ఉండేవారు. ఆరుగురు, ఏడుగురు మంత్రులు ఉండేవారు. కాని ఈ రాష్ట్రానికి లెవి షుగర్ ధర 130 రూపాయలు ఇస్తే మాట్లాడకుండా ఊరుకున్నారు. ఈ అన్యాయం ఏమిటి ? కొన్ని రాష్ట్రాలలోని వారికి 300, 350, 400 రూపాయల దాకా ఇస్తూ ఈ రాష్ట్రానికి ఇంత తక్కువ రేటు ఎందుకు ఇవ్వాలి ? ఈ రైతు ఎక్కువ పండించినందుకు, ఫ్యాక్టరీవాళ్ళు అందులో వచ్చినటువంటి లాభాన్ని



ఆ ఇండస్ట్రీస్‌లోకి ప్లో బ్యాక్ చేసి దానిని మోడరనైజ్‌చేసి ఇంకా ఎక్కువ క్రషింగ్ కెపాసిటీపెంచి అధిక దిగుబడిని సాధించినందుకు సీనరైజు చేయడమా అని అడగడంలో వారు వైఫల్యం చెందారు. అందుకు ఈ దౌర్భాగ్యపు పరిస్థితి దాదాపుగా నాలుగు సంవత్సరాలు కొనసాగింది. ఈ విషయం గురించి మేము మనవిచేయగా అవసరమైతే నేను, ముఖ్యమంత్రిగారు ధర్నా చేస్తామని మన మంత్రిగారు అన్నారు. వారు ఆ శ్రమ పడవలసిన అవసరంలేదు. ఈమధ్య షుగర్‌ను డికంట్రోలు చేసివేసారు. అది మనకు లాభమే. ఈ రాష్టంలో ఉన్నటువంటి షుగర్ ఫ్యాక్టరీ యజమానులను లోగడ ప్రభుత్వాలు కొంతవరకు అదుపుచేసే పరిస్థితి ఉండేది. కాని గత ప్రభుత్వంలోని ముఖ్యమంత్రిగారికి ఆ షుగర్ ఫ్యాక్టరీ యజమానులు అతిసన్నిహితం కావడం వల్ల, వారిమీద అదుపు లేకుండా పోవడంవల్ల, ఆ యజమానులచేత రైతులకు లాభసాటి ధర ఇప్పించడంతో విఫలం అయ్యారు. కాబట్టి ఈ ప్రభుత్వం చక్కటి విధానాన్ని రూపొందించాలి. దానికి రేటు వర్కు అవుట్ చేయడానికి కొన్ని సూచనలు ఉన్నాయి. చెరకు రైతుల సంఘం ఉంది. అనుభవజ్ఞులైన రైతులు ఉన్నారు. వారందరిని పిలిపించి త్వరలో ఒక ఫారమ్యులా ఎవాల్వ్ చేయండి. షుగర్ కేన్ గ్రోయరుకు రెమ్యూనరేటీవ్ ప్రయిస్ వచ్చేట్లు, షుగర్ ఫ్యాక్టరీ ఓనరుకు కాస్ట్ ఆఫ్ ప్రొడక్షను వచ్చేట్లు చేయండి. రైతాంగానికి అదనపు లాభాలు వచ్చే ఫారమ్యులా ఎవాల్వ్ చేయండి. కనీస ధర 150 రూపాయలు చెరకు రైతాంగానికి ఇప్పించాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

## సకాలంలో చేయలేదు

అట్లాగే జవారు కి 125 రూ.లు ఇవ్వకపోతే గిట్టుబాటు కానటువంటి పరిస్థితితులు ఉన్నాయి. పుగాకు విషయంలో చూసుకుంటే భారత దేశ చరిత్రలో నాకు తెలిసినంతవరకు రైతాంగం దగ్గరనుంచి డైరెక్టుగా ఎక్కువ ప్రమాణంలో టుబాకో కొనడం అన్నది ఈ సంవత్సరంలో జరిగింది. ఆయితే చాలా దురదృష్టకరమైన పరిస్థితి ఏమిటంటే చేసిన మంచి పని కూడా సకాలంలో చేయకపోవడం మూలాన్న రైతుల యొక్క సానుభూతిని మనం పొందలేకపోయాము. వాళ్ళ యొక్క కష్టములో మనం ఆదుకోలేక పోయాము. పెట్టినటువంటి చెక్ సిస్టమ్ మంచిదే. రైతుకి తను అమ్మినదాంట్లో ఎ పార్ట్ ఆఫ్ ఇట్ మొట్ట మొదటిలోనే వచ్చేటటువంటి గ్యారంటి ఉంది. రెండవది ఈ టొబాకో కంపెనీలవాళ్ళు లక్షలు కోట్లు రూపాయలు బ్లాకు మార్కెట్‌లు చేసి బ్లాకు మనీ సంపాదించుకొని రాజకీయాలు నడిపేదానికి కూడా అవకాశాలు లేకుండా అరికట్టబడిన మాట వాస్తవం. ఇది అయితే మంచిదే అయిందిగాని ఆపరేషన్ సక్సెస్ పేషెంటు డైడ్ అన్నట్లుగా. వీరు కొనకపోతే ప్రభుత్వం ముందుగానే రంగంలోనికి వచ్చి కొనేటటువంటి బాధ్యతను మొట్టమొదటే తీసుకోకపోవడం వల్ల వీరు అందరు విధిలేక గత్యంతరంలేక బలవంతంగా ఆ ఫ్యాక్టరీల వాళ్ళ దగ్గరకు తీసుకొని వెళ్ళి వాళ్ళయొక్క స్టాకును డబ్బులు అడగకుండా అమ్ముకోవలసిన దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది. అయితే తరువాత అయినా భారీ ఎత్తున స్టేటు ట్రేడింగు కార్పొరేషను రంగంలోనికి రావడం కొనడం మంచిదే అయింది. నేను ఇదే సందర్భంలో మనవి చేసేది ఏమిటంటే భవిష్యత్తులో.



## రైతులను ఆదుకోవడానికి సిద్ధంగా వుండాలి.

వచ్చే సంవత్సరానికి అయినా మొట్టమొదటిలోనే ఈ కంపెనీల వాళ్ళు కొనడానికి ముందుకు రాకపోతే కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఈ లోపల మీరు సంప్రదించుకొని సిద్ధముగా మీరు కొనడానికి తగినటువంటి సావకాశాలు అన్ని మీరు ఏర్పాటు చేసుకొని రెడీగా రైతులను ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. తరువాత నాటు పొగాకు విషయంలో మన సభ్యులు అనేక రకాలుగా ఆందోళన వెలిబుచ్చారు. మరి మన రాష్ట్ర ప్రభుత్వంనుంచి ఢిల్లీ వెళ్ళి అక్కడ మోహన్‌ధారియా గారితోను, ఫైనాన్సు మినిష్టరుగారితోనూ మాట్లాడి కొంత డబ్బు తీసుకు వచ్చి మన మార్కఫెడ్ ద్వారా కొనడానికి ఏర్పాట్లు చేశారు. అది ఎక్కడ చేశారు. లేకపోతే ఇంక ఎక్కడైనా రాయలసీమ జిల్లాలలో చేశారేమో, నేను నా మిత్రులను అడిగి తెలుసుకుంటే మా కృష్ణా జిల్లాలో చేయలేదని తెలిసింది. అట్లాగే వెస్టుగోదావరి జిల్లాలో, చింతలపూడి తాలూకా ఏలూరుకి అప్ లాండ్సులో ఈ నాటు పొగాకు బోల్డంత కల్టివేటు చేస్తారు. అటువంటి చోట్ల ఎక్కడా కూడా ఈ కొనుగోలు కేంద్రాలు పెట్టలేదు. మంత్రిగారికి మనవి చేస్తున్నాను. దయచేసి ఆయా ప్రాంతాల్లో కూడా ఎక్కడెక్కడ అయితే నాటు పొగాకు ఎక్కువ పండించే ఏరియాలు ఉంటాయో అటువంటి చోట్ల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి. ఎందుకంటే అది నిలవ ఉండే సరుకు కాదట. కాబట్టి ఆ విధంగా నెలకొల్పి ఆ రైతాంగం

దగ్గర వున్నటువంటి ఆ పొగాకు నిల్వకు తొందరలో కొనుగోలు చేయాల్సిందిగా కోరుతున్నాను.

## ఏమీ మేలు జరగడంలేదు.

రెండవది ప్రధానంగా మీకు వీలైనంతవరకు ఈ ఫుడ్ కార్పొరేషన్ వ్యవహారాలు తీసివేసి ప్రక్కన పెట్టాలి. ఇది పండించే రైతుకి ఉపయోగపడడంలేదు. కష్టపడి అనేక ప్రకృతి వైపరీత్యాలకు కూడా తట్టుకోవలసిన పరిస్థితి ఏర్పాటు చేసుకొని గిట్టినా గిట్టక పోయినా మన చాకలి దగ్గర ఉండేటటువంటి గాడిద కనుక ఏ విధంగా మూటలు మోసుకు వెళ్ళవల్సిన పరిస్థితి ఉందో అదే విధంగా వెడుతూ ఉన్నటువంటి మా రైతాంగానికి ఇది ఏమీ మేలు చేయడం లేదు. పోనీ కొనుక్కునే వాడికి ఏమి అన్నా ఉపయోగపడుతోంది అంటే వాడికిలేదు. ఒక్కొక్క క్వింటాలుకి 45 రూపాయలు హేండ్లింగు చార్జెస్ వేసుకుంటున్నారు. ఒక్కొక్క రైల్వేస్టేషన్ దగ్గర ప్లాటుఫారమ్ మీద కొన్ని వేల టన్నులు తడిసిపోయినా ఆ ఉద్యోగులు ఎవరికి సస్పెన్షన్ రాదు. లేకపోతే ప్రమోషన్ జరగదు అనే బాధ లేదు. పూర్తిగా తడిసి పోతున్నాయి ముక్కిపోతున్నాయి, చివరకు ఒకొక్కప్పుడు గోతులు త్రవ్వి గోతుల్లో పోసి పూడ్చిపెట్టే పరిస్థితి జరుగుతూ వుంది. అమెరికా నుంచి మనం ఇంపోర్టు చేసుకున్న గోధుమలు కూడా అటువంటి దౌర్భాగ్యమైన పరిస్థితులు ఈ డిపార్టుమెంటు చేస్తూ వుంది. కాబట్టి దీనితో వ్యవహారం మనకు అనవసరం. మనది ఎక్కువగా సర్‌ప్లస్‌గా పండించే స్టేటు కాబట్టి మన ప్రభుత్వం ప్రొడ్యూసర్ కం కన్సూమర్



కొన్ని సొసైటీస్‌ని లోగడ టంగుటూరు ప్రకాశం పంతులుగారు ఆలోచించినటువంటి పద్ధతులలో అటువంటి కొన్ని కౌన్సిల్స్ ఏర్పాటుచేసి వాటిద్వారా జరిపేటట్లయితే కొనుక్కునే వాడికి తక్కువ రేటులో పడుతుంది. పండించేవాడికి దానిలో 4 రూపాయలు రేటు ఎక్కువ వచ్చేదానికి అవకాశం వుంటుంది.

## బియ్యంకూడా యిప్పించాలి

అట్లాగే ఫుడ్ ఫర్ వర్కు ప్రోగ్రాములో బియ్యాన్ని కూడా కల్పాలని చెప్పి మనం తప్పనిసరిగా డిమాండు చేయవలసిన అవసరం ఉంది. ఈ రోజున ఫుడ్ ఫర్ వర్కు ప్రోగ్రాము మనం మెయిన్‌గా ఉపయోగించుకుంటే మనం అనేక చోట్ల క్రొత్తగా రోడ్డులు లేని చోట్ల రోడ్లు వేసుకోడానికి అవకాశాలు ఉన్నాయి. అట్లాగే టాంకులను లోతు చేసి పంచాయతీలకు ఎక్కువ ఆదాయం తెచ్చుకుంటానికి అవకాశం ఉంటుంది. ఏదైనా మనం వ్యవసాయ కార్మికులకు ఖాళీగా ఉండే మాసాలలో అదనంగా పని దినాలు మనం కల్పించి మనం పని చూపించేటటువంటి అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ ఫుడ్ ఫర్ వర్కు ప్రోగ్రాములో మనం బియ్యాన్ని కూడా తప్పనిసరిగా ఇన్‌క్లూడ్ చేయించుకుంటే కొంతవరకు అయినా మన బియ్యము ఆ ప్రోగ్రాము క్రింద కూడా కొన్ని వెళ్ళి పోయే అవకాశం ఉంటుంది. రెండవది మీకు ఇంకొక మనవి చేస్తున్నాను. ఎన్నో సంవత్సరాలుగా ఈ భారత

దేశంలో రైతాంగం అనవసరమైన అధర్మమైన ఆంక్షలుపెట్టి ఒక రాష్ట్రానికి రాష్ట్రానికి మధ్య అంక్షలు. ఒక రాష్ట్రములోనే మళ్ళీ జిల్లాకు జిల్లాకు మధ్యకూడా ఆంక్షలు పెట్టారు. లోగడ ఆహారధాన్యాల రవాణా విషయంలో కాని గత సంవత్సరం అప్పటికి ఈ క్రొత్తగా వచ్చినటువంటి కేంద్ర ప్రభుత్వం ప్రజల్లో ఉన్నటువంటి ఈ భావాన్ని, వాళ్ళలో ఉన్న ఈ కోరికను ఈ డిమాండుని అర్ధము చేసుకొని మొత్తం భారతదేశం అంతట కూడా ఒకే ఆహారమండలము. ఏమీ జోనులు ఉండడానికి వీలులేదని చెప్పి వాళ్ళు తీర్మానం చేసినప్పటికి సూచనలు ఇచ్చినప్పటికి నాకు తెలిసినంతవరకు కొంత రాష్ట్రప్రభుత్వం సైడుగా దీనికి మన రాష్ట్రంనుంచి బయటికి వెళ్ళే దానికి పూర్తి అంగీకారాన్ని తెలియపరచలేదని చెప్పి నేను కొంతమంది మిత్రుల ద్వారా విన్నాను. ఒకవేళ నాది పొరబాటు అయితే నేను సవరించుకుంటానికి సిద్ధముగా ఉన్నాను. కాని నాబాధల్లా ఏమిటంటే మన రాష్ట్రంనుంచి ప్రక్కన ఉన్న రాష్ట్రాలలోనికి స్వేచ్ఛగా మన దగ్గర ఉన్నటువంటి బియ్యముగాని వడ్లుగాని ఇంకా ప్రోడక్ట్సుగాని ఇవి. ఆహార పదార్ధాలు వెళ్ళి మన రైతులకు కాస్త నాలుగు రూపాయలు రేటు వచ్చే పరిస్థితి కల్పించవలసిందిగా నేను మీ ద్వారా మనవిచేస్తున్నాను.

## కొబ్బరి తోటలు పెంచాలి

అట్లాగే ఈ వేళ మన రాష్ట్రంలో దాదాపు 600 మైళ్ళు కోస్టలు లైను ఉంది. తీరము ఉంది. దీనిలో మనం కొబ్బరి తోటలు వేసి



కొబ్బరి లోటల విస్తీర్ణత పెంచడానికి అవకాశం ఉంది. ఈ రోజున సామాన్యుడు కొబ్బరినూనె కిలో 10 రూపాయలు, ఒక్కొక్కప్పుడు 9 రూపాయలు చేసి కొనుక్కోలేక ఆ పెరిగే ధరంతో, సంవత్సరం పొడుగూతా కాకపోయినా కొన్ని నెలలలో చాలా బాధలు పడవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి మనకు ఉన్న అవకాశాలను మనం ఉపయోగించుకొని ఈ కొబ్బరి తోటలు పెంచడానికి విస్తీర్ణం బాగా పెంచాలని మనవిచేస్తున్నాను. ఇందుతో ఒక లక్ష, 56 వేల రూపాయలు మాత్రమే కేటాయించడం అంటే ఇది సముద్రంలో నీటిబొట్టు తప్పితే ఇది కోకోనట్ ప్లాన్టేషన్ యొక్క డెవలప్‌మెంటుకోసం చాలదు అని మనవి చేస్తున్నాను. అట్లాగే అనేక ప్రాంతాల్లో మామిడి తోటలు విస్తీర్ణాన్ని కూడా చాలా డెవలప్ చేసుకోడానికి అన్ని వసతులుఉన్నాయి. ఇతర రాష్ట్రాలకు ఎక్స్‌పోర్టు కానీయండి, లేక ఫారిన్ కంట్రీస్‌కి కూడా ఎక్స్‌పోర్టు చేసి మనం అమూల్యమైనటువంటి ఫారిన్ ఎక్‌చేంజిని కూడా మనం సంపాదించడానికి తగిన అవకాశాలు ఉన్నాయి. మన జనాభా ఎంతో పెరిగింది. అదే సందర్భంలో మన ఆయిల్ సీడ్స్ యొక్క ప్రొడక్షన్ ఎంత పెరిగింది అని చూసుకోండి It is not in tune with the increase in population.

## బూడిదతో కల్తీ చేస్తున్నారా ?

ఇంకా మనం మేగ్జిమమ్‌గా ఆయిల్ సీడ్స్ ఉత్పత్తి చేయడానికి కావలసిన ఏర్పాట్లు అన్నీ చూడాలి. రెండవది, 1975-76లో ప్రత్యే

కించి మా కోస్తా జిల్లాలో ఈ దోమకాటు వచ్చి ... అప్పటికి అంత పెట్టుబడి పెట్టడం అయిపోతుంది. దాదాపుకు పొట్టమీదకు వచ్చేప్పటికి ఈ దోమకాటు జరుగుతుంది. ఎకరానికి 2 బస్తాలు, 3 బస్తాలు, 4 బస్తాలు ఉంటాయి. అసలు కోత ఖర్చులు కూడా గిట్టవు. ఇది ఎప్పుడూ కూడా ఇంతే. నిన్నగాక మొన్న రబీ క్రాపులోకూడా గుంటూరు జిల్లాలో మీరుకూడా పేపరులో చదివి ఉంటారు. కొన్నివందల ఎకరాలు వేలకి వేల ఎకరాలు అగ్గిపెట్టి తగలబెట్టుకున్నటువంటి పరిస్థితి జరిగింది. నేను మనవి చేసేది ఏమిటంటే, ఎందుకు జరుగుతోంది. అసలు బి. హెచ్. సి 10 పర్సంటు గెమాక్సిన్ అనేది నిజంగా పెస్టిసైడేనా, అందులో వెలిబూడిద తీసుకువెళ్ళి కలుపుతున్నారా? ఇంతవరకు ఒక్క కేసు పట్టినట్లుగా ఎక్కడా కూడా మనం చూడలేదు. నేను మనవి చేసేది ఏమిటంటే రైతాంగం ఎంతో ఆశతో వాళ్ళ చేలో తెగులు రాకుండా ఉండాలనే, ఆ డబ్బు తీసుకువెళ్ళి వెచ్చిస్తూ ఉంటే, కొన్ని కోట్ల రూపాయలు ఈ విధంగా దుర్వినియోగం అయ్యే పరిస్థితి మీరు రానియ్య వద్దు. అసలు సోర్సు ఎక్కడో అక్కడ జరుగుతూ వుంది అనేది మనం చెకప్ చేసి ఆ విషయంలో ఏదైనా మీ దృష్టికి వచ్చినటువంటి వాడికి ఆ విషయంలో ఎవరైనా లీనియంటుగా వ్యవహరించిన అధికారులు ఎవరైనా అంటే You take stringent measures against those people. మొట్టమొదటగా ఇది అరికట్టాలి. అది సక్రమమైనది అని రైతాంగానికి నమ్మకం కలిగేలా ఉండాలి. నమ్మకం పోయిన తరువాత ఆఖరికి మందుకూడా కొనడు. ఎందుకంటే వేసినా



ఒకటే అవుతోంది. వేయకపోయినా ఒకటే అవుతోంది కాబట్టి దీనిని జాగ్రత్తగ స్టెప్స్ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. రెండవది, మావి ప్రక్క ప్రక్క చేలు అనుకోండి. నేను ఈ వేళ కొడతాను, నా ప్రక్క ఆసామీ ఈ వేళ కొట్టడు, నా చేలో దోమ అంతా వెళ్ళి అతని చేలో కూర్చుంటుంది. అతను కొట్టిన రోజున మళ్ళీ నా చేలోకి వస్తుంది. అందువలన ప్రాబ్లెమ్ సాల్వు అవడం లేదు. నేను మనవి చేసేది ఏమిటంటే ఏదైనా గ్రవుండు నట్ అయినా మరి ఏదైనా లార్జి బ్లాకులో ఒకే సైడుకి ఆశించినప్పుడు, అవసరమైతే రైతుల దగ్గర 5 రూపాయలు తీసుకోండి. లేకపోతే 10 రూపాయలు తీసుకోండి. ఏరియల్ స్ప్రే చేయించండి. అప్పుడు దానికి ఇంటెన్సివ్ ఎఫెక్టు ఉంటుంది. ఆ పెస్టిసైడ్స్ యొక్క ఎఫెక్టు క్రాపులను సేవ్ చేసుకోడానికి కూడా అవకాశం ఉంటుంది.

## ఎరువులకు అధిక ధర

ఫెర్టిలైజర్సు విషయంలో 1977-78 లో మనం పెట్టుకొన్న టార్గెట్సు. ఎఛీవ్‌మెంట్స్ చూసుకుంటే The achievements are for lesser than targets. కారణం ఏమంటే రైతాంగంలో కొనుగోలు శక్తి తగ్గిపోతున్నది. దానివల్ల కొనలేని పరిస్థితిలో ఉన్నాడు. కోఆపరేటివ్ సొసైటీస్ లోనూ, ప్రభుత్వ డిపోలలోను ప్రయివేటువారు అమ్ముతున్న దాని కంటే రెండు, మూడు రూపాయలు ఎక్కువగా అమ్ముతున్నారు. అందువల్ల రైతాంగం ఇబ్బంది పడుతున్నారు. కోపరేటివ్

బ్యాంకులు ఇచ్చే అప్పులలో వన్ థర్డు కంపల్సరీగా ఎరువులు కొనాలి. టు థర్డ్సు డబ్బులు ఇస్తారు. ఈ వన్ థర్డులో ఎరువులు ప్రభుత్వ డిపోలోగాని కోపరేటివ్ సొసైటీస్‌లోగాని కొనాలని చెప్పి కంపల్షన్ పెడుతున్నారు. అట్లా కాకుండా ఎక్కడైనా సరే కాని అతను రిసీట్సు తెచ్చి చూపించాలి అని లక్ష్యంగా పెట్టుకోవాలి గాని అనవసరంగా రైతు చేత 4 రూపాయలు ఎక్కువ ధరకు కొనిపిస్తున్నారు. సరుకేమో గడ్డ కట్టుకుపోయిన సరుకు, సంచులు కూడా బొక్కలు పడిపోయి ఉన్నాయి. ఈ పరిస్థితిని మార్చాలని మంత్రిగారిని కోరుతున్నాను. మన జోన్‌లో అమ్మోనియా ప్రొడక్షన్ లేదు. నార్తరన్ సైడ్‌లో ఉంది. కాని పొగాకుకు దాదాపు ఎకరానికి 4 బస్తాలు అమ్మోనియా వేస్తారు. ఇవ్వాళ్ళ వారికి చెంచాలతో ఇవ్వవసిన అవసరం వచ్చింది. కనుక మన రాష్ట్రానికి సెంటర్ నుంచి ఇంత అమ్మోనియా కోటా కావాలని....

శ్రీ వై. వెంకటరావు :- మనకు లక్ష పది వేల టన్నుల అమ్మోనియాగాని కేన్ గాని వచ్చింది.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :- నిరుడు పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో నూజీవీడు తాలూకాలో తిరిగితే ఏ ఊరు వెళ్ళినా ఇదే సమస్య. ఈ విషయాన్ని నేను లోగడ మంత్రిగారికి కూడా చెప్పాను. మా జిల్లా పరిషత్తు సమావేశంలో కూడా చెప్పాము. మీరు అమ్మోనియా కోటా ఎక్కువ తెచ్చుకోడానికి ప్రయత్నం చేసి, వచ్చిన అమ్మోనియాను ఫస్టు ప్రిఫరెన్సుగా పొగాకు సాగుకు ఇవ్వండి. అట్లాగే అమ్మోనియా వెయ్యడంవల్ల ఎక్కువ పంట వచ్చేవాటికి ఇవ్వండి, తతిమ్మా



వాటికి, వరికి అమ్మోనియా ఇవ్వకపోయినా నేను బాధపడను. యూరియా వేసుకుంటాము, బాధలేదు. ఆవిధంగా సహాయం చేయాలని కోరుతున్నాను. నిరుడు ముందటేడు కూడా పేపర్లలో చదివాము పంటల భీమా పథకం పెడుతున్నారని, పశువుల భీమా పథకం పెడుతున్నారనీ. కాని ఆచరణలో లేదు. కనీసం ఈ సంవత్సరం నుంచి అయినా ఈ రెండు పథకాలు ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను.

మార్కెటింగ్ విషయంలో మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో కొన్ని ముఖ్యమైన ప్రదేశాలలో కాటన్ గ్రేడ్ చేయడానికి కొన్ని సెంటర్సు ఓపెన్ చేస్తున్నామని చెప్పారు. సంతోషం. పొగాకు విషయంలో కొన్ని సెంటర్సు పెట్టి గ్రేడింగ్ ఫెసిలిటిస్ కల్పించండి. నిరుడు ఈ పొగాకు కొనే విషయంలో ఒక గ్రేడుచేసిన వాటినే కొంటామని స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ అంది. గ్రేడ్ చేసుకోడానికి రైతుకు ఇండివిడ్యుల్‌గా స్తోమత లేదు. కాబట్టి అక్కడ for lack of grading facilities for the farmers, they have to compulsorily throw away their tobacco stocks to the companies.

## సన్నకారు రైతులకై వినియోగించాలి

ఈ సంవత్సరం మీరు కొన్ని ముఖ్యమైన ప్రాంతాలలో కాటన్‌కు ఏ విధంగా గ్రేడింగ్ ఫెసిలిటీస్ కల్పించబోతున్నారో అదే విధంగా పొగాకుకు కూడా కల్పించమని కోరుతున్నాను. తుఫాను బాధిత ప్రాంతంలో సన్నకారు రైతుల అభివృద్ధి పథకాల క్రింద పాడిపశువులు కొనడంకోసం పౌల్ట్రీకోసం రెండు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టమని

గ్రాంట్సు వస్తే ఈ రోజుకు చాలా మొత్తం దిగుబడివున్న విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అక్కడేమో గేదెలుగాని కోళ్ళుగాని పందులు గాని పెట్టుకున్నవాడికి ఇచ్చే నాథుడు లేడు. డబ్బేమో మురిగిపోవడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికైనా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని సన్నకారు రైతులకు ఆ డబ్బు వినియోగించమని కోరుతున్నాను. ఈ విషయాన్ని జిల్లా పరిషత్తు సమావేశంలో కూడా అడగడం జరిగింది. లోగడ రూరల్ డెవలప్‌మెంటు మంత్రిగారికి కూడా మనవిచేశాము. ఉయ్యూరు, కంకిపాడు వాటికి కలపమని చెప్పి. కొన్నిచోట్ల రైతులు అనేక వేల రూపాయలు చందాలు ప్రోగుచేసి పశువుల ఆస్పత్రులు కట్టిస్తే వాటిలో డాక్టర్సు లేరు. మాకు ఒక పశువుల డాక్టరును క్వాలిఫైడ్‌ను వేయ మంటే వేయడంలేదు అటువంటి చోట్ల డాక్టర్సును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. డైరీ డెవలప్‌మెంట్ చాలా గొప్ప స్కోప్ ఉన్న విషయం. టెక్నికల్‌గా సాంకేతిక పరిజ్ఞానం లేకపోయినా గ్రామాలలోఉన్న సన్నకారు రైతులకు, మార్జినల్ ఫార్మర్సుకు, ఎగ్రికల్చరల్ లేబర్‌కు వారికి అంతకు ముందు వేరే రంగాలలో వస్తున్న ఆదాయానికి తోడు ఎంతోకొంత ఈ డైరీ సైడునుంచి కూడా వస్తేవారికి ఎడిషనల్ ఇన్‌కమ్ కొంత వచ్చేందుకు ఎడిషనల్ న్యూస్ డేస్ క్రియేట్ కావడానికి, ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ పెరగడానికి అవకాశం ఉంటుంది. ఫ్లేవర్డ్ మిల్కు, కండెన్సుడు మిల్కు లాంటి మంచి న్యూట్రిషియస్ ఫుడ్ 70 పైసలకే వారు అందిస్తున్నారు. ఈ స్కీము తతిమ్మాచోట్లకు కూడా ఎక్స్‌పాండ్ చేస్తే more nutritious food is available. It will create self-employment to so many thousands of people.



## తగినంతగా పాలు లేవు

ప్రజలకు న్యూట్రిషియస్ ఫుడ్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. వడ్లమూడిలో లక్ష యాభై వేల లీటర్లు పర్‌డే ఆపరేట్ చేసే మిల్కు పౌడరు ఫ్యాక్టరీ పెట్టారు. కాని ఇవ్వాళ్ళ ఎన్ని పాలు వెళుతున్నాయి. అక్కడికి కేవలం 10 వేల లీటర్ల పాలు మాత్రమే వెళుతున్నాయి. చాలా చోట్ల చిల్లింగ్ సెంటర్సు పెట్టారు. కాని ఈ రోజు ఎందుకు వాటికి తగినంత పాలు రావడం లేదనేది మీరు ఆలోచించాలి. కొన్ని కోట్లు పెట్టి ఫ్యాక్టరీలు పెడితే దానికి పాలు వెళ్ళే పరిస్థితి లేక పోతే దానివల్ల ఉపయోగం ఏమి ఉంది? వాటికి పాలు ఎందుకు రావడం లేదంటే పాల ఉత్పత్తిదారుకు మీరు ఇచ్చేరేటు గిట్టుబాటు కావడంలేదు. తవుడు బస్తాలు 80, 90 రూపాయలు అమ్ముతోంది. ఆయిల్ ఎక్స్‌ట్రాక్టు చేసి పంపించేది మీరు ఫారిన్‌కు ఎక్స్‌పోర్టు చేస్తున్నారు. అట్లా ఎలా చేయకూడదు. పాల ఉత్పత్తిదారుకు మీరు సరైన ధర ఇస్తే వారు ఎన్ని పాలు కావాలంటే అన్ని పాలు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉంటారు. లేకపోతే వారు ఈ పాడి పరిశ్రమవల్ల లాభం లేదని గేదెలు అమ్ముకొనిపోతారు.

## సమన్వయం లేదు

కాని ఈ రోజున అది లేదు. వారికి వేరే. వీరికి వేరే. ఈ పరిస్థితులలో సమన్వయం లేక ఈరోజున కేంద్రాలకు పాలు ఎక్కువ పంపించే

దాని కోసం ఎఫర్ట్సు జరగడం లేదు. దయచేసి ఇవి రెక్టిఫై చేసుకోమని మనవి చేస్తున్నాను. ఆపరేషన్ ఫ్లడ్ ప్రోగ్రాము గురించి మంత్రిగారు నోట్‌లో ఇచ్చారు. ఈ ప్రోగ్రాము మంచిదే. అవడంవల్ల దాని గురించి మాకు విభేదం లేదు. కాని మేము వింటూ ఉన్నది ఏమంటే ఈ ప్రోగ్రాం పెట్టే చోట్ల ఉన్న ఎగ్జిస్టింగు ఏనిమల్ హజ్‌బెండరీ స్ట్రక్చర్‌ని డిజ్‌మెంటిల్ చేసి అక్కడ ఆసుపత్రులు పూర్తిగా తీసేసి, ఇది అంతా వాలంటరీ బేసిస్ మీద చేద్దామనే ఆలోచన జరుగుతోంది. ఇది వైజ్ ఎక్స్‌పరిమెంటు కాదు. ఉన్నదానిని ఉంచి లేని ఏరియాలకు ఈ ప్రోగ్రాము అమలు చేసి తరువాత వచ్చే అనుభవంతో ఒకటి రెండు సంవత్సరాలు పోయిన తరువాత బాగుంటే ఉంచండి లేకపోతే బాగోలేని దానిని తీసి వేయండి. కాని తొందరపడి హేస్టీగా ఉన్నటువంటి స్ట్రక్చరును. ప్రజలకు సౌకర్యం కల్గిస్తున్నటువంటి ఒక సర్వీసు ఆర్గనైజేషన్‌ను డిజ్‌మేంటిల్ చేయడంవల్ల అనవసరమైన ఇబ్బంది కలుగుతుంది.

---

## అనేక అవకతవకలు

---

తరువాత కోపరేటివ్స్ విషయంలో ఈ గ్రామాలలో రైతులకు అప్పులు ఇచ్చేటటువంటి కోఆపరేటివ్ సొసైటీలనుంచి ఎరువులు కొనాలనేటువంటి షరతును దయచేసి తీసివేయాలని కోరుతున్నాను. ఇంక సీక్రెట్ బేలట్ పెట్టడం చాలామంచిది. ఇంతకు ముందు కొందరు తమ గుప్పిట్లో పెట్టుకొని మినిట్సు వ్రాసుకుంటూ ఈ కోపరేటివ్ సంస్థలను దశాబ్దాలు, శతాబ్దాలు వారి చేతిలో ఉంచుకునే మార్గాలు



ఉండేవి. ఇంక ఎలక్షనులు మీరు తొందరలో పెట్టాలి. ఇది చాలా లాంగ్ ఓవర్ డ్యూ. ఈ సొసైటీలలో అనేకమైన అవకతవకలు జరుగుతున్నాయి. ఉదాహరణకు చెపుతాను. నెల్లూరు జిల్లా కసుమూరు ప్రదేశములో ఉన్నటువంటి ఒక కోపరేటివ్ సొసైటీ ప్రెసిడెంటు 1974 నుంచి ఇప్పటికి రు. 1,00,000 మిస్ అప్రోప్రియేట్ చేసి, ఫోర్జరీ చేసి బినామీలోన్స్ తీసుకొని, సెంట్రల్ బ్యాంకులో రు. 1400 అని చెక్కు వస్తే దాని ప్రక్కన ఒక సున్న చేసి రు. 14,000 తీసుకొని ఉంటే ఈ రోజుకు అతని మీద తగిన చర్యలు తీసుకోకపోవడం ఘోరంగా ఈ సంస్థలు సక్రమంగా ఉపయోగపడడంలేదు. రైతాంగానికి ఈ డబ్బు డిస్ట్రిబ్యూషన్ రు. 100 కోట్లు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకుంటే ఇప్పటికి అంతా కలిసి 8-9-1978 నాటికి రు. 45 కోట్లు మాత్రమే డిస్ట్రిబ్యూట్ చేయడం అయింది. అంటే ఇంకా రు 55 కోట్లు ప్రభుత్వం ఇస్తానని ఒప్పుకున్న దానిని రైతంగానికి అందని పరిస్థితి వచ్చింది.

---